రెండవ కూర్పు పీఠిక.

కవిత్రయమువారి భాషాచమత్కారము పాఠశాలలలోఁ జదువుకొను బాలురకు చిన్ననాడే బోధపడవలయునని భావించి ఆంధ్రమహాభారతము ౧౮ పర్వములనుండి నీతిబోధకములగు దాదాపు యెనిమిది వందల పద్యములను నేర్చికూర్చి యీచిన్నపుస్తకమును ౧౯౦౭ సం॥ లో ముద్రించితిని.

హిందూపత్రిక, మదారిస్ మెయిల్ పత్రిక, మ·రా·రా·శ్రీ· పురాణం - నాగభూషణము పంతులుగారు ఎమ్ ఏ·, బి·యల్·, పి· రామానాయనింగారు ఎమ్ ఏ,· జి. వెంకటరంగరావుగారు ఎమ్· ఏ, యస్. కుప్పుసామిఅయ్యగారు బి.ఏ., యస్· జాలదుర్గప్రసాద రాయడుగారు బి. ఏ., ర. వెంకటసుబ్బయ్యరుగారు ఎమ్·ఏ·, వి. శ్రీనివాసాచార్యులు బి·ఎ·,బి.యల్. మొదలగువారు దీనివిశేషముగ మెచ్చుకొని, యిట్టిగ్రంథము ఆంధ్రభాషలో నింతకాలము యేర్పడకపోవుట గొప్పకొఱతయని, ఆకొఱత యిపుడు తీరినదని, ఇది కాలేజీలలోను, హైస్కూలులలోను బాలురకు నీతిబోధచేయుటకు బాగుగ తగియున్నదని, లోయరుసెకండరి అప్పరుసెకండరి పాఠశాలలలో నిదినిర్బంధముగఁ బఠనీయమైన గ్రంథముగనుండవలయునని, యీగొప్పపండితులు అభిప్రాయము దెలిపియుండిరి·

మొదటిసారి ముద్రించిన ప్రతులన్నియు త్వరలోనేవిక్రయమైనవి. ఆయాపాఠశాలల అధికారులు దీనిసపేక్షించిరి. కారణాంతరములచే దీని త్వరగ రెండవసారి ముద్రించుటకు వీలుపడకపోయినది·

ఇపుడీచిన్నగ్రంథమును ఆయావిషయములను దెలుపు భాగములుగ విభజించి సాహిత్యము వ్యాకరణము విషయములుగల లఘుటిప్పణముతోడ ముద్రించితిని· ఉపాధ్యాయులసహాయము లభించనివారికి యీటిప్పణము కొంతసాహాయ్యముగనుండునని నమ్ముచున్నాను.

శశిలేఖా కార్యస్థానము
జార్జిటవున్ చెన్నపురి
౧౯౧౧సం॥ జూలైనెల.

ఇట్లు
సుజనవిధేయుడు
గట్టుపల్లి - శేషాచార్యులు.

శ్రీవాల్మీకిరామాయణము

ఆంధ్రతాత్పర్య విశేషార్థములుగల యీదివ్యమయిన గ్రంథములు మాకార్యస్థానములో దొరకును. శ్రీవాల్మీకిరామాయణము ఆరుకాండలు, యెడమవైపు పుటలలో శ్లోకములు, కుడివైపుపుటలలో ఆంధ్రతాత్పర్య విశేషార్థములు వ్రాయబడియున్నవి. పారాయణముచేసికొనువారికి, లేదా, కథనుమాత్రము జదువుకొనువారికి మిగుల అనుకూలముగనుండును. ఒకకాండను తెప్పించుకొని చదివి చూడవలయునని కోరుచున్నాము.

బాలకాండ	రు 1 3 0	కిష్కింధకాండ ...	రు 1 3 0
అయోధ్యాకాండ ...	రు 2 5 0	సుందరకాండ	రు 1 4 0
అరణ్యకాండ	రు 1 3 0	యుద్ధకాండ	రు 2 5 0

(2) వాల్మీకిరత్నములు దీనిలో మంచిమంచి 1500 శ్లోకములు
అర్థసహితముగ గలవు రు 1 7 0

(3) భగవద్గీత రామానుజభాష్యము ప్రకారము
ఆంధ్రతాత్పర్యము గలది. రు 1 0 0

(4) శ్రీమహాభారతము.

ఆరువది రతుల మందమయిన కాగితములమీద ముద్రింపబడినవి.

ఆంధ్రతాత్పర్య సహితము

సభాపర్వము రు 2 4 0 విరాటపర్వము రు 2 4 0

(5) రయితుపత్రిక.

దీని రెండు సం॥ లు వ్రాసి నిలిపితిమి. దీనిలో కృషి, నానాపదార్థ నిర్మాణముతో సంబంధించిన అనేకసంగతులు తేటతెనుగున వ్రాయబడియున్నవి.

1వ వాల్యూం ధర రు 2 4 0 2వ వాల్యూం ధర రు 2 4 0

(6) శ్రీరామకృష్ణపరమహంసగారి జీవితము, 610 ఉపదేశవాక్యముగలదివ్యమైన గ్రంథము. వీరిజీవితమును యింత విపులముగ నిదివర కెవరును వ్రాయలేదు. ధర అణాలు 10. ఊదరలలో వి.పి. పోస్టుకర్చులుచేరియున్నవి.

గట్టుపల్లి - శేషాచార్యులు.
మేనేజరు శశిలేఖా ఆఫీసు మ|దాసు.

శ్రీ

శ్రీ మ దాం ధ్ర మ హా భా ర త ర త్న ము లు.

ఈ శ్వ ర స్తో త్ర ము.

—* భీష్ముఁడు శ్రీకృష్ణుని స్తుతించుట. *—

(శాంతిపర్వము - ద్వితీయాశ్వాసము.)

సీ॥ శుచియును హంసుండు * శుచిషత్తుఁ బరముండుఁ
బరమేష్ఠియును నగు * ప్రభువుఁ గొలుతు
మునులును సురలు నె * వ్వనియున్నరూ పెఱుం
గరు సర్వవిదుని న * ప్పురుషుఁ గొలుతు
శ్రుతులు సెప్పఁగ మహా * మతులు దుఃఖౌషధం
బుగ నెఱింగెడు పుణ్య * మూర్తిఁగొలుతు
లోకంబు లెల్లఁ గ * ల్గుట నిల్చుట డఁగుట
తనయంద యగుమహా * త్మునిఁ గొలుతుఁ

తే॥ బక్షిరత్నచయంబుఁబు*ష్పవ్రజంబుఁ, బంజరముత్రాడువారయు*పాశ్రయముగ
నుండుచాడ్పున విశ్వంబు*నుండుటకు సు, ఖాస్పదంబగుపుండరీ*కాక్షుఁగొలుతు.

ఆ॥ హరి సహస్రశీర్షుఁ * బరము సహస్రాక్షు, వేదమయు సహస్ర*పాదు నలఁతు
లైనవారికంటె * నలఁతి పెద్దలకును, జాలఁ బెద్ద యగుద * యాళుఁ గొలుతు.

క॥ అమృతమయు ఋగ్యజుస్సా, మములయుపనిషద్వచస్స * మాజములకు వా
చ్య మయినపురుషోత్తము ని, క్కమురూ పగువానిభక్తి * గమ్యుఁదలంతున్. ౩

ఆ॥ అరణి నగ్ని వొడము * కరణి దేవకియందు, విప్రకర్మయజ్ఞ * వేద్యు ప్రీ
తి జనించె నెవ్వఁ * డవ్వసుదేవనం, దను భజింతు నేక * తానిరూఢి. ౪

తే॥ ఒకఁడు పండ్రెండుమూర్తులై * యుండునట్లు, గా హిరణ్యవర్ణంబగు*గర్భమదితి
గాల్చిరెయెవ్వానిఁగవిరయె దై*త్యఘ్నునట్టి, దేవుమూర్యాత్మకునిఁ బ్రణు*తింతువిష్ణు.

క॥ సురపితృత్రోట్టం బూర్వా, పరపక్షదినముల నమృత * పానప్రీతిం
బొరయం జేయుచు వెలిఁగెడు, హరి సోమాత్మకునిఁ గొల్తు*నాత్మేశ్వరునిన్. ౬

తే॥ విశ్వసృజు లైనమునులచే * వితత మగుస, హస్రవత్సరకలితమ * హాధ్వరమునఁ
గశ్యపబ్రహ్మయెవ్వాని*గనియెఁగనక,పక్షుఁదార్క్ష్యాత్ముఁ దలఁతున* ప్పద్మనాభు.

క॥ సువ్యక్తక్షేత్రంబున, నవ్యక్తాకృతినిరూఢి * నాసీనుండై
భవ్యత నొందెడుక్షేత్రా, త్మవ్యపదిష్టుఁ బ్రణుతింతు * దామోదరునిన్. ౭

క॥ ప్రకృతివికృతులను షోడశ, వికారముల బెరసి ప్రకృతి * వికృతిత్వముఁ బొం
దక యుండఁ గాంతు రెవ్వని, సకలమునులుఁదలఁతు నట్టి * సాంఖ్యాత్మహరిన్.

క॥ అంతశ్చరమారుతములు, శాంతములుగఁ జేసి యనల * సత్త్వము శమమున్
దాంతియుఁ గలజనములు గను, నంతర్ధాతుఁ గొలుతు జలశ*యను యోగాత్మున్.

క॥ అపరభవముఁ బ్రాపించిన, నపుణ్యపుణ్యములు దలఁగు * నతిశాంతులు భ
వ్యపుగతిఁ బొందెడునానం, దపురూపపువిష్ణుఁ దలఁచె* దను మోక్షాత్మున్. ౧౧

తే॥ చరణనాభిశీర్షంబులు * ధరయు నంత, రిక్షముమ దివమును జగ * చ్చక్షురగ్ని
దిశలు దృఙ్ముఖశ్రోత్రముల్ *దీప్త లెమ్మ, హాత్మునకునట్టిహరినిలో*కాత్ముఁదలఁతు.

క॥ భూతముల మ్రింగి లోక, వ్రాతము జలమయముఁ జేసి * వశ్యాత్మత ని
ద్రాతిశయంబున బాలుం, డై తేలెడువానిఁ దలఁతు * హరి మాయాత్మున్. ౧౩

తే॥ అంబుదంబులు కేశంబు* లందు నదులు, సర్వతనుసంధులందును * జలధు లుదర
దేశములయందు నున్నట్టి* దేవదేవుఁ, గొలుతుఁ దోయాత్ము దేవకీ* కొడుకుఁ గృష్ణు.

తే॥ వదనబాహూరుపదములె*వ్వాఁడు విప్ర, రాజవైశ్యశూద్రులకు సం* ప్రభవదేశ
ములుగ వెలుఁగొందునమ్మహా*మూర్తి విభవ, దీప్తవర్ణాత్మకునిఁబ్రణు* తింతువిష్ణు.

క॥ మానసత్త్వయనాబ్దమయో, ద్భాసితరూపుఁ డయి సృష్టిఁ * బ్రళయంబుఁ దగం
జేసి పాలుపారు శౌరి ను, పాసింతును యోగిభోగ్య * బలుఁ గాలాత్మున్. ౧౬

క॥ మునిదివిజాదికలోకము, లనంతుఁ డన జగతి కెల్ల * నాధారం బై
పెను పొందెడు శేషాత్ముని, వినుతింతున్ విష్ణు భక్తి * విభవవిధాయిన్. ౧౮

క॥ ఆదిత్యమరుద్వసురు, ద్రాదిదివిజగణము లెల్ల * నవయవరూపో
త్పాదకలితు లెవ్వానికి, నా దేవుని సంస్తుతింతు * హరి దేవాత్మున్. ౧౭

క॥ సర్వమునందును దానుఁ, సర్వముఁ దనయందు నుండు * సంచారంబుల్
సర్వమునకుఁ దనవలనన, సర్వాత్మకు నట్టికృష్ణు * సత్తముఁ దలఁతున్. ౧౯

క॥ మీనంబై తా నతలగతిం, బై ననిగమచయముఁ దెచ్చి * యజానకు నొసఁగం
గా నేర్చినసుమనస్స, మ్మానితవిగ్రహు భజింతు * మత్స్యాత్ము హరిన్. ౨౦

క॥ అమృతమథనమున మంథన, గము లీలోద్ధరణ కేలిఁ * గైకొని సురసం
ఘమునకుఁ బ్రియమొనరించిన, యమేయుఁ గూర్మాత్మునంబు* జాత్ముం గొలుతున్॥

క॥ వారాహరూపమునఁ దెం, పారినతనదంష్ట్ర నొకట * నవని సగిరికాం
తారంబుగ నెత్తినయా, శౌరిం గ్రోడాత్ముఁ దలఁతు * సమ్యగ్భక్తిన్॥ ౨౨

ఆ॥ నారసింహవపురు * దారభావము నొంది, ఘను హిరణ్యకశిపు * ఖరనఖముల
వ్రచ్చి దీప్తమూర్తి * వఱలునృసింహాత్ము, నాత్మభవుని భక్తి * నాశ్రయింతు॥

క॥ వామనరూపంబున ను, ద్దామబలున్ బలి నడంచి * త్రైలోక్యాతి
క్రామతఁ బేర్చినయద్భుత, ధాముం గ్రాంతాత్ముఁ దలఁతు * దామోదరునిన్॥

ఆ॥ పరశురాముఁ డనఁగ * భవ్యుండు జమదగ్ని, కుద్భవించి యిరువ * దొక్కమాఱు
మనుజపతుల నెల్లఁ * దునిమిన క్రోధాత్ము, నధికభక్తి శార్ఙ్గి * నాశ్రయింతు॥

క॥ తుత్రాత్ముఁ గొలుతు దశరథ, పుత్రున్ శ్రీరాముఁ డనఁగఁ * బొలిచినదేవున్
శత్రుభయదు రావణు నొక, మాత్రం దునుమాడినట్టి * మధుసూదనునిన్॥ ౨౬

క॥ హలముసలధరునిఁ గరుణా, నిలయహృదయు రాము రాహి* ణేయు సితాంగున్
జలదనిభాంబరు నీశుం, దలఁతును గోవిందుశౌర్య * ధను భోగాత్మున్॥ ౨౭

మ॥ యదువంశంబున వాసుదేవుఁ డనఁ గ్రీ * డార్థంబు జన్మించి దు
ర్మదదైత్యావలిఁ గూల్చి పార్థునకు సా * రథ్యంబు త్రైలోక్యస
మ్మద మారంగ నొనర్చి దేవమునిస * మ్మానోద్ధతిన్ భూభరం
బుఁ దొలగించినచక్రి నంబురుహనా * భుం గొల్తుఁ గృష్ణాత్మునిన్॥ ౨౮

క॥ కలికాల చలితధర్మము, నిలుపం గలయట్టివిష్ణు * నిం గల్క్యాత్మున్
దలఁతుఁ దురగవాహను మ్లే, చ్ఛుల నెల్లం గీటడంచు * శుభచారిత్రున్॥ ౨౯

ఆ॥ క్షరములైనభూత * సంఘంబులం దెల్ల, నక్షరస్వరూపుఁ * డై వెలుఁగు
సకలబుద్ధివృత్తి * సాక్షి సాక్ష్యాత్ము న, స్పందబోధఘను ము* కుందుఁ దలఁతు॥

సీ॥ పరమేశ పుణ్య ము*బ్రహ్మణ్య భక్తవ, త్సల మహాదేవ వి * శ్వప్రకాశ
శరణు హృషీకేశ * వరద నారాయణ, రాజీవనయన హి * రణ్యనాభ

యఖిలలోకనమస్కృ* తాంఘ్రిసరోరుహా, యజ్ఞాంగయచ్యుత* యమృతరూప
నీకు మ్రొక్కెదఁ గరు* ణింపవే యతసీకు, సుమవర్ణపీతాంబ * రము ధరించి

ఆ॥ యున్న నిన్ను నెప్డు * నుల్లంబునందుఁ ద, లంతు రట్టివార * లకు భయంబు
గలుగ దెందు నేవి* కార్యంబులందెప్డు, నుతమంగళాయ* తనము వగుట॥ ౩౧

క॥ మంగళము విష్ణుదేవుఁడు, మంగళ మెప్పెట్టెఁ దలంప * మధురపుఁ డుద్య
న్మంగళ మంభోజాక్షుఁడు, మంగళ మఖిలము విహంగ * మధ్వజుఁ దరయన్॥

క॥ నారాయణ పరములు నిజ, మారయ బ్రహ్మంబుఁ బరము * నంచితసత్యో
దారతపంబులుఁ గావున, నారాయణపరత వినిన * నాల్గిటి విచ్చున్॥ ౩౨

తే॥ విష్ణుమయమగ్ని హవియును* విష్ణుమయము, విష్ణుమయముసర్వంబును* విశదబుద్ధి
నిట్లుగుటఁ గందుఁ గావున* నించుకేనిఁ గల్మషము నాకు లే కున్కి* గానవచ్చు॥

క॥ శరణాగతుండ భక్తుఁడఁ, బరమాపదఁ గోరెదను శు * భంబుగ నన్నుం
బరికించి యేది మేల, య్యెరవు దొరఁకొనంగఁ దలఁప * వే కమలాక్షా॥ ౩౪

తే॥ తపమునకు విద్యకును జను * స్థానమైన, జననరహితుని యజ్ఞాత్మ* శౌరివాజ్మ
యాధ్వరార్చితుఁ జేసితి * నాజనార్ద, నుండు మద్భజనమునఁ బ్రీ * తుండు గాత॥

—* అర్జునుఁడు బరమేశ్వరుని స్తోత్రము సేయుట *—

(ఆరణ్యపర్వము, ప్రథమాశ్వాసము.)

దండకము. శ్రీకంఠ లోకేశ లోకోద్భవస్థాన సంహారకారీ పురారీ మురారి ప్రియా చంద్రధారీ మహేంద్రాది బృందారకానంద సందోహ సంధాయి పుణ్యస్వరూపా విరూపాక్ష దక్షాధ్వరధ్వంసకా దేవ నీ దైవతత్త్వంబు భేదించి బుద్ధిం బ్రధానంబు గర్మంబు విజ్ఞాన మధ్యాత్మయోగంబు సర్వక్రియాకారణం బంచు నానా ప్రకారంబులన్ బుద్ధిమంతుల్ విచారించుచున్ నిన్ను భావింతు రీశాన సర్వేశ్వరా శర్వ సర్వజ్ఞ సర్వాత్మకా నిర్వికల్పప్రభావా భవానీపతీ నీవు లోకత్రయీ వర్తనంబున్ మహీవాయు భాత్మాగ్ని సోమార్కలోకంబులం జేసి కావించి సంసారచక్రక్రియా యంత్రవాహుండవై తాదిదేవా మహాదేవ నిత్యంబు నత్యంతయోగస్థితిన్ నిర్మలజ్ఞానదీపప్రభాజాల విధ్వస్త నిస్సార సంసారమాయాంధకారుల్ జితక్రోధ రాగాదిదోషుల్ యతాత్ముల్ యతీంద్రుల్ భవత్పాదపంకేరుహధ్యాన డిండీరధారానుభూతిన్ సదాతృప్తులై నిత్యులై రవ్యయాభవ్యసేవ్యా భవాభర్గ భట్టారకా భార్గవాగస్త్యకుత్సాది నానామునిస్తోత్ర దత్తావధానా లలాటేక్షణోగ్రాగ్ని భస్మీకృతానంగ భస్మానులిప్తాంగ గంగాధరా నీప్రసాదం

బునఁ సర్వగీర్వాణగంధర్వులున్ సిద్ధసాధ్యోరగేంద్రాసురేంద్రాదులున్ శాశ్వతైశ్వర్యసంప్రాప్తులై రీశ్వరా విశ్వకర్తా సురాభ్యర్చితా నాకు నభ్యర్థితంబుల్ ప్రసాదింపు కారుణ్యమూర్తీ త్రిలోకైకనాథా నమస్తే నమస్తే నమః.

---

(2) శ్రీభారత మాహాత్మ్యము

సీ॥ ధర్మతత్త్వజ్ఞులు * ధర్మశాస్త్రం బని, యధ్యాత్మవిదులు వే * దాంత మనియు
నీతివిచక్షణుల్ * నీతిశాస్త్రం బని, కవివృషభులు మహా * కావ్య మనియు
లాక్షణికులు సర్వ * లక్షణం బనియును, నైతిహాసికు లితి * హాస మనియుఁ
బరమపౌరాణికుల్ * బహుపురాణసముచ్చ, యం బని మహిఁగొని * యాడుచుండ

ఆ॥ వివిధ వేదతత్త్వ * వేది వేదవ్యాసుఁ, డాదిముని పరాశ * రాత్మజుండు
విష్ణుసన్నిభుండు * విశ్వజనీనమై, పరఁగుచుండఁ జేసె * భారతంబు. ౧

సీ॥ ఆయురర్థులకు దీ * ర్ఘాయురవాప్తియు, నర్థార్థులకు విపు * లార్థములును
ధర్మార్థులకు నిత్య * ధర్మసంప్రాప్తియు, వినయార్థులకు మహా * వినయమతియుఁ
బుత్త్రార్థులకు బహు * పుత్త్రసమృద్ధియు, సంపదర్థుల కిష్ట * సంపదలును
గావించు నెప్పుడు * భావించి వినుచుండు, వారల కిమ్మహా * భారతంబు

ఆ॥ భక్తియుక్తులైన * భాగవతులకు శ్రీ, వల్లభుండు భక్త * వత్సలుండు
భవభయంబు లెల్లఁ * బాపి యిష్టార్థసం, సిద్ధిఁ గరుణతోడఁ * జేయుచుండు. ౨

సీ॥ కమనీయధర్మార్థ * కామమోక్షములకు, నత్యంతసాధనం * బయినదాని
వేడ్కతోఁ దవిలి త్రిక * వినుచున్నవారల, కభిమతశుభకరం * బయినదాని
రాజుల కఖిలభూ * రాజ్యాభివృద్ధిని, త్యాభ్యుదయప్రదం * బయినదాని
వాఙ్మనఃకాయప్రవర్తితానేకజ, న్మాఘనిబర్హణం * బయినదాని

ఆ॥ సత్యవాక్ప్రబంధ * శతసహస్రశ్లోక, సంఖ్య మయినదాని * సర్వలోక
పూజ్య మయినదాని * బుధనుతవ్యాసమ, హామునిప్రణీత * మయినదాని ౩

---

(3) దైవము

క॥ ఆర్యులకు విహీనతయు న, నార్యుల కున్నతియుఁ జేసి యవినీతుఁడవై
కార్యముఁ దప్పితి నీవు న, నార్యులు చుట్టములె యార్య * లరులె విధాతా. ౧

తే॥ మిత్రసంపన్నుఁడైన న * మిత్రుమిత్ర, బలముతోడను భేదించు * బలముఁ జలముఁ
గలిగి దేశబలంబును * గాలబలము, గలుగువాని కసాధ్యఁబు గలదె యొందు. ౨

కం॥ ధారుణిని పుణ్యముఁ బాపము, నరుఁ డర్థిం జేయుచుండ * నడుమన కంటక్
పరవెడలి తప్పినను దత్పరిణతి ఫల మొందు సంద్రదు*ధర్మవిధిజ్ఞా ౩

కం॥ ఎయ్యది గానున్నది యది, యయ్యెడఁ జేయునది గలదె * యతనికిఁ గలుగం
గయ్యెడఁ జచ్చుటయు మే, లయ్యెప్పటి లెస్స గాక * యదియట్లుండెన్. ౪

ఆ॥ అంతకుఁడు జనుల * కాసన్నుఁడై యుండ, నిమిషమాత్రమేని * నిశ్చయింప
దగనిజీవనంబుఁ * దద్దయుస్థిరముగాఁ, జేసి కార్య మెడయఁ * జేయఁదగునె.

తే॥ రాత్రి తెగుదల దివ మేల * రాక యుండు, దివము తెగుదల రాత్రి రాదే* తేరకున్న
పరఁగ సుఖదుఃఖములు కాల*పర్యయమున, నొందు మనుజులఁ బొందక*యేలయుండు.

కం॥ దేవతలకైన నోర్వఁగ, రావలయునకాదె శత్రు*సూదన విధికా
లావాప్తికి మును దమస, ద్భావము లడఁచికొని యడఁగఁ * బడియుండంగన్. ౭

ఆ॥ చేటు కాలమైనఁ * జెట్టమాటలు నెఱి, గాని తెరువు వట్టి * కర్జములను
దగవు లెట్ల తోఁచుఁ * దగియెదునవి యవి, నీతులని మనమున * నిశ్చయింపు.

ఆ. బ్రదుకు చేటు పాగడు*వదుట దూఱొందుట, యీఁగి వేఁడుకొనుట*యిట్లు మఱియుఁ
గలుగు సౌఖ్యదుఃఖ * ములు వచ్చు నెడ నెడ, వాని కింత యేల* వగవ నధిప. ౯

క. తమలోని పౌరుషమును సమ, రము సేసినఁగాని చావు * రాఁజనదె శరీ
రము లాధివ్యాధిజరా, సమన్వితము లగుటఁ జేటు * సహజం బరయన్. ౧౦

క. మనుజులకు నిట్టి చందము, మనుభాతసృజించినది ప్ర * మోదము ఖేదం
బును వచ్చును పర్యాయం, బున దీని నెఱుంగవలదె * పురుషుం డనఘా. ౧౧

ఆ. కాఁపులావు పెరవు * గల్గి కర్షణము సే, యంగ వృష్టి పగిన * యట్లు గలుగ
ఫలము గల్గునట్లు*పౌరుషంబునకు దైవంబు తోడుపాటు * వలయు నెందు. ౧౨

క. తగుపని కుద్యోగించుచుఁ, దగ వెఱుఁగెదు హితుల కనుమ * తంబుగఁ జేయన్
జగతీ సురవరకార్యము, లగువారికిఁ గలుగు విధిస * హాయత్వంబున్. ౧౩

క. పెరుఁగుట ప్రస్గఁగఁ జవులం, బొరయుట యుచితంబు గాఁగఁ*బుట్టుట చావం
బెరయుట పాయఁ బదార్థో, త్కరములనైజ మది యెట్లు*దప్పింపనగున్. ౧౪

క. నరవర పరసాన్నంబులుఁ, బరిమళ సద్వస్తువులును * బరమళయునవి
స్థిరములుఁ గాలాధీనత, నరుఁ బొందుం బాయు వాని * నమ్మమియయుఁబున్. ౧౫

క. శీర్పరి పెక్కువిధంబుల, వార్పంగా బొమ్మగడఁగి * యుఱ్ఱడెడు చందం
బీర్పడఁ గాన్పము కాలస, మర్పిత కార్యకరులైన * మానవుల దెసన్. ౧౬

తే. దినము రాత్రియు ఋతువులు * మనుజు చేయు, శుక్లకృష్ణపక్షంబులు సేయు* జూచుచుండు గాన నెంతరహస్యంపు* కార్యమైన, నారయ తెలుంగరకన్నని * యునికి దగదు. ౧౭

క. జలమున మీను నుదుంబర, ఫలమున మశకమును బోలె * బ్రకృతిం దాని మ్ములను నికి దెలిసి వేర్పా, టలవరచిన పురుషుఁ డవ్యయత్వముఁ బొందున్. ౧౮

క. బలమును బుద్ధియుఁ జేవయు, నలఘుమతీ యుల్లసిల్లు * నగు కాలమునం బోలియుం గాలవిపర్యయ, కలనంబున బుధుల కుబ్బఁ * గలఁకయుఁ గలవే. ౧౯

క. సారప్రసిరి చేటు నరుఁడు, గోరకయే వచ్చునట్లు * కోరకయుండన్ శ్రీరాక గలుగు దైవము, కారుణ్యము గలిగెనేని * గాఢవివేకా. ౨౦

క తనయొడ లెరవనినను మను, జునకును బంధుతతి సతమె * శోకించిన వ చ్చునె చచ్చినజంతువు నె, మ్మన మధికము నొచ్చుఁ గాక * మహితవిచారా. ౨౧

క. చెలులుం జుట్టలును సహాయులు విభవము నేర్పఁ గాల * యుక్తినవస్థం దొలఁగించుట గలదె మదిం, దెలిసి మనుము మనికి యిట్టి*దియ కాదె పుడున్. ౨౨

క. నిను నేఁ గెల్చుట కాలము, నన నీవును గాలయుక్తి * నను గెల్చితిగా వున నశుభమునకు శుభమున, కును గాలము సూవె కర్త * కుశికతనూజా. ౨౩

ఆ. నాకు నీకు నేల * నాకేశశత్రుత్వ, మెవరికైనఁ గలదె * యొందుఁ గాల మునకుఁ దెచ్చుచుండు * జనులఁ గాలమువృత్త, ఫలవిధముగ రజ్జు*పలుకులందుగు.

తే. చెప్పుచున్నాఁడఁ గాలంబు* చేత నెల్ల, విధముఁ జొప్పడు జనులకు * విమలకాల మప్రమాదవర్తన మధి * కప్రమాద, సంగమత్తులు వారెట్లు* భంగపడరు. ౨౪

క. కళలుం గాష్ఠలు సోసుగఁ, గల చిదురలఁ గూర్చుకొనుచుఁ*గాలంబు జనం బుల వడ్డికిచ్చునాతని, వలె నలవడఁ బొదివి తనకు * వశ్యులఁ జేయున్. ౨౫

క కాల మడఁగించుఁ జనుఁ గ, ల్లోలిని గిరిఁ ద్రెంచు కరణి * లోభక్రోధా శీలత్వకామభయములఁ, దేలుజనుఁడు కాలవృత్తి* దెలుఁగు నెఱుఁగునే. ౨౬

క. ఇంతకుమును సూచితి నతఁ, డెంతయు నొప్పగొనియుండె * నిది గడుఁ జిత్రం బెంత పెసఁ జచ్చె ననుఁ దను, జింతింపఁడు జనుఁడు మూఢ*చిత్తత్వమునన్. ౨౭

క. విను భావాభావంబులు, గని యత్యుత్తమతపంబు * గైకొను విద్వ జ్జనుఁడు గనుఁ గాలగతియొ, ల్లను గరతలశోభితాము * లకమ్ముం ద్రోసెన్. ౨౮

క. కాలగతిఁ గనుట శాంతికి, మూలంబై యంతరంగ * మున కాత్మకుఁ ద
త్త్వాలంబనంబు నిచ్చుఁ ద, దాలీనుండైన పురుషుఁ * డక్షోభ్యుఁ డగున్. ౩౦

క. శత్రుజనులఁ జెఱచుటయును, మిత్రుల బ్రదికించుటయును * మిన్నక యాప
త్త్రాత సంపదయునఁగ వి, ధాత్రాజ్ఞం గలుగుఁ జూవె * తటిఁ బురుషునకున్. ౩౧

తే. సకలభూతంబులకును శా * సకుఁడు గలఁడు, గా దెయొక్కరుఁ డాతని * కల్పనమునఁ
బ్రాప్తమైనది నీళ్ళులు * పల్లమునకు, వచ్చు క్రియఁ దానవచ్చుఁ గీ * ర్వాణముఖ్య. ౩౨

తే. మేలుఁ గీడును నరుఁ బొందుఁ * గాలమున న, వశ్యమును దానిఁ గోరిన * వచ్చుటయును,
విడుము త్రోచినఁ బోవుట * యును సురేంద్ర, కలదె వానికిఁ గావున * వలదు చింత. ౩౩

క. మతిఁ దలపఁగ సంసారం, బతిచంచల మెండమావు * లట్టుల సంప
త్ప్రతతు లతిక్షణికంబులు, గతకాలము మేలు వచ్చు * కాలముకంటెన్. ౩౪

క. తగఁ జొచ్చి తనకు నర్హం, బగు వెసఁ గూర్చుండి రూప * మవికృతవేషం
బుగ సమయ మెఱిఁగి కొలిచిన, జగతీవల్లభున కతఁడు * సమ్మాన్యుఁ డగున్. ౩౫

ఆ. వేదశాస్త్రములును * విధివిధానములును, నప్రమాణ మను దు * రాత్మకులకుఁ
బుణ్యగతులు లేమి * భూనాథ యెఱుఁగని, దానఁ గాను ధర్మ * తత్త్వయుక్తి. ౩౬

ఉ. ఎప్పుడు ధర్మహాని యగు * నప్పు డధర్మము మీఱుఁ గ్రూరులై
యెప్పుడు దైత్యు లుబ్బుదురు * హీనతఁ బొందుదు రెప్డు వేల్పు లే
నప్పుడు సత్కులీనుల గృ * హంబుల నుద్భవ మొంది లీలమై
నెప్పటియట్ల నిల్పుదు సు * రేంద్రుల నంచితధర్మపద్ధతిన్. ౩౭

ఉ. కాలవిపర్యయంబున సు * ఖంబును దుఃఖము వచ్చుచుండు నె
క్కాలము నేరికిన్ ధ్రువము * గాదు సుఖంబును దుఃఖము న్మహీ
పాల బుధుండు తద్ద్వివిధ * భంగు లెఱింగి ప్రమోదఖేదసం
శీలుఁడు గాఁడు రెంటను బ్ర * సిద్ధకథంబున నప్రమత్తుఁడై. ౩౮

చ. గజతురగాది సంపదలుఁ * గాంతలతోడి విహారలీలలుం
బ్రజ కనురాగ మొందఁ బరి * పాలన సేయు క్రమంబుఁ బోరులన్
విజయముఁ బొంది పేర్చుటయు * విస్ఫురితాభరణానులేపవ
స్త్రజనిత వైభవంబుఁ గల * రాజులఁ బోయిరకాక నిల్చిరే. ౩౯

చ. తెరవున లావునం గృషికి * వేఱువిధంబుల మేలొనర్చినం
దొరకొను నే ఫలంబు దఱి * తోఁ దగువర్షము లేకయున్న నె

ప్పరుషున లెస్స సేసినను * పౌరుషముల్ ఫలియించు నెల్లనా
దరణమునం బ్రసన్నముగు * దైవముచేతనచూవె ఫల్గునా. ౪౦

ఉ. కాయలఁ బండ్ల నీళ్ళులను * గల్గవె మాత్మపుజంతువుల్ మునుల్
సేయరె హింస వాని నుప*జీవితఁ బ్రవ్వరె కందమూలముల్
నీయెదఁ జూడు ప్రాణములు * నిల్వఁగ నేర వహింప నేరికిన్
వేయును నేల భక్ష్యముగ* వేధ విధింపఁడె ప్రాణిఁ బ్రాణికిన్. ౪౧

ఉ. మిత్రులచేఁతలన్ సుఖము * మేకొనునంటయుఁ జెందు దుఃఖముల్
శత్రులచెయ్దినంటయును* సమ్మతి దా ధనమూలమంటయున్
గోత్రవరేణ్య భోగముల * కున్ ధనముల్ గరణంబు లంటయుం
జిత్రచరిత్రుఁడైన విధి * చేష్టదొలంగిన నీటివ్రా లగున్. ౪౨

చ. వలనధికంబుగాఁ గలుగు * వైద్యులు శాస్త్రము లభ్యసించి మం
దుల నొడఁగూర్ప నేర్చి తను*దోషము లారయుబుద్ధి గల్గి యా
ర్తులకుఁ జికిత్స సేయుదురు * రోగము వాయమి లేదె వారలో
గులగుటగాన మెట్లు ప్రతి * కూలవిధిన్ నరు నేర్ప ద్రోచు నే. ౪౩

చ. మనుజులు సేయ నెవ్వరు స * మస్తము నీశ్వరునాజ్ఞఁ జెల్లెడు
న్వినుముకుఠారపాణి ధర * ణీరుహముల్ నఱకంగఁ బాపమొం
దునొకొ కుఠారమున్ జనులు * దోసముఁబొందరు కర్త యీశ్వరుం
డనియెడి నిశ్చయంబు దృఢ * మై మది నిల్చినఁ జాలు భూవరా. ౪౪

తే. క్రందుకొను సర్వధర్మవి * కల్పములను, నెవల విడిచి దృఢంబుగ * నే నొకండ
శరణముగ నాశ్రయింపుము* సకలదురిత,ములకుఁ దొలగింతునిన్నుఁ బ్రి*మోద మొంద.

---

(4) కర్మము.

క. ఎట్టి విశిష్టకులంబునఁ, బుట్టియు సదసద్వివేక * ములు గల్గియు మున్
గట్టిన కర్మఫలంబులు, నెట్టన భోగింపకుండ* నేర్తురె మనుజుల్. ౧

క. ఆదిని సంయోగవియో, గాది ద్వంద్వములు దేహి*యగువానికి సం
పాదిల్లక తక్కవు పు, ణ్యోదయకర్మమున నెట్టి * యోగికినయినన్. ౨

క. విను మనుజున కెవ్విధమునఁ, దనచేసిన సుకృతదుష్కృ * తంబులు నెఱయుం
దన కనుభవింపఁబా లివి, తనువు నెడుంగాని కర్మ*తతి నెడ దనఘా. 3

క. ఈలోకమయగుఁ గొందఱ, కాలోకమ కొందఱకు ని * హంబును బరమున్
మేలగుఁ గొందఱ కధిపా, యేలోకము లేదు వినవె * యింకఁగొందఱకున్. ౪

క. మును తాము చేసిన కర్మం, బనఁ జూవె నశించు భూతి * ముఖ సంపేషుణాఁ
డునిమిత్త మాత్ర మింతయు, ననిచెప్పఁగ వినమె యుంచితాచారులకున్. ౫

తే. కార్యఫలములయెడఁ దాన * కర్తననుట, కడు నెఱుంగమిఁ జూవె తాఁ*గర్తయేని
దగిలి తనకైన కార్యజా* తంబు నెల్లఁ, జెడక ఫలియించు మనట్లు గాఁ*జేయరాదె. ౬

క. పురుషుఁడు కర్మాధీనత, నరుగక తమవశమ యనిన*నాపదలు రుజల్
మరణంబును నివి యేమియుఁ, బొరయక యుండంగ బ్రదుకఁ * బోలదె చెపుమా. ౭

ఆ. కర్మవశతఁ జూవె * కలుగు దేహము దేహ,వర్తనంబు కర్మ*వశతఁ బుట్టు
దేహపాతమైన * దేహస్థుఁడగు జీవుఁ, డరుగుఁ గర్మవిహిత * మైన యెడకు. ౮

క. ఈయొడలు విడిచి వేఱొక, కాయముఁ గైకొని శరీరి * కర్మవశగతిం
బోయి సుఖదుఃఖములు గనుఁ, బాయక వెండియును దేహ*బంధముఁ బొందున్. ౯

క. ఫలములయెడ బ్రహ్మార్పణ, కలనపరుం డగుచుఁ గార్య * కర్మము నడపన్
వలయుం దత్త్వజ్ఞానము, దలకొనినం గర్మశమము * దానే కలుగున్. ౧౦

క. భారము ననులిచి త్రెంపక, కారాకులు డుల్లినట్లు * కర్మములెల్లం
దార పెడఁబాయవలయుట, సారకృపం దెలియఁ జెప్పె * శౌరి యవనికిన్. ౧౧

క. పురుషుఁడు సెఱు ననువాఁడును, పురుషుఁడు సెఱచు నని పలుకు*పురుషుండును న
య్యిరువురు నవివేకులయ, ప్పురుషుఁడు సెఱుపండు సెడఁడు * భుజవీర్యనిధీ. ౧౨

క. పురుషుఁడన నేలొకండే, పురుషోత్తముఁడైన యేన * పురుషోత్తరతా
స్ఫురణమునఁ బురుషత్వంబును, మెరమెరగలపడియ కాదె* మెయికొనుఁ గ్రియలన్. ౧౩

తే. కనకబహురత్నమయ పీఠ * మున మృగాక్షు, లాలవట్టంబులిడఁ జెలు * వమరునట్టి
కారవేంద్రుండు పెను నేలఁ*గంకపత్త్ర, పవనహతుఁడయ్యెఁ జూచితే*పద్మనాభ. ౧౪

క. విదురుఁడు దండ్రియుఁ దనకుం, బదివేలవిధములఁ జెప్పఁ*బాటింపఁడు దు
ర్మదమునఁ దగియెడు బుద్ధులు, విధి మూఁడిన మర్త్యుఁ డేల * వినును హితోక్తుల్. ౧౫

క. జననియుఁ దండ్రియుఁ దొలుబా, మునఁ జేసిన పాపకర్మ * మునఁగాక సుయో
ధనుఁడు మొదలైన నూర్వుర, ననఘుఁడు ధర్మజుఁడు వామ*మడపఁగఁ దగునే. ౧౬

క. కమలంబులు దొవలు వికా, సముఁ బొందుట లతలుఁ దరులు * సకుసుమఫలభా
వముఁ బొందుట పత్తులు నువ్వు,గములును మదయుతములగుట* కాలకలితముల్. ౧౭

క, అంతంతకు సత్కర్మము, లెంతయుఁ జేమపొంద జీవుఁ * డెక్కుడు కాయం
బంతాకలుషము వాయఁగ, సంతోషామృతము,నాని * సంతుష్టుఁ డగున్. ౧౮

క. విధివశమున వచ్చితకీ, డధములు గొనిరాడి వెడఁగులై పుత్రులభంబో
బుధి మనఁగుడురువునుంగరు, సధర్ములగువు త్తములు ప్రశాంతంబులు. ౧౯

క. విను కర్మం బొనరించును, జననము మరణంబు నదియ * సౌఖ్యము దుఃఖం
బును గావించుం దనచే, సినదానిం బడకపోవ* శివునకు వశ మే. ౨౦

తే. అలఘుతపములు దొలఁ మేనఁ * గలిగె నేని, వెదకి కొనివచ్చు నన్నరు* విపులభోగ
ములుపురాకృతవృద్ధసే*వలఫలించు, బుద్ధికలిమి యువిద్యలఁ*బొలుచుటయును. ౨౧

ఆ. ఉత్సవంబుమీఁద * నుత్సవ మందుచు, సుఖముమీఁదసుఖము * సొప్పడంగఁ
బుణ్యపదముమీఁదఁ* బుణ్యపదంబున, కరుగునయఁడు సుకృతి* యైననధిప. ౨౨

క. చనినఁ జను నున్న నుండును, మనుజుఁ డొకటిసేయఁ జేయు * మనుజాధిప తో
డన తగిలి నీడవోలెను, విను చేసిన కీడుమేలు * విడువవు వానిన్. ౨౩

క. సమయంబైనను గుసుమఫ, లము లెట్టులు దోఁచుఁదరువు * లందఱితోఁ గ
ర్మములం బొడముఁ సుఖదుః, ఖములట్టుల నిష్ప్రయత్న * కలితోద్భూతిన్. ౨౪

ఆ. కర్మఫలము లేదు * కర్మఫలాప్తికిఁ, గారణంబు విధియుఁ * గా దనంగ
నంత రౌజుఁ కలేదె * యాత్రసై విధిచేత, వలసి పలికితిం బ్రి*యంబుదప్ప. ౨౫

చ. మనుజుఁడు పుణ్యపాపములు * మానుగ నిం దొనరించుచుం దుది౦
దనువు దొలంగిపోవునెడఁ * దప్పవు కర్మము నీడవోలెఁ దా
వెనుకన యేగి భూరిసుఖ * విశ్రుతియుం బటుదైన్య దుఃఖముం
దనకఁగఁ జేయుఁ గ్రమ్మఱఁగఁ * దాన యొనర్చు భవంబు దేహికిన్. ౨౬

---

(౨) తల్లిదండ్రులు, గురువు.

క. జనకుఁడు దపమును ధర్మం, బును విద్యయుఁ బరమదైవ * మును గావున నా
తనికిఁ బ్రియం బగుపని సే, సిన దేవతలెల్లఁ బ్రీతిఁ * జెందుట గలుగున్. ౧

ఆ. వచ్చి పోయి చూచు * వాఁడు గా కిడుమలఁ, బడుచు తల్లివోలెఁ * బట్టితోడఁ
దండ్రి చెప్పు నిట్లు * ధర్మశాస్త్రంబుల, నంబ గౌరవమున * నధిక యగుట. ౨

ఆ. తల్లి వ్రేగు మవ్వె * ధరణికంటెను వాక, సంబుకంటెఁ బొడవు * జనకుఁడరయ
గాడ్పుకంటె మనసు*గడుశీఘ్రగతి తృణ, తృణములకంటెఁ జింత*గారెఘుతలుచు

ఆ బాలుఁడైనఁ గొడుకు*ప్రౌఢుఁడైనను వృద్ధుఁ,డైననొక్కసిధము*యుర్మిలియును
నరయ భరము తల్లి * కాపదార్థంబు జ, గంబు కలిమికెల్లఁ * గారణంబు. ౪

ఆ. క్షుద్రజంతువులకు * గుదలకు నెమ్మెయిఁ, దలఁప నొక్కరూప * తల్లివలయు
మాఱడిల్లఁగలదె * యొందుఁబోటులను వ, స్తువు వివాసమైన * బోటఁగాక. ౫

క. అప్పుడ యసమస్థం బగు, నప్పుడ దుఃఖియగు శూన్య * మై తోఁచు జగం
బప్పుడ మాతృవియోగం, బెప్పుడు వాటిల్లె నపుడ * యంతయుఁ దూలున్. ౬

క. కలవాఁడు లేనివాఁడు స, బలుఁ డబలుఁడు మూఢబుద్ధి * ప్రౌఢుం డనఁగా
వల దెవ్వరికైన జనని, కలిమియు యత్యంతసౌఖ్య * కరమై యుండున్. ౭

క. జనకుం డధికుఁ డుపాధ్యా, యునకుఁ బదిమడుంగు లెక్క * దుర్వీనాథా
జనకునకు దశగుణంబులు, జనని గురుత్వమున నిది ప్ర * శస్తము శ్రుతులన్. ౮

తే. మాతకును వేదమునకు ధ*ర్మంబులకును, బరములగు గురుశాస్త్రలా * భములు లేవు
తపము లే దుపవాసవ్ర * తంబుకంటె, నధికమైనది యంద్రు మ*హాత్ము లనఘ. ౯

చ. కరచరణాది సం * ఘటిత కాయము సంజననంబు వహ్నిపు
ట్టరణికిఁ బోలెఁ దలి దెస * నైనది గాదొకో యట్లుఁగాకదు
ర్భరమగు గర్భఖేదమును * బట్టికినై నిజదేహచింతపై
థిర పెంకయింత లేక పడు * పాటులు నక్కట ! యొక్కఁ డెంత యున్. ౧౦

క. జననీజనకులచే నగు, జననం బాగమము ననువి * షయ మని చెప్పెన్
వినుమాచార్యువలన నొం, దినపుట్ట జరామరంబు* దివ్యంబు నగున్. ౧౧

క. ఓంకారవాచ్య మది యన, హంకారనిరూఢభావ * సారాధ్యము ని
ష్పంక మతీత మసుష్టము, శంకర మఖిలంబునకుఁ దృ * హాహారము శివా. ౧౨

క. మాతృపితృగురులు దక్క,గ, నే తెఱఁగునఁ బాపమొలసె * నేనిని దానిం
బాతుర ప్రాయశ్చిత్త, స్మృతులు తద్విషయమైనఁ * జెపెదల్పములన్ ౧౩

క. జననీజనకారాధన, మున గురుభక్తిని సువృత్త * మున శాంతిని దాం
తిని సత్యమున నహింసను, విను శాంతుర మోక్షపదము * వేత్త్యఁజనుల్. ౧౪

క. జననీజనకగురులయెడ, నొవరించిన మేలుఁ గీడు * నొందవించు సుఖం
బున ఋను దుఃఖమునను విం, తని కొలఁది యిడన్ వశంబె * యజునకు నైనన్.

(6) పుత్త్రుఁడు

క. తనయుండు తల్లిదండ్రులు, పనిచినపని సేయఁడేనిఁ * బలు కొదలోఁ జే
కొనఁడేని వాఁడు తనయుం, డనఁబడునే పితృధనమున * కర్హుం డగునే. ౧

క. తాన తన నీడనీళ్ళుల,లో కేర్పడఁ జూచునట్లు* లోకస్తుత త
త్సూను జనకుండు సూచిమ,రానందముఁ బొందు నతిశ * యప్రీతిమెయిన్. ౨

ఆ. ఎల్ల నెయ్యములకు * దల్లిదండ్రులయంత, సుతులవలని నెయ్య * మతిశయంబు
ధనము లెంతగలిగి * నను సుతరహితుల, కెమ్మెయిని మనఃప్రి * యమ్ము లేదు. ౩

క. జననియు జనకుఁడు నెవ్వని, యనువర్తనమునఁ బ్రియంబు * నందుదు రాతఁ డ
త్తనయుఁడు ధర్మముఁ గీర్తియు, ననూనముగఁ బొంది పొందు * నక్షయగతులన్.

మ. విపరీతప్రతిభాష లేమిటికి ను * ర్వీనాథ యీపుత్త్రగా
త్రపరిష్వంగసుఖంబు సేకొనుము ము * క్తాహారకర్పూరసాం
ద్రపరాగప్రసరంబుఁ జందనముఁ జం * ద్రజ్యోత్స్నయుం బుత్త్రగా
త్రపరిష్వంగమునట్లు జీవులకు హృ * ద్యంబే కడుం శీతమే. ౫

---

(7) తోఁబుట్టువులు

క. విను భక్తియు వెఱపుఁ గలిగి, యనుజన్ములు పెద్దవాని * నారాధింపన్
జనవర యతండుఁ దమ్ములు, గొనియాడన్ సిరికిఁ బట్ట * గురు రుజ్జ్వలులై. ౧

తే. తండ్రి పిమ్మట నన్నయ * తండ్రి పిన్న, వారలకు నెల్ల నాతని * వనిత దల్లి
దల్లి గడచన్న నని చెప్పి * రాతమతియు, మనుమనికి నిట్టులను నభి * మన్యుపౌత్త్రి.

క. విను మప్పఁ దల్లి యట్లుగఁ, గొని నడపఁగవలయుఁ జన్నుఁ * గుడిపి పెనిచె నా
వ్వనిత యదియు నాతనికిని, జననీసమ యండ్రు బుధులు * సౌజన్యనిధీ. ౩

క. అనుజుఁ డొకఁడు వెంగలియై, నను దప్పెడుఁ గాని పెద్ద * నవుఁ గార్యజ్ఞా
ననిరూఢి లేక తక్కిన, మనుజన్ములు సిక్కువడుదు * రవనీనాథా. ౪

---

(8) సత్పురుషులు, సత్పురుషధర్మములు.

క॥ ఎఱుక గలవారిచరితలు, గఱచుచు సజ్జనులగోష్ఠిఁ * గదలక ధర్మం
బెఱుఁగుచు నెఱిఁగినదానిని, మఱవక నుష్ఠించునది స * మంజసబుద్ధిన్. ౧

ఆ॥ వేదవిహితవిధుల * నాదరించుట యూర్ధ్వ, గతికిఁ దెరువు విధులఁ * గడచి యొండు
నాఁగఁబడినవాని * నొగక చేయుట, యధమగతికి మార్గ * మనిరి బుధులు. ౨

క॥ శోకభయస్థానంబు ల, నేకంబులు గలిగినను వి * హీనవివేకుం
డాకులతఁ బొందునట్లు వి, వేకము గలవాఁడు బుద్ధి * వికలుం డగునే. ౩

క॥ శారీరమానసములఁ, దారుణదుఃఖములఁ జేసి * తఱిఁగి శరీరుల్
ఘోరతరబాధఁ బొందుదు, రారెంటిని జెఱుచు రార్య * లమలినబుద్ధిన్. ౪

క॥ మనమున వైరము దలఁపమి యును సద్ధర్మాత్ముఁ డగుట * యును గుణములనే
కాని దోషంబులు వికుచుట, యును నుత్తముఁడగు నపురుష * నుత్తమగుణముల్

ఆ॥ కార్యసిద్ధిఁ బొంది * కాలంబు దేశంబు, నెఱిఁగి బుద్ధిమంతు * లెల్లప్రొద్దు
సాహసంబు విడిచి * సామాద్యుపాయప్ర, యుక్తిచేయుదురు య * థోచితముగ.

ఆ॥ కలయ వరలు వచ్చి * తల తెల్లనైనంతఁ, జేసి యెట్లు నీవుఁ * జేసు నెఱుక
జ్ఞానవృద్ధుఁ డైన * వానిమాటలు గదా, సభలఁ జెల్లు నార్య * జనుల కెక్కి. ౭

క॥ అనహంకృతు లక్రోధులు, ఘనమాయులు సంగరహితు * లధ్యాత్మవిదుల్
ఘనతత్త్వాత్మకులు మహా, మునులు ననుం గొల్తు రెప్డు * మోక్షాపేక్షన్. ౮

క॥ దానము సత్యంబు తపో, జ్ఞానాహింస లనఁ బరఁగు * సాత్త్వికగుణసం
తానముఁ గామక్రోధా, జ్ఞానంబులు మన్మయములు * సంయమివర్యా. ౯

క॥ సతతోపవాస నియమ, వ్రతములఁ జరియించు నేక * వనితాప్రియుఁడన్
ఋతుకాలరతుఁడు నిందా, స్తుతులందు మనంబు నాకుఁ * దల్యత నుండున్. ౧౦

క॥ భూతములయందు వేఁగడు, భూతాత్ముని నెఱుఁగుదురు ప్ర * బుద్ధులు నిత్య
జ్యోతిర్మయు నవ్యయు న, ద్వైతం బగు బుద్ధినాత్మ * ధర్మమువలనన్. ౧౧

ఆ॥ ప్రియము నప్రియంబుఁ * బెల్లగుసౌఖ్యదుః, ఖములు భూతభావి * కార్యములును
నెవ్వనికి సమంబు * లివి సర్వధని యన, బరఁగుఁ జూవె యట్టి * భవ్యుఁ డనఘ. ౧౨

క॥ కారణము లేకయును నప, కారపరత్వమున నొరుల * కార్యంబులకున్
వారనియులజడిఁ బడిరెదు, వారల చూ యేడుగడయ * వసుధకు నధిపా. ౧౩

క॥ జ్ఞాతులపోరితమున గో, వాత్రితమువాక్రమను విప్ర * వర్గముచనవున్
జాతులఁ గారింపవియును, ప్రీతిం జన నిచ్చుతని * నెం పొప్పు నృపా. ౧౪

క॥ పురుషుంను రెండుతెఱఁగుల, ధర నుత్తముఁ డనఁగఁ బరఁగుఁ * దా నెవ్వడేలం
బరుసములు వలుకకునికిన్, దురితంబులు వోరయుపనులు * దొఱఁగుటవలనన్.

క॥ జనులకు నోడఁబా టగువిధ, మున నడుచుచు లోకనింద్య * ముల నడుగుచు మీ
తిన వోకవికలిమి కులుకక, మనుజులతోఁ బొంది పొసఁగి * మను టొప్పు నృపా.

తే॥ ఒకటిఁగొని రెంటినిశ్చల * యుక్తి నేర్చి, మూఁటి నాల్గింటిఁ గడువశ్య * ములుగఁ జేసి
యైనిటిని గెల్చి యాఱింటి * నెఱిఁగి యేడు, విడిచి వర్తించువాఁడువి * వేకధనుఁడు.

క॥ తను లోకము గొనియాడఁగ, విని యుబ్బఁడు సజ్జనుండు * నిందియుఁ గడు మే
లోవరింపఁగ గీ డొకించుక, యును దవదెసఁ బోఁపనీక * యొడుగుచు నచ్చున్.

ఆ॥ సకలదేశములను * సన్మార్గవర్తులఁ, గలుగ దుష్టతతియుఁ * గలిగియుండు
మది నెఱుంగ నేర్చు * మధ్యస్థు లధియును, నదియు నుగ్గడించు * నెఱుక పెంపు.

తే॥ యౌవనంబును రూపంబు * జీవితంబు, ద్రవ్యసంచయములు నని * త్యములు గావె
కనిహానికి వగ పవి * వేక మగుటఁ, బండితులు వగఁ గూరరు * పౌరవేంద్ర. ౧౦

క॥ ఆర్యులు తతిగోఁ దగిరియుడు, కార్య మనుష్ఠింతు రట్లుఁ * గా కప్పనిమా
త్సర్యమునఁ దిగిచి పట్టియు నార్యులు దుదిమాలి వగతు * రాపద రైనన్.

క॥ చలిపందిరిచందంబున్, ఫలభరితం బైనతరువు * భంగిఁ బ్రజల డ
ప్పులు దీర్ప నమరి యుండెడు, నలఘుచరిత్రునకు లఘుత * యగునే కోరన్. ౧౧

క॥ విను సురలోఁ గూడఁగ దె, చ్చినయట్టి యెద్దియును భు * జింప రభోజ్య
త్వనిరూపణనిపుణత గల, మనుజోత్తము లఖిలలోక * మాన్యచరిత్రా. ౧౩

క॥ కోపంబులేమి సత్యా, లాపము నిజదారపరవి * లాసయు శుచితా
గోపన మద్రోహం బవ, నీపాలక సర్వవర్త * నీయతగుణంబుల్. ౧౪

క॥ పలుకఁ డసత్యము దూఱం, బలుకఁడు బెట్టిసముఁ గాఁగఁ * బలుకఁడు వాదం
బులకుఁ జొరఁడు వాణి యనం, గలవాకిలి యట్టిబుధుఁడు * గప్పం జాలున్.

క॥ సత్యంబు బ్రహ్మచర్యము, నిత్యశుచిత మౌన మతుల * నియమము దయ శు
ద్ధత్యాగంబుఁ దపస్సం, పత్యాకృతు లండ్రు బుధులు * పౌరవముఖ్యా. ౧౬

తే॥ సాధు లింద్రియవిభ్రాంతి * సంహరింతు, రఘము దెలిసి ప్రాయశ్చిత్త * మాచరింతు
రప్రకాశంబుగా ధర్మ * మాచరింతు, రఖిలభూతదయాశుత్వ * మారఁగలరు.

క॥ వెరవును లావును గలిగిన, పురుషులు లే రెట్లు లోక * మున నెవ్వరికిన్
సిరి శాశ్వత-మె యని వగఁ, బొరయఁడు ధీరుండు గలిమి * పోకకు నధిపా. ౧౭

మ॥ ఉపవాసవ్రతసంశితాత్మ్య ఘనతీ * ర్థోపాసనాదిక్రియా
కపరత్వంబునఁ జేసి యైహికము దుః * ఖప్రాయమై పోవఁగా
విపులానందముఁ బొందఁ గల్గుఁ దుది నా * విర్భూతభోగాకలో
లుపబుద్ధిం జిరపుణ్యశీలురకు నా * లోకంబునన్ భూవరా.

ఉ॥ ధర్మము పల్కుచుం దగిలి * ధర్మపథంబునఁ జేసి యర్థముం
చేర్మితముఁ గాంచి ధర్మవిధిఁ * బెండిలి యై ప్రజలన్ సృజించి స
త్కర్మములం బ్రశస్తములు * గాఁ గ్రతువుల్ పొనరించు సజ్జనుల్
ధర్మజ యిందు నందును ము * దంబునఁ గాంతు రభీష్టసౌఖ్యముల్. ౨౦

చ॥ వినయము విస్తరిల్ల గురు * వృద్ధజనాతిథివిప్రదేవతా
ర్చన లాచరింతు సత్యమును * శౌచము క్షేమము నీవి మన్ననం
దనుపుదు భృత్యబంధుతతిఁ * దాల్మి వహింతు ననూయఁ జేయ నెం
దును మదిఁ దృష్టసౌఖ్యపర * దోషకథాముఖుండ నెప్పుడున్. ౩౧

ఉ॥ కామముఁ గ్రోధమున్ మనసు * గాడఁగఁ బాఱట మాన్పి యింద్రియ
స్తోమువిమార్గవర్తనము * ద్రుంచుచు నివ్వగ లేక రక్షణం
జేమలు నిర్వరిం జెనకి * యించుక నొంపక లోక మెలఁగా
నామహితాత్ము సర్వమహి * మాతిశయంబును జెందు వాసవా. ౩౨

ఉ॥ తాలిమిఁ జేర్పువారలును * ధర్మవిధిజ్ఞులు సత్యవంతులున్
లోలత లేనివారు మద * లోభనిరర్థకకోపహీనులున్
శీలసమేతులుం బలుక * నేర్పుట కార్యము కాన్పు పెంపుమైఁ
జాలుట గల్గుభృత్యులును * సంపద సేయుదు రాత్మభర్తకున్. ౩౩

---

(౧) దుర్జనుఁడు, వానిగుణములు.

క॥ మఱచినఁ దలఁపింపఁగ నగు, నెఱుఁగనినాఁ డెల్లపాట్ల * నెఱిఁగింప నగున్
మఱి యెఱిఁగి యెఱుఁగనొల్లని, కఱటిం దెలుపంగఁ గమల * గర్భునివశమే. ౧

క॥ సతియును గుణవతియుఁ బ్రజా, వతియు ననువ్రతయు నైన * వనిత నవజ్ఞా
న్వితదృష్టిఁ జూచునతఁడు, కృతి కిహముం బరముఁ గలదె * మదిఁ బరికింపన్. ౨

క॥ పలుములు శపథంబులు నం, జలులును నభివాదనములు * సామప్రియభా
షలు మిథ్యావినయంబులుఁ, గలయవి దుష్టస్వభావ * కాపురుషులకున్. ౩

క॥ తన కిమ్మగునంతకు దు, ర్జనుఁ డిష్టుఁడపోలె నుండి * సర్పముఁ బోలెం
దన కిమ్మగుడును గఱచును, ఘనదారుణకర్మగరళ * ఘనదంష్ట్రిలచేన్. ౪

క॥ తన కపకారము సేసిన, జనుఁ డల్పుం డనుచు నమ్మి * జడమతి యై చే
కొనఁ జన దించుకయు ల్లయి నను బాదతలమున నున్న * నడవఁగ నగునే. ౫

క॥ మొనసి యపకారిఁ గడ నిడి, కొని యుండెదు ననుచు దీర్ఘ * భుజశాఖాగ్రం
బున నుండి నిద్రవోయెడు, మనుజునకు సమానుఁ డగుఁ బ్ర * మత్తత్వమునన్. ౬

క॥ ధృతి చెడి వేఁడెడువానిని, నతిథిని నభ్యాగతుని భ * యస్థుని శరణా
గతుఁ జంపుట కొడఁబడు దు, ర్మతి కిహముం బరముఁ గలదె * మదిఁ బరికింపన్.

ఆ॥ కారణంబు లేక * దారుణం బగుసాధు, హింస సేయు కుజనుఁ * డెల్లవారి
కప్రియుండు గాక * యప్రియలక్షణం, బొందు గలదె కలఁప * నుత్తములకు. ౮

క॥ అవినీతు లయి మహాత్ముల, కవమానము సేసి మును బృ * హద్రథ ధ్వజో
ద్భవ కార్తవీర్యు లను వా, రవజితు లయి రోరులచే ను * హాబలు లక్ష్యుల్

ఆ॥ కుటిలమార్గు లయిన * కుత్సితకితవుల, తోడఁ గడఁగి జూద * మాడిఁ జనదు
దానఁ జేసి యర్థ * ధర్మవివర్జితు, లగుదు రెట్టివారు * జగములోన. ౧౦

క॥ మదమలినమనస్కుండయి, తుదిలే కపన ము సేయు * దుర్మానవు కుం
పద పెద్దయయ్యు నాతని, మొదలిటిసంపదయుఁ జెడుస * మూలముతోడన్ ౧౧

ఆ॥ బాహుబలము నెఱపి * పరుల సంపదలు నే, కొనఁగ లావులేని * కుత్సితుండు
నియతదుఃఖవృత్తి * నిర్వేదపరుఁ డగుఁ, గాక నీకుఁ దగునె * కౌరవేంద్ర. ౧౨

క॥ తగు నిది తగ దని యెదలో, వగవక సాధులకుఁ జేవ * వారల కెగ్గుల్
మొగిఁ జేయు దుర్వినీతుల, కగు ననిమిత్తాగమంబు * లయిన భయంబుల్ ౧౩

ఆ॥ సత్యమును శమంబు * శౌచంబు లేక నా, స్తిక్యమును నిషిద్ధ * సేవనంబు
గలిగి తిరుగుదుష్ట * కష్టజనశ్రేణి, పొందయు నుభయలోక * ములకుఁ గాక ౧౪

క॥ విను పూర్వకర్మఫలములు, దనకు వశముగాక పొందుఁ * దజ్జితో వానిం
గనుఁగొన నేరక మూఢుఁడు, దన కాపద లైన నోట * దైవము దూఱున్. ౧౫

క॥ నరనాథుఁ గొలిచియలవడఁ, దిరిగితి నా కేమి యనుచుఁ * దేఁకువ లేమిన్
మరియాద దప్ప మెలఁగినఁ, బురుషార్థంబునకు హాని * పుట్టక యున్నె. ౧౬

క॥ మృదుభాషణముల దుర్జన,హృదయములు ప్రసన్నతామ * హిమ బొందునె యా
ల్లిదముగఁ గొని యంతంతకు, మద మెక్కుం గాక దురభి * మానము పెర్మిన్ ౧౭

క॥ స్వర్గపదభ్రష్టుండై, దుర్గతికిం బోయె నతఁడు * దుష్టాత్ములకున్
దౌర్గత్యము సుజనులకు న, నర్గళసద్గతియు నగుట * యరుదే యెందున్. ౧౮

తే॥ చాలఁ గాలంబు వోవక * చతురు లైన, వృద్ధజనముల బుద్ధులు * విందుఁ గాక
ముదిసి మది దప్పి నోరికి * వొదవినట్లు, పలుకు వెడఁగులమాటలు * పాడియగునె

తే॥ గర్వియై కార్య మిట్టిద * కార్య మిట్టి, దని యెఱుంగక లోకంబు * చనుపథమునఁ
దిరుగ కున్మదవృత్తి వ * ర్తించునట్టి, వాని గురుడైన దండింప * వలయు నృపుడు.

క॥ పరదోషము సెప్పఁగ నే, ర్తురుగా కాత్మీయ మైన * దోషంబు మదిం
బరికింపఁగ ప్రథములు లే, ర్తురె తలఁపక యంటి వలుక * లో నుండదుమా. ౨౧

క॥ ఏనన వానివి దైవము, నాయని బంధులను సముచి * తారాధనసం
శీలతఁ బ్రీతులఁ జేయని, పాలసుఁ డా — * పదు మనుజేంద్రా. ౨౨

క॥ సాధ్వీగలవారి నొల్లరు, సాధ్వీలవిహారివేషకుఁ * దగులుదురు కథిక
త్వ ప్రాకటరాంకతి తొడరుదు, రి ప్రాయీగని యట్టివార * రిభకులనాథా.

క॥ ఘనతను విద్యాకల వంశం, బును దుర్గుణులకు మదంబుఁ * బొనరించు నటు స
జ్జను లైనవారి కదేఁతువ, యను దనదుము వినయ తెచ్చు * మత్స్యనాథా. ౨౪

ఉ॥ నీతి దొలంగి కార్యముల * నెట్టన సాగ్రహవృత్తిఁ జేసినం
బ్రీతిగ సిద్ధిఁ బొందినను * భీతి జుగుప్సయుఁ బట్టు భూజను
క్వారు చేయుచేఁతలు ఫ * లింపక తక్కిన మున్న వచ్చు న
త్యాతురతాస్పదంబు లగు * నాపద లిద్ధవివేకవైభవా. ౨౫

ఉ॥ క్రోధము లోభమున్ భయము * గారవచిత్తముతోడ దుష్క్రియా
సాధనవృత్తి దుర్జనుఁడు * సజ్జనులౌఁగఁగఁ జేయుకార్యముల్
బాధలఁ బెట్టిన న్నసిరి * పాయఁగఁ జేయకయున్న నానిఁ దీ
క్రోధి నిశాంతకుక్షిహృద * యత్వము దేరకయున్న వానికిన్. ౨౬

క॥ జగ మెఱుఁగఁగ దుశ్శీలుం, డగుభూనాయకుఁడు పోయి * నట్టులె పోఁగాఁ
దగదుం జేటు గలిగి వగ, మిగులను మది గలఁగదే య * మిత్రధ్వంసీ ౨౭

క॥ ఆపదఁ బడి యొక్కటి స, ద్వ్యాపారము గాఁగఁజూచి * దానఁ బుడు శ్రీ
పాలింపించిన నరుఁడొండొక, మాపున వర్తింపమనది వి * శుద్ధపదముగన్. ౨౮

తే॥ మూఢతమబద్ధు లగువారు * బ్రౌఢతమవి, వేకు లగువారు సుఖు లటు * గాక కొంత
ప్రజ్ఞఁ గలవారలై యప * ప్రతిభులైన, జనులు దుఃఖార్తులగుట ని * స్సంశయంబు

మ॥ జనసంభూజ్యపదారవిందుఁ డగునా * చాణక్యంకు శోకించి నం
దనుచో వ్యారయు వేఁడి పెద్దయు నముం * దా నవ్వి యర్థింపఁజా
ఘనితాని గరిచావు బద్ధి నిడి య * శ్వత్థామ సచ్చెన్ నిజం
బని యే బొంకితి మేదినీభరణ మ * ర్త్యంబే గురుద్రోహికిన్. ౩౦

తే॥ బుద్ధిమంతుల తెరవునఁ * బోక యుక్ష్వ, ధర్మవర్తులు వదమప * ధంబునంబుఁ
జనుటవినమప్పటికేఁగాడఁ * దనకుఁజాల, నించియుండ నాపదయొన * రించుఁజిదప.

క॥ హీనప్రజ్ఞుఁ డకార్యము, లైనని నేసి తుది వగదు * నరులప్రజ్ఞా
సానుమదారూఢుఁడు వగ, నూనఁడు దురితములోరతి * కోపికయుఁనికిన్. ౩౨

క॥ రోషము శోకము రాగ, ద్వేషము లభిమానదర్ప * వేగాలస్యా
స్లేషము లజ్ఞాన మని మ, నీషిజనము గొస్పు మానె * నీచచరిత్రా. ౩౩

ఉ॥ క్రూరుఁడు లోభియుం గతుఁడు * కొండెగుఁడుం జడుఁడుం గృతఘ్నుఁడుం
జేరనివాఁడు బొంకరియు * నిందకుఁ డోర్వనివాఁడుఁ బంధుఁడుం
ధీరత లేమి దుర్నయుఁడు * దివ్యసనత్వము గల్గువారలం
జేరవ నన్ని భూపతికిఁ * జెట్ట యొనర్చు నరేశ్వరోత్తమా ౩౫

(10) స్త్రీలు, వారిధర్మములు

ఆ॥ ఎట్టి సాధ్వులకును * బుట్టినయింటను, బెద్దకాల మునికిఁ * దగ్గ దగదు
పతులకడన యునికి * సతులకు ధర్మువు, పతుల కేడుగడయుఁ * బతుల చూవె.

క॥ సంతతగృహమేధిఫలం, బంతయుఁ బడయంగ నోపు * ననుగుణభార్యా
వంతుం డగువాఁడు క్రియా, వంతుఁడు దాంతుండు పుత్రి* వంతు డునఘా. ౨

సీ॥ ధర్మార్థకామసా * ధన మపకరణంబు, గృహనీతివిద్యకు * గృహము విమల
చారిత్రశిక్షకా * చార్యకం బన్వయ, స్థితికి మూలంబు స * ద్గతికి నూఁత
గౌరవంబున కేక * కారణం బున్నత, స్థిరగుణమణుల కా * కరము హృదయ
సంతోషమునకు సం*జనకంబు భార్యయ, చూవె భర్తకునొండ్లు * గావు క్రియము

ఆ॥ రొట్టెఘట్టములను * గట్టియాపదలను, నెట్టితీఱములను * ముట్టఁబడిన
వంత లెల్లఁ బాయు * నింతులఁ బ్రజలను, నొనరఁ జూడఁ గనిన * జనులకెందు.

తే॥ భర్తచేత నియోగింపఁ * బడక సతికి, నేది యును జేయఁగాఁ దగ * దెద్దియైన
భర్తచేత నియోగింపఁ * బడినదానిఁ, జేయ కునికిదోషం బని * చెప్పె మనువు. ౪

ఆ॥ పురుషుకంటె మున్న * పరలోక మేగిన, సతియ నోఁచినదియు * సతులలోనఁ
బురుషహీన యయినఁ * బరమపతివ్రత, యయ్యుజగముచేత * వ్రయ్యఁబడదె. ౫

ఆ॥ పడినయామిషంబు * పక్షు లపేక్షించు, నటు పురుషహీన * యయినయువతిఁ
జూచి యెల్లవారుఁ * జాలక నపేక్షింతు, రిదియుఁ బాప మనక * హీనమతులు.

తే॥ అఖిలదుఃఖరోగార్తున * కౌషధంబు, సుచిరంబుగ భార్య గు * చూవె యొండు
నొనర భార్యాసమేతుఁడై*యున్నవాని, కంత లాపద లయ్యును * నెఱుకపడవు.

క॥ అలయుచు నెడ దయ్యెడు నాఁ, కలియుఁ దృషయు నైనయొడలఁ* గడుశోవిధరణీ
తలనాథ పురుషునకు ని, మ్ముల భార్యయ పోచుఁ జిత్త * మునఁ దుఃఖంబుల్

ఆ॥ పురుషునందు దోష * పుంజంబుఁ గలిగిన, నెఱిఁగి దాని సహించుఁ * గాని భార్య
పురుషునం దభీష్ట * భోగంబు లేకుంత, రంబునందు ధర్మ * రతిఁ జెయ్యఁ బడదు.

సీ॥ పతియనుమాట నాపాలిటి * పరమమంత్రమ, మేను వాఙ్మనఃక్రియలం దక్షిణమయొప్పుదుం
గోరియొనరింతునిది వివాహకర్మ * గొనకొనంగ, ధర్మములంగాఁగ నుండుముదుఁ * దలఁచిమాడ

గీ॥ పతులిచ్చు మెచ్చుఁ బ్రసాదం, స్థితుల శైనం బుష్పగంధ * దీప్తాభరణ
ప్రకృతి ధరియింపఁ దగ్గర, మతి నగుచుఁ దదాగమంబ * మదిఁ గాంక్షింతుఁ. ౧౧

ఉ॥ అత్తకు భక్తి గల్గి మది * నాయకు సెప్పినమాడ్కిఁ జేటికా
వృత్తము లాచరింతు గురు * విప్రసురాతిథిపూజనంబు ల
త్యుత్తమభక్తి సేన తగ * నోపి యొనర్తుఁ బ్రియంబుఁ దాల్తియుం
మెత్తఁదనంబు సంతతము * మేలుగఁ దాల్తు సమస్తభంగులన్. ౧౨

ఆ॥ కేగ జాము గలుగ * వెనవిద్రఁ బొందుదుఁ, గాని రాజ్యభారకార్యయుక్తి
నబ్బనయన నాకు * నాహారనిద్రల, కడము లేదు సువ్వె యెల్లప్రొద్దు. ౧౩

చ॥ పతిఁ గడవంగ దైవతము * భామల కెందును లేదు ప్రీతుఁ డై
పతి కరుణించె నేనిఁ గుల * భామిని భాసురభూషణాంబరా
న్వితధనధాన్యగౌరవము * సుశ్రుతసంతతియున్ యశంబు స
ద్గతియును గల్గు నొందుమెయిఁ * గల్గునె యిన్నితెఱంగు లారయన్. ౧౪

ఆ॥ కరము దుఃఖపడినఁ * గాని యొక్కింతసౌ, ఖ్యంబు ధర్మగతియుఁ * గలుగదెందుఁ
జూడు మబల భర్తృ * శుశ్రూషఫలము సం, తతసుఖంబు గలను * ధర్మవాదవు

చ॥ పతికి ననుంగు లైనతగు * బంధుల మిత్రుల భోజనాది స
త్కృతముల నాదరించుచు న * కృత్రిమభక్తి విశేషసంతత
స్థితిమతి నై చరింపుము తి * దీయహితేతరవృత్తు లైన వా
రలిన భవత్స్వహృజ్జనము * లైనను గైకొనకుండు మేర్పడన్. ౧౫

క॥ కులవతులును సతులును ని, ర్మలమతులును నయినయట్టి * మగువలతోడం
జెలిమి యొనరించునది దు, ర్విలసితవనితాభియుక్తి * విడువుము తరుణీ ౧౬

చ॥ మగువ యొనర్చు వశ్యవిధి * మందులు మాయలు నొందుచంద మై
మగనికిఁ దెచ్చు రోగములు * మానక మూకజడాదిభావముల్
మిగిలి యొనరించు నద్దురిత * ముల్ దన చేసినచేఁత లై తుదిన్
జగమున కెక్కు నిందయును * సద్గతిహానియు వచ్చు నింతికిన్. ౧౭

గీ॥ కావునఁ బతులకు చెప్పెదుఁ, గావింపం దగదు కపట * కర్మంబులు ద
ద్భావమె తొలఁగి పతివ్రతని, ర్భావ వర్తింప నదియ * యశ మెల్లవియున్. ౧౮

క॥ పలుమాఱుం దలవాకిట, నిలుచుట యసతీజనైక * విశ్రుతత క్రమమం
బుల కెలయుట నగుపతులకుఁ, దెలుప నగుట నాఁడు గాని * కీడది మగువా.

తే॥ నాకు దప్పి యెక్కుడిది మ*నంబు భర్తృ, చరణపంకజాసక్తమై * కరముభక్తి
నలరుచున్నది సతులకు*నన్య మెట్టి, దియును ధర్మమె భర్తృసం*శ్రయము కాక.

క॥ పతు లెందుఁ జనిన నచటికి, సతులకుఁ జనవలదె నీవ్ర * పాదంబున మ
త్పతిభక్తికతమునను సం, స్తుతమతి నా కరుగరాని* చోటులుఁ గలవే. ౨౨

తే॥ బాల్యమునఁ దండ్రి యౌవన*ప్రాప్తి మగఁడు, వార్ధకంబునఁ దనయుఁడు* వామనయన
నరసి నడపన కాకెందు * నంగనలకు, వలసినట్టులు సేయఁగా * వచ్చునెట్లు.

క॥ పాతివ్రత్యము గలిగిన, నాతి యనఁగ దైవ మనఁగ * నస్తుతవేతో
యాతతధర్మార్థసుఖ, ఖ్యాతులు సద్భార్యవలనఁ * గాదె కలుగున్. ౨౪

క॥ సతతంబు నర్త మాడుటఁ, బతియెడ దుశ్చిత్తయగుటఁ * బరమాన్నము నొ
క్కత సేవించుట నగు దుర్గతి విసములు దాఁచికొన్న* కష్టముఁ గలుగున్. ౨౫

క॥ పతిమతముఁ గొనక ధర్మము, నతివ నడపు టొప్ప దింక* నైనను బతికిన్
హితము లగువానిఁ జేసిన, నతనిఁ గలయు దివినఁ జనియె * నదియు సుమురలన్.

క॥ లలన యిలు వాడి సాధుఁడు, వలచిన చవివంటకములు * వండి యిడి కనుం
గలయఁ దలంచిన మెయికొని, యొలమిం గ్రైసేసి హృదయ* మీ వలయు శివా.

తే॥ పనులయెడ మాఱు పలుకక * యనవధానుఁ, డైనపతిఁ దలఁపించి ధ * ర్మార్థకలిత
కృతులు నడపుచు సవతి గ*ల్గినను బోరి, తంబులేకొక్కటైయుండ్కి*దగవు సతికి.

క॥ సవతాలికిఁ బతి వలచిన, నవుఁ గాక నియతనియిచ్చ * కమరూపముగాఁ
దివిరి నడచు సతి దైవము, శివ యది దగు నెల్ల జనము*చే మ్రొక్కుఁగొనన్. ౨౯

క॥ తనచేతికి నిచ్చినవ, స్తునికాయము నిల్లడమున * చొప్పున మగుడం
గొనవచ్చి భార్య ఖతిఁ దె, మ్మనినప్పుడ యిచ్చు టొప్పు * నకపటవృత్తిన్. ౩౦

క॥ పతి దనకు నేమి యిచ్చిన, నతిముదమునఁ బొందవలయు * నాత్మఁ గాఁదైనన్
మతిఁ గొంకక యేకాంత, స్థితి నెకాసనత నుక్కు * మెట్ట మ్రమవకున్. ౩౧

క॥ ధని యధనుఁడు రూపసి యొ, ప్పనివాఁ డవివేకి మూఢ * భావుఁ డరోగుం
డమగతరోగుఁ డవక యుం, గన పతిఁ బాటింపవలయుఁ * గామధ్వాంసీ. ౩౨

క॥ బలి భిక్షము గడప కిడ, న్వలయును దేవపితృప్రజ * నంబుల కొలుపుం
బులిఁ బతి కుధ మందుటఁ ద, త్ఫలంబు గాఁ గోరు టొప్పి * దను పతికి శివా.

క॥ గతి పతియ సుమ్ము భార్యకుఁ, బతికిఁ గడు ననఘ నట్టి సత్ప * త్నియె గతి యా
చరిత కలికి గావునఁ బా, తివ్రత్య ధర్మ యగు నిచ్చు * సకలశుభంబుల్. 33

ఆ॥ ఎఱుఁగఁ గలిగి పిదప * కేవిని బతిభక్తిఁ, గలిగి ధర్మ మెఱపి * స్వామి కాంతఁ,
దలఁగియున్న మునుపు * గలపాపములు వాసి, పురుషుతోడ దివికిఁ * బోవఁ గంద్రు.

క॥ శ్రీ సంతోషించు నెలఁతం, గాసపడనివానను గలుగు * గట్టియ సముఁ జి
చ్చోఁ బడిఁ గనఁ జని యుక్కో, పాసింబడు జమునిభటులు * గాఁచియ కట్టన్.

తే॥ పతియె చుట్టంబుఁ బక్కంబుఁ * బతియె చెలియుఁ, బతియె తల్లియుఁ దండ్రియుఁ *
బతియె గురువుఁ, బతియె దైవంబుఁ గావున * నతివ పతి యె, నర్చించుటయె మాకె ధ
ర్మంబు * నాతి కరయ. 34

—(*)—

(11) ధర్మము — (Duty.

క॥ ధర్మజ్ఞులైనపురుషులు, ధర్మమునకు బాధ సేయు * ధర్మము నెందున్
ధర్మముగా మదిఁ దలఁపరు, ధర్మము సర్వంబునకు హి * తంబుగ వలయున్. ౧

క॥ తనకులధర్మము విడువక, యనుట పరమధర్మ మండ్రు * మాన్యులు చిత్తం
బునఁ గృప గలుగుట ముఖ్యముఁ, బని సైరణ వలయు నఖిల * భావములందున్. ౨

క॥ ధార్మికులు సలుపు నుత్తమ, కర్మముఁ జెడ నాడు నాస్తి * కజనము విను మా
దుర్మతుల తెలుఁగుఁ గనుఁగొని, ధర్మముపైఁ బ్రీతి వదలఁ * దగదు బుధవరుల్.

క॥ మదిమలినుఁడు పాపము దన, కౌదపుటయును విడప వగచి * యొకసగమును నే
నిది సేయ నింక ననియెదు, మదిఁ దెలిసగమును నరుండు * మలఁపు నఘంబున్

క॥ క్రమమున శిష్టాచార, క్రమ మెఱుఁగఁగ ధర్మమునకుఁ * గడు వాటం బై
విమలం బగుఁ జిత్తము స, త్యమును వహింపయును దనకుఁ * దావలములు గాన్.

తే॥ వేదవిహితంబులును శాస్త్ర * విహితములును, శిష్టచరితంబులును ననఁ * జెప్పనొప్పు
ధర్మములు మూఁడువిధములఁ * దనరుచుండుఁ, గడఁగి యిన్నియు సద్గతి * కారణములు.

ఉ॥ భూతహితంబుగాఁ బలుకు * బొంకును సత్యఫలంబు నిచ్చుఁ ద
ద్భూతభయాస్పదం బగు ప్ర * భూతపుసత్యము బొంకునట్ల పా
పాతుకుఁ డైనచోఁ బరిణ * యంబులయందును బల్కు బొంకు స
త్యాతిశయంబు యండ్రు మహి * తాత్మక యిట్టిది ధర్మమార్గముల్. ౪

తే॥ ధర్మమార్గంబు దప్పక * తలఁపుఁ ద్రొక్క, దెలుఁగు ధర్మము దప్పి యుండుట * ధిక్కరించు
వసయు సోడఁబడఁ డయ్యింద్ర * సదనమైన, సుచితగతి నెంత వడసిన * నుల్లసిల్లు రా

ఆ॥ సకల[illegible]ర్మ * [illegible] సోకపాపు, [illegible] పాడి దప్ప * [illegible]
వలవ దీని [illegible] * తెలిపెదనెపేఁ [illegible], కలిమిఁ యుంచ పెద్ద * [illegible]

తే॥ [illegible]కలిగిన నిఖిలలోక * ఫలము లెల్లఁ, జేకుటయు కాదు క్షత్రియ * [illegible]
ధరణిబరఁ [illegible] గ్రదమిం * [illegible], కాలమును బుణ్యలోకంబు * గల్గుఁ [illegible]

కం॥ పాపంబుల గర్జము అని, దేపున్ చేయంగ నవియు * విం పసు ధర్మ
వ్యాపారంబులు గార్యమ్ము, లై పరి[illegible] బొందనేని * నట్టుల చెల్లున్. ౧౧

ఉ॥ నీతిపథంబునన్ బ్రదుక * నేర్పట యుత్తమభంగి శౌర్యసం
జాతము లై కరం బలిమి * సంపద లొందుట మధ్యవృత్తి య
స్థితము లైనభారవహ * జీవనముల్ తలఁపం గనిష్ఠముల్
వీటికి బాహ్యలైన ధర * జీవన మెత్తురె వారి సత్తముల్. ౧౨

ఉ॥ రాజుల కెంతు నారయఁ బ * రాక్రమజీవనవృత్తి దక్క నొం
డోజ విషిద్ధ మండ్రు మును * లుత్తమసత్త్వులు వంశధర్మముల్
భూజితభంగిఁ జేయుదురు * బుద్ధివిహీనులు వానిఁ దక్క ని
స్తేజపుఁగూటి కియ్యకొని * దీనతఁ బొందుదు రంబుజోదరా. ౧౩

కం॥ కులనాశము సేసినఁ ద, త్కులధర్మ మడంగు నష్ట * కులధర్ములకుం
గలుగును దుస్సంకర మ, క్కులఘ్ను లేగుదురు నరక * కూపంబులకున్. ౧౪

తే॥ తగినవేషంబు దనుఁదాన * పొగడుకొనమి, నొచ్చియును గీడువఱకమి * యిచ్చువగకు
నునికి దన కెంత నడవక * యున్నఁ బధము, దప్పకుండుట నడవడి * కొప్పునేయు.

కం॥ సమరంబు రాజులకు న, త్తమకర్మం బది యపావృ * తస్వర్గద్వా
రము నమ్ము లెమ్ము దగఁగ, య్యము సేయుము దీని కేల * యనుభావింపన్.

కం॥ కలహ యుడిసి చిత్తము ని, ర్మలధర్మోదాత్తముగ న * మర్చి కడఁగు మె
ప్పలనఁ గలుగు ధర్మం బు, ప్పలనికి జయమంగళము ల * కళ్యముఁ గలుగున్. ౧౭

తే॥ ధర్మవాదులు ధర్మత * త్త్వప్రధాన, చిత్తు లగువారిఁ బూని ర * క్షించు ధర్మ
మందు రది బొంకుగాఁ జేసె * నతులధర్మ * శీలుఁడగువాడు ధర్మువు * [illegible]

తే॥ ఓపి ధర్మార్థకామంబు * లొకటి నొకటి, నాశమొందింప[illegible]
గాకధర్మంబు మెసె నర్థ * కామములకు, గోరుపురుషుండు[illegible]

కం॥ [illegible] దప్పక [illegible], గర్మాచరణం బు నడపక * గా [illegible]
నిర్మలయశ యగుఁ దప్పినఁ, దేష్మ [illegible] నింద రా న * క్షేదో[illegible]. ౨౦

క॥ జననజరామరణవ్యగ్రా, హానివిడశోకాబ్ధిమగ్న * మని జగము గనిశం
గీనవాఁడు ధర్మవర్తన, మున నుండుం జింత దక్కి * భూపవరేణ్యా. ౨౧

తే॥ ఒప్ప జిన్నను బాల్యము * లోకవర్మ, మార్ధ్వగతిఁ జేర్చుఁ బరవర్మ * మూల్పనేని
కార్య జనములు గిల్బిష * మంద్రు దానిఁ, గాన నడపుము నిజవంశ * కర్మమనఘ.

చ॥ అరయఁగ రాజధర్మము స * మాశ్రయమై నడపుం ద్రివర్గముల్
గురుతరమోక్షధర్మమున * కుం దలఁపం దనప్రాప యూఁత భూ
వర విను ఘోటకంబునకు * బాగయి దంతికి నంకుశంబు నే
కరణి నివాకరంబులు జ * గంబుల కట్టుల తాను నెమ్మెయిన్. ౨౩

క॥ తరణి వొడిచి తనము నెఱుచు, కరణిని లోకమునఁ గలుగు * కల్మష మెల్లన్
ధరణిపతి ధర్మమార్గ, స్ఫురణంబునఁ జెఱుచు విమల * బోధచరిత్రా. ౨౪

క॥ విను గర్భిణి ప్రజఁ బ్రదుకున, కనురూపము లైనయట్టి * యాహారంబుల్
గొనఁగతిఁ బతి ధరణీప్రజ, కనికికిఁ దగ నడచునది త * మకి గా కపురుల్. ౨౫

క॥ పొనరిచి యాడెడుమాటలఁ, గొనఁ దలఁపక దుర్వినీత * కోటిధనంబుల్
దన కిక్కి నట్టితప్పులఁ, గొని సుజనుల కీగి నృపతి * గుణ మంద్రు బుధుల్. ౨౬

క॥ అలసులు ధనహీనులు నై, సొలసి క్రియలు విడుతు రది వి * సూత్రత దానం
గలదే సద్గతి వేదం, బులు విడిచి యఘంబుపరతఁ * బోవర తండ్రీ. ౨౭

చ॥ అరయఁగ ధర్మతంత్రముల * యందు నిరర్థము లే దొకండు నె
వ్వరిమది రొందు ప్రాలేఁ దగ * వారలు దాని నృపాలియాచరిం
తు రదియ వారి కిష్టఫల * దోహనకార్య మొనర్చు నెల్లెడం
బురుషులఁ జూడకే తమకుఁ * బోలినధర్మములన్ వెలుంగఁగన్. ౨౮

తే॥ తపకడయును బగలును * మాపు వరుస, నర్థధర్మకామంబుల * నాచరింప
వలయు వానియం దాసక్తి * వలదు సక్తుఁ, డయ్యెనేని నిమేలు ధ * ర్మాభినిరతి.

(12) ఆచారము.

తే॥ అనఘ యాచార మారయుఁ * జెనఘ నదియ, కాదు శ్రీయును గీర్తియుం *
గలుగఁ జేయు, విను దురాచారుఁ డాయువు * పెనుపుఁ బొందఁ, డతని సఖిల
భూతంబులు * నభిభవించు. ౧

క॥ విను మాచార మవశ్యం, బును నడపఁగ వలయు ధర్మ * మున కది మూలం
బనఘా ధర్మం బాయువు, బెనుచును లక్ష్మిని యశంబుఁ * బెం పొందించున్.

(13) శాంతము, ఓర్పు.

క॥ అనుపమమునిజనమాన్యులు రై, యనూనదక్షిణలఁ గ్రతుశ * తాసంబులు సే
సినవారికంటె నక్రో, ధనుఁడ కరం బధికుఁ డండ్రు * తత్త్వవిధిజ్ఞుల్. ౧

క॥ అలిగిన నలుగక యొగ్గులు, పలికిన మఱి విననియట్లు * ప్రతివచనంబుల్
వలుకక యన్నమువడి యెదఁ, దలఁపక యున్నతఁడు చూవె * తత్త్వజ్ఞుఁ డిలన్. ౨

క॥ క్షమ లేనితపసితపమును, బ్రమత్తుసంపదయు ధర్మ * బాహ్యప్రభురా
జ్యము భిన్నకుంభమునఁదో, యములట్టుల యధ్రువంబు * లగు నివి యెల్లన్. ౩

క॥ అలయక నిమిత్తజం బగు, నలుకను క్షమియించి శాంతుఁ * డగుపురుషుం డి
మ్ముల రక్షింపఁగ నోపును, పొలుపుగ ధర్మార్థకామ * ములు సమములుగాన్. ౪

ఆ॥ క్షమయ తాల్చి యుండఁ * జన దెల్లప్రొద్దుఁ దే, జంబ తాల్చి యుండఁ * జనదు పతికి
సంతతక్షమ యందు * సంతతతేజ మందు, నగుట దోష మందు * రనఘమతులు. ౫

క॥ క్షమ గలవానికిఁ బృథ్వీ, సమునకు నిత్యంబు విజయ * సంసిద్ధియగున్
క్షమి యైనవానిభుజవి, క్రమమును గడుఁ బెలయు సర్వ * కార్యక్షమమై. ౬

మ॥ అనయంబున్ శమవంతుఁడై వినుతశి * ష్టాచారమార్గంబులన్
జనుపుణ్యాత్ముఁడు దుర్గతుల్ గడచి ప్ర * జ్ఞాహర్మ్యసంరూఢుఁ డై
కనుచుండుం బటుమోహపంకజలమ * గ్నం బైనలోకంబు వీఁ
క నధోభాగమునందు డిందికడు దుః * ఖం బొందఁగా నవ్వుచున్. ౭

ఆ॥ ఎల్లభువనములను * నేలుట కైనను, నిట్టికూరకర్మ * మెట్లు సేయ
వచ్చుఁ గడఁగి యెదిరి * వా రేమి సేసిన, మాఱు సేయ వాఁడు * మనసు రాదు. ౮

క॥ క్షమియించువారిఁ గని చా, లమి పెట్టుదు రైనను దలంప నసూన
క్షమయు కడు మెఱయుఁ దోడవు, త్తమరూపము గోరువారు * దాల్తురు దానిన్,

క॥ తగువార లాటలు దెగడుట, పొగడుట యగుపలుకుపొంతఁ * బోవరు హితకా
ర్యగతులు సెప్పఁగఁ దెగడుఁగఁ, బొగడగు నెదు రోర్వవలయు * బుద్ధిఁ గలిగినన్,

క॥ తన మేలుఁ గీడుఁ దా మదిఁ, గనుచు హితులు సెప్పుబుద్ధి * గైకొని శుభముం
గానక యని నడుపఁ బతికి వ, చ్చును పశ్చాత్తాప మెట్టి * చోట నరేంద్రా. ౧౧

తే॥ కామభోగముల్ సేలవఁ * గాదు వాని, విడిచి చూడుము పొందెడు * విపులసుఖము
కాయ లాఁకలు నీళ్లును * గాలి యనుభ, వించి యున్నమునీంద్రులు * వెలసి రెల్ల.

క॥ దాంతియుఁ బ్రియవాదిత్వము, శాంతియు శీలంబుఁ గలుగు * జగతీశుఁడె శ్రీ
మంతుండు యశస్వియు నై, యంతయు సౌఖ్యంబు నొందు * నిభపురనాథా. ౧౩

ఆ॥ ఒకటికి గోర్కి ధాని * కిల్లంబు గడవంగ, నాకు బడమి లేమి * సంధరించె
నేకి దానిక దృప్తి * నూలుట దక్కిత, నకి మగవ నీకి * ధర్మధికము. ౧౪

క॥ హర్షంబును మాన బుణ, మస్నిము నపరాధమును స * మద భావము సు
త్కర్షాపకర్ష దీలతలు, నార్షపమాచారమున ని * రస్తగుణంబుల్. ౧౫

క॥ ఒరు లేమేని నొనర్చిన, నరవర యప్రియము దనమ * నంబున కగుం దా
నొరులకు నవి సేయ కునికి, పరాయణ ము పరమధర్మ * పదముల కెల్లన్. ౧౬

క॥ తాలిమి లేనిజనంబులు, కేల లెఱుంగక యట్టివాని * మీఁదను బాధ్యం
బౌ నస్యం బిది యని దో, షాలోచన మాచరింతు * రది మతి యగునే. ౧౭

క॥ వేదములుం దదంగములుం స, మాదరమునం జదివినను సు * యజమానత్వా
పాదకుం డైనను బాపిష్ఠుఁ, డాదట దక్కానె ప్రశాంతిఁ * దక్కఁ గుమారా.

ఆ॥ మార్దవమున మృదువు * మర్దింపఁగా వచ్చు, మార్దవమునఁ బరవి * మర్దనంబుఁ
జెల్లు మార్దవమునఁ * జెల్లనియది లేదు, గాన మృదువ తలఁప * ఖరము సువ్వె.

క॥ విను శాంతు లైనవిప్రులు మనుజేంద్రులు గృహమునంద * మహితవ్రతసం
జనితపరిజ్ఞానవిరం, జము లై పడయుదురు నూవె * శాశ్వతపదమున్. ౨౦

క॥ సత్తోషామృత సుఖిత, స్వాంతుం డగునేని సట్టి * వాఁడు గృహంబుం
గాంతారదేశము ను నో, క్కంతేఁగ నిశ్చింతవృత్తి * నక్షోభ్యుఁ డగున్. ౨౧

క॥ విను కుసుమంబుల వాసిం, చిన నొప్పనికంపు విడిచి * చెందను సౌర
భ్యనిరూఢిం దిల లట్టుల, యనఘా సుకృతముల జీవుఁడకలంకుఁ డగున్. ౨౨

క॥ విను సర్వభూతములయం, దును మార్దవయుక్తుఁ డైన * ధరవాగ్వృత్తిం
బరుషడఁగవలయు వార్జవ, మమానముగ దేవపితృస * మర్చకుఁ డగుచున్. ౨౩

క॥ జనములు దను నవమానిం, చిన నిందించినను మాఱు * సేయక సైరిం
చిన శాంతాత్ముఁడు నాఘల, ముము చేసినయట్టి సుకృత * ముల నాఁచికొనున్. ౨౪

క॥ కీడాచిన మేలాడుచుఁ, దాడన మొనరించిరేని * దరహాసముతో
నీడంబోదును గోరిక్, త్రిపద వోరయ దెప్పుడును మ * దీయహృదయమున్.

క॥ పలుకు వడిన్నతనిఁ బాపం, బులు విడుచుం బలికినతనిఁ * బొందును బాపం
బుల్లఁ గొనక్షాపముఁ దన్ను, నొలయింపఁగ నేల నింద * యుడిగిన గాదే. ౨౬

తే॥ బ్రహ్మవధ్యాదులకుఁ గాని పాప మరయ బరము నదృష్టి, ధనసముఖాధి దు నుడుగుటకు మనుజనాథ
యాతయాత్ర స్నానించుచడ యాత్రాపతితము తము మఁగల్గిన త్రివిధము.

వ॥ ఫలము లెఱింగియును దొడిమం * దొరయుట చేసిన కాని గెంచ. పోక
తలి తలనెక్కి కోరసము * కార్యము నట్టుల నిర్వహించ బు
ద్ధులు గలిగి తత నిశ్చలతం * దోయమ్మతవిభ్రాంత్రి చిత్రరు
పులుగా యుతంగ మందుశమ * పుణ్యులు పిరాచె యహింసాత్మకుల్, ౨౯

ఆ॥ మానవి యుని యుతి * మహితతపోధన్య వంతు లైనయట్టి * వారు శాంతి
దాంతినిస్పృహాతలు * దలకొన సుసమాహి, తాత్ము లై వసింతు * తపము సాధ్వి.

చ॥ పరమతపంబు గాఢతరి * పాకము నొందినం జిష్ణుతాత్మకా
త్పరమునం జిక్కి భూతగణ * జాలతమత్సరము నె వివేకితా
పంణతిం బాపి చూచి యన * పాయసుఖస్థితి నూంది పొల్లలం
బొరయక తోంచు హింస యను * బుద్ధివిమూఢతం గాక బోధమే, ౩౦

ఆ॥ వినుము దీర్ఘవైర * వృత్తియుం గ్రోధవిం, తనము లేక వాక్కు * మనముచొక్క
చంద మగుట సకల * జనముల కనుబద్ధ, సంపదాప్తిపరమ * సాధనంబు. ౩౧

క॥ ధనములు బంధులు భోగము, లనియెడు స్థిరము లెల్ల * నాత్మ కెరవు సే
సిన శాంతి యలవడును మన, మున శాంతిశ్రీసమృద్ధి * మోక్షము నిచ్చున్. ౩౨

క॥ మనమును వాక్కును గాయం, బు నియంత్రితములుగం జేసి * పొందుదు రధవం
బున నై క్రుచ్చులు దానిం, గనుంగొనంగా వలదె మోక్ష * కాంక్షికి వశ్యా ౩౩

—(⁂)—

(14) భూతదయ

ఆ॥ సర్వభూతదయయు * సత్యవాక్యమునవు, నుత్తమంబు ధర్మ * మెంచ జూడంగ
నొరుల నొప్పి కొడ * కుపతాప మొనరింపు, నదియ కడు నధర్మ * మనిరి మునులు

తే॥ ఎఱుకంగలండేని మతిశక్తం * జేసి గ్రూరు, లన్యులకుహింసగావించు * నట్టి దాని
బూని వారింపకున్న య * ప్పురుషుండేగు, హింస సేసినవారల * యొప్పుగతికి ౨

క॥ పరివడి యహింస వ్రతముగం, గొని వనమున నున్న మునుల * [illegible] హిం
[illegible] కనుపీడన మదియు హింస * గాదొకో [illegible] ౩

తే॥ శరణు సొచ్చిన రక్షింపం * జాలియుండి, కడపిపుచ్చినవార్ధ్వలో * [illegible]
బుఖ్యాకర్మంబు ఫలతం * బొందు నన్నెడ, [illegible] ౪

క॥ సత్యంబు నహింసయు నను, వత్యుత్తమధర్మయుగళ * మందు నహింసకా
సత్యము గాచుట ధర్మ మ, సత్యమున నహింసగానం * జెను నండ్రు బుధుల్

ఆ॥ జంతుపదము లెల్ల * దంతిపదంబులో, నడఁగు క్రియ నహింస * యందు సకల
ధర్మములు నడంగుఁ * గర్మసంత్యాగికి, నైన భూతదయ స * మస్తగుణము. ౬

ఆ॥ దంతియడుగులోనఁ * దక్కిన జంతుచ, యంబునడుగు లెల్ల * నడఁగి యుండు
నట్ల ధర్మకోటు * లన్నియు లోనగు, నిద్ధగుణ యహింస * కింత నిజము. ౭

క॥ తను దమలినవాని దమల, నని మాంసము దెలఁగు సెప్పు * నాగమ ముల గా
వునఁ దద్భక్షణ ముడిగిన, ఘనుఁడు తపంబునకుఁ జాలు * నది యొక్కండున్. ౮

క॥ జనవర మాంసము చవిఁ గడ, చినచవు లరయంగ లేమిఁ * జేసి చని యొటిం
గినవాఁ డది యుడిగిన నా, తని దేవసమానుఁ డండ్రు * ధర్మవిధిజ్ఞుల్. ౯

సీ॥ క్రూరను దానుం గలదె * మాంసము ప్రాణులమేనఁ గాక య
మేధ్యముల నొంచునప్పుడమ * మేనులు సోకినమాత్ర నెట్లగున్
దాన్నిఁ దలంపఁగా వలెగ * తా నది మానిన హింస లన్నియున్
మానెడు నటంచు సత్తముఁడు * మాంసము మాను దయార్ద్రచిత్తుఁడై. ౧౦

ఆ॥ మాంస మానటనికి * మనుజేశ ప్రాణిద, ధాభిరతి దొలంగు * టగుటఁ జేసి
యట్టివాని కభయ * మఖిలభూతంబుల, వలన నెపుడు నొందుఁ * గలిమి నిజము.

క॥ దానము ధర్మము దపమి, జ్యానిష్ఠ యనంగఁ గల్గు * సత్క్రియ లెల్లన్
మానవనాథ యహింసా, నూనాకృతు లండ్రు శ్రుతుల * నూనిన పెద్దల్. ౧౨

క॥ తపముల దానంబుల బ్ర, హ్మపురినివాసంబు దప్ప * దన రాదు జనా
ధిప మాంసము దమలిపు, ణ్యపురుషునకు సులభ మండ్రు * రానెల వార్యుల్. ౧౩

తే॥ మాంస మానినదోషంబు * మహితదాన, విధులఁ బాయు దివిజపితృ * విధివిశిష్ట
మైనకాంబడిగీడొలయదు * యజ్ఞములకుఁ, బశువిధానంబు వేదంబు * పసుపు గాన.

తే॥ అన్ని యాచారములలోన * నెక్కుడండ్రు, సకలభూతములందును * సదయుఁ డగుట
యాతిథులట్లు గావున * నఖిలవర్ణ, ములకు దయకల్మి పెద్దయౌ * వలయు గుణము.

తే॥ మాంసభక్షణదోషంబు * మానుదాన, మహిమ ననుటయు మాంసంబు * మతిభుజింప
కున్న నాపెధర్మము తెవ్వ * యనుదలంప, దయకు సదృశంబులే పురు * ధరణినాథ.

తే॥ ఆత్మసదృశత ప్రాణభ * యంబునందు, ప్రాణులకునెల్లఁ గనిమాంస * భక్షణంబు
మానుదయసార్ద్రమానసుం * డైన పురుషుఁ, డాతనికి బ్రహ్మలోకాదు * లాటపట్టు.

ఆ॥ దానములు దపంబు * ధర్మంబు యజ్ఞంబు, శౌచమం తతంత్ర * సత్యములు మ
యుభయ లహింసరూప * ములు గాఁగఁ జెప్పుట, నెల్లకల్మి సుమ్ము * హింసకలిమి.

క॥ విను పశుయజ్ఞము హింసన, ననంతఫలదంబుగా ద * హింసాకృతిసహితం
బనఘా యాజ్ఞనవమయం, బనుయాగం బిచ్చు నవ్య * యానందంబున్. ౧౯

(15) సత్యము.

క॥ మనమునకుఁ బ్రియంబును హిత, మును బథ్యముఁ దథ్యమును న * మోఘము మధురం
బును బరిమితమును నగుపలు, కొనరఁగఁ బలుకునది ధర్మ * యుతముగ సభలన్.

వ॥ నుతజలపూరితంబు లగు * నూతులు నూటికంటె నూనృత
వ్రత యొకబావి మేలు మఱి * బావులు నూటికంటె నొక్కస
త్క్రతు వది మేలు తత్క్రతుశ * తంబునకంటె సుతుండు మేలు త
త్సుతశతకంబుకంటె నొక * సూనృతవాక్యము మేలు సూడఁగన్. ౨

క॥ వెలయంగ నశ్వమేధం, బులు వేయును నొక్కసత్య * మును నిరుగడలం
దుల నిడితూఁపఁగ సత్యము, వలనన ములు నూపు గౌర * వంబున పేర్మిన్. 3

తే॥ సర్వతీర్థాభిగమనంబు * సర్వవేద, సమధిగమము సత్యంబుతో * సరియుఁగావు
యొఱుఁగు మెల్లధర్మ బుల * కెంగఁ జెద్ద, యండ్రు సత్యంబు ధర్మజ్ఞు * లైనమునులు.

క॥ ధీరమతియు క్తిఁజేసి వి, చారింపఁగ నిక్కవంబు * సర్వజనస్వ
ర్గారోహణసోపానం, బారఁగ ధర్మంబ చూవె * యతిరమ్య మగున్. ౫

క॥ నడవడి యను మున్నిటిం, గడవం బెట్టంగ నోడ * కరణిం దగి తా
నోడఁగూడు వనిన సత్యము, గడదినగుణ మింక నొండు * గలదే యరయన్. ౬

క॥ శుద్ధిపఠనమునకు న్నర్థ, ప్రతిబోధంబునకు వరుస * ఫలములు సౌఖ్య
స్థితియును సుగతియు సత్య, వ్రతమునకు ఫలంబు ముక్తి * వసుధాధీశా. ౭

తే॥ వాజిమేధముల్ వే యొక్క * వలనఁ బెట్టి, యలఘుసత్యంబు దక్కటి * వలనియందు
నిల్పి తులఁ దూఁపఁగా సత్య * నిష్ఠలోని, యర్ధమున కెత్తువచ్చెన * య్యధ్వరములు.

క॥ శ్రుతి యనఁ దప మనఁగఁ బ్రజా, పతి యన సత్యంబునకు న * పరనామంబుల్
వ్రతులార సత్య మన న, ప్రతతమహిమ మైన పదము * వేద్యము సుండీ ౯

క॥ కావునఁ గామక్రోధస, మావేశము లెడల విడిచి * యనవరతంబున్
సేవింతురు సత్యము దృఢ, భావాకలనమున యోగ * పరినిష్ఠాత్ముల్ ౧౦

క॥ సమతయు దమముఁ దితిక్షయు, నమత్సరము హ్రీయు ధృతియు * ననసూయార్య
త్వములు నహింసాదాన, క్షమాత్యజన మానృతములు * సత్యముమూర్తుల్. ౧౧

చ॥ కుదురు సమస్తధర్మముల * కున్ విను సత్యము యోగమోక్షస
త్పదములు సత్యకార్యములు * పాప మసత్యముకంటె నొండు లే
దు దలఁప నశ్వమేధములు * దొమ్మిదినూఱులు వెండి నూఱు సై
యొపవిన నీడు గావు భర * తోత్తమ సత్యముతోడ నారయన్ ౧౨

క॥ సత్యమె ధర్మము దపమును, సత్యమ ప్రజలకు సృజించు * సత్యమ లోక
స్థితికాధారముఁ జేయును, సత్యం బనృతంబుచేత * సంపీడిత మగున్. ౧౩

క॥ సత్యము తపమును యజ్ఞము, సత్యము వేదంబు దాంతి * శాంతియు నగుటన్
సత్యము దొలఁగుట నిర్మల, నిత్యానుష్ఠానములును * నిష్ఫలము లగున్ ౧౪

క॥ నగవఁగ సాంగోపాంగము, లగు నాలుగు వేదములను * నధ్యయనము సా
ల్పగ నొక సత్యముతోడన, యగుచే నెవ్వియును బోల * వంటసత్యంబున్ ౧౫

ఆ॥ అధ్వరంబుకంటె * నధికంబు దపము ద, పంబకంటె మేని * ప్రన్నదనము
విపులకీర్తి గాదె * హింసయు సత్యవా, క్యంబు దమముదయయుఁ * గానిపురయ

---

(16) సత్యసంధత (ఆడినమాట దప్పకుండుట)

ఆ॥ వాగ్గుణంబు ఒగము * వర్తిల్లుచున్నది, యదియు లేనినాఁడ * యఖిలజనులు
నంధకారమగ్న * లగుదురు గావున, వార్త నిర్వహింప * వలయుఁ బలికి ౧

తే॥ ప్రియము పలికెదు వరిన * పెట్టమెత్తు, రప్రియంబున బథ్యంబు * నైనపలుకుఁ
దగిలి విన నొల్ల రటు గాన * దానిఁ బ్రీతిఁ, బలుక రెవ్వరు సత్త్మ * ప్రతిభులయ్యు

తే॥ మొదల నప్రియ మయ్యును * దుదిఁ గిరంబు
పథ్య మగుపలుకు ప్రియములందు * బలిమి నైనఁ
బలుకవలయు మోమోడక * యొలసి యట్టి
వాఁడు దగుసహాయుండు భూ * వల్లభునకు ౩

---

(17) చెలిమి

చ॥ ధనపతితో దరిద్రునకుఁ * దత్త్వవిదుం డగువానితోడ మూ
ర్ఖునకుఁ బ్రశాంతుతోడఁ గడుఁ * గ్రూరునకున్ రణశూరుతోడ భీ
రునకు వరాంగితోడ నవ * రూపికి సజ్జనుతోడఁ గష్టదు
ర్జనునకు నెవ్విధంబునను * సఖ్యము దా నొడఁగూడ నేర్చునే ౧

క॥ సమశీల చరిత్రయుతులకు, సమధనవంతులకు సమను * చారిత్రులకుం
దమలో సఖ్యముకు వివా, హము నగుఁగా కగునె రెండు * నసమానులకున్ ౨

క॥ పరహితఫలకంతులు సు, స్థిరమూలాన్వితు లపార * ధీయుతులు పర
స్పరసంశ్రయమున జీవిం, తురు మనుజులు వనములోని * ద్రుమములపోలెన్. ౩

క॥ మతిమంతు లైనవారికి, హితులగు వెరవుగలవార * లెవ్వేగింపురు దు
స్థితి గాకుండఁగఁ గార్యము, గతి యెంతయు నొత్తి కొడవి * కడవఁబలికినన్

తే॥ పాపకర్మంబు లెల్లను * బాయఁబెట్టి, పుణ్యకృత్యంబులగు వానిఁ * బురికొల్పి
నట్లు శుద్ధమనస్కుఁడై * యాచరించు, వాఁడు సజ్జనసంగతి * వలయు నెపుడు.

క॥ సత్యక్షమాదమంబులు, నిత్యపదంబునకు నెక్కు * నిచ్చెన లవి సం
గత్యనుగతములు సత్వాం, గత్యం బటు గాన ముఖ్య * కార్యము గుండీ. ౭

క॥ మిత్రుం డైహికములు నా, ముత్రికములు నైనభద్ర * ములు దలకొలుపున్
మిత్రధనంబులలోనను, మిత్రుఁడ యొక్క డనుమాట * మెత్తురు ప్రాజ్ఞుల్. ౮

క॥ ఉత్తమకులజుఁడు గుణుఁడా, యుత్తముఁడు సుస్నేహమతియు * నగు మిత్రునకుం
జిత్త మెలర్పు తెఱంగున, బొత్తున మనవలయు శుభము * బొందవలసినన్.

తే॥ తనకు మేలొనరించునా * తఁడు మిత్రుఁ, డతఁడునసపంగ నెల్ల కా * ర్యములుశుభము
నొందు నేమిట నేమఱ * కునికితోడ, నృపుఁడు మిత్రునిఁ గార్యముల్ * నిలుపవలయు.

క॥ రాజునకుఁ బ్రజ శరీరము, రాజు ప్రజకు నాత్మ గాన * రాజుం బ్రజయున్
రాజోత్తమ యన్యోన్యాశ్రయి, రాజిల్లి యుండవలయు * రక్షార్చనలన్. ౧౦

తే॥ సఖుఁడు సంబంధి శిష్యుండు * సవ్యసాచి, నాకు నతనికి నై యేను * నరవరేణ్య
మూర్ధమై నిత్తుఁ గండలు * గోసియైన, నరయ నాతండు నాయెడ * నట్టివాఁడ.

(18) దానము — (Gift)

క॥ ఇచ్చునది ధనము పాత్రునఁ, కచ్చుగ నొరు వేఁడ కుండు * నది యభిముఖులై
వచ్చినయాశార్థుల వృథ, వుచ్చక చేయునది సర్వ * ధర్మతపశ్రీన్. ౧

క॥ ఆపద యయినను ధర్మము, బ్రాపుగ రక్షింపవలయుఁ * బరమార్థము ధ
ర్మోపాయము ధార్మికులకు, నాపద జన్మాంతరమున * కనుగత మగుటన్. ౨

క॥ కృత మెఱుఁగుట పుణ్యము స, న్మతి దానికి సమము సేత * మధ్యము మతికృ
త్కృతమున కగ్గలముగ స, త్కృతి సేయుట యుత్తమంబు * కృతబుద్ధులకున్.

క॥ శరణం బని వచ్చిన భీ, కరశత్రునినయినఁ బ్రీతిఁ * గావఁగ వలయుం
గరుణాపరుల తెఱం గిది, యిరవుగ సరిగావు దీని * కేధర్మంబుల్. ౪

తే॥ ఇందుఁ జేసినపుణ్యంబు * లందుఁ గుడుచు, మీఁదిజన్మంబునకు నది * మేలు సేయుఁ
గానఁ దనశక్తితోఁ గూడ * దానధర్మ, పరోపకారంబులు * సేయవలయు.

శా॥ అన్యాయార్జిత మైనవిత్తమునఁ జే * యం బూనుదానంబు మా
ర్గన్యాయం బది దాఁనజేసి ఫలసా * కం బేమియున్ లేదు యా

క్త న్యాయార్జిత మించుకంత యయినం * గాలంబు దేశంబు ప
త్త్రాన్యం బై తగఁ బాత్రయోగమున సా * ధ్యంబై ఫలించుం దుదిన్. ౬

క॥ ధర్మాత్ములు దమసలిపెడు, ధర్మక్రియఁ దప్పరెట్టి * దశలందును సో
పార్జ్యులఁ దాపముఁ బుట్టవు, ధార్మికహృదయములఁ బ్రథమ * ధర్మాధ్యక్షా.

తే॥ చెల్లి యుండియు సైరణ * సేయునతఁడుఁ, జేవవడి యును నర్థికిఁ * బ్రియములాడఁ
దనకుఁ గలభంగి నిచ్చునతండుఁ బుణ్య, పురుషులనిచెప్పి రార్యులు * గురువరేణ్య.

ఆ॥ పాడి దప్పకుండఁ * బడయుసొమ్ములకు న, పాత్రములకు నీగి * పాత్రములకుఁ
బెట్ట కునికి యనఁగ * నెట్టన రెండు వి, ధములఁగీడు దొడరు * ధరణినాథ. ౯

క॥ శిల చేవఁద్రిను దెప్పగ, జలనిధిఁ గడవ దొరకొనిన * చాడ్పునఁ బాత్రం
బులు గానియెడల దానం, బులఁ బాపము నిస్తరింప * బుద్ధిఁ దలఁచినన్. ౧౦

ఆ॥ పునకఁ గుక్కతిత్తిఁ * బోసినపాలు నీ, శృధికనిందఁ బొరయు * నట్లు దుష్ట
మై యపాత్రవిషయ * మగునీగి వ్యర్థవోవు, నిచ్చుకోటఁ బాత్ర * మెఱుఁగవలయు.

తే॥ పండునకు బిడ్డ నిచ్చిన * చంద మొందు, బూదిలో నేయి వేల్చిన * పోల్కి నోటి
కడవలో నీళ్ళు వట్టిన * కరణి యగు న, పాత్రజనులకుఁ బెట్టుట * పౌరవేంద్ర.

క॥ వినుమలసుండును గర్వియు, ననర్థభాషియును మత్స * రాలీఢుఁడుఁ గ్రో
ధనుఁడును గా వలవదు శ, క్త్యనురూపతఁ జేయవలయు * నాతిథ్యంబుల్. ౧౩

తే॥ రూపగుణశీలముల నను * రూపుఁడైన, వరున కీక కన్నియఁ దన * వలసినట్ల
తగనివానికి నిచ్చుట * ధర్మదేవ, తాతనూభవ బ్రహ్మహ * త్యాసమంబు. ౧౪

క॥ వినుతాచారుం డగు వి, ప్రునకు సభక్తికముగాఁగ * భోజన మిడినన్
విను దేవపితృసమూహము, లనూనపరితృప్తిఁ బొందు * నతులచరిత్రా. ౧౫

తే॥ చేయు టెంతయు మేలైనఁ * జేసి పిదప, వగచినట్టి దానము దనుఁ * బొగడికొన్న
దానవిధినిష్ఫలంబులు * గాన రెండు, నుడుగు దాత మహాఫల * మొందఁగాంచు.

తే॥ విద్య యిచ్చుట సత్పాత్ర * విషయమైన, నవ్యయానందపదముఁ జే * యంగఁజాలుఁ
దగఁగ దక్షిణయిచ్చి పే * దలకువిద్య, యానియోగించుటయుఁ దత్పఁ * మానకృతియ.

చ॥ తెవులులు గొన్నవారి కవి * దీఱుట కౌషధ మీగి దుర్గతుల్
దవులుజనాళిఁ బ్రోచు సుప * థంబుగఁ దైర్థికకోటిఁ దప్పు బాం
ధవరహితత్వదీనశవ * దాహము దుఃఖితు లైనవారిఁ దే
ర్పవెరవు నోర్పుఁ గల్మియును * బ్రస్తుతికెక్కిన మేటిధర్మముల్.

క॥ ధనము సవరించినఁ బ్రియో, జన మేమియుపాత్రములకుఁ * జల్లిచెఱచునే
ని నరేంద్రముఖ్య వ్యయములు, నీను రత్నయ సిరికిఁ బాత్ర * విషయము లైనన్.

ఆ॥ అర్థసిద్ధికంటె * నరయ నొక్కఁడు ధర్మ, సిద్ధిదాన సకల * సిద్ధులును బ్ర
శస్తభంగిఁ జేరు * శాశ్వతకీర్తియు, సంభవించుఁ గలుగు * సద్గతియును. ౨౦

తే॥ ఈగియును బ్రియవచనసం*యోగమునన, కాని జనులకు సంతోష * కారిగాదు
పుచ్చికొనునప్పుడు పల్కులఁ*పొందు కలిమి, యెదిరిమదిఁ గందనీ దింత*యొఱుఁగు మధిప.

క॥ నిజదారపరులు సంతత, యజనరతులుఁ గామరోష * హంతలు నగుప
ద్ద్విజుల నరసి ధన మిచ్చుట, త్రిజగత్పూజ్య మగు నంద్ర * ధీరవినారా. ౨౨

చ॥ అడిగిన నిచ్చుకంటె నను * యాచకుఁ గాఁగ నెఱింగి యిచ్చుటె
క్కుడుఫల మిచ్చు దానః ధ * కోవిద వేఁడుట చావు వేఁడఁగాఁ
బడు టది పెద్దచావు దగు * ప్రార్థన పూర్వము సేయునాతఁ డా
యడిగినవానిఁ దన్నును వ * యారతిఁ గావఁగఁజాలవాఁ డగున్. ౨౩

ఆ॥ అన్నదానసదృశ*మగు దాన మెందు నె, న్నఁడును లేదు గావు*నను విధేయ
మన్నదాన మధిక *యత్నపూతంబుగాఁ, బూని దానిచేఁత * పుణ్యతమము. ౨౪

క॥ కులమును విద్యయు వృత్తము, నలఘుమతీ యన్న మిడుట * కై యడుగంగా
వలవదు విప్రుని నాదర, మలరంగా నిడుట లెస్స * యడిగినమాత్రన్. ౨౫

తే॥ అజుఁడు గల్పాదియం దన్న*మమృత మనియె, నన్నహాని జలాధిప* సైనదుర్బ
లాత్ముఁగాఁ జేయుఁ గావున*నన్నభుక్తి, సకలధాతువృద్ధికినయి*జనము గోరు.

ఆ॥ అన్న మిడిన మణిమ*యావాసశయ్యాస, నములు నమృతభోజ*నంబు హృద్య
మాల్య లేపనములు*మహనీయమహిళాను, భవముఁ జిరత నొందు*దివమునందు.

తే॥ అఁక లేక యెవ్వానిజ * లాశయమున, మండువేసవియందును * మనుజకోటి
యవభృథస్నానపానంబు*లాచరించు, నతఁడు వొందఁడు విషమదు*ర్గాదిగతులు.

క॥ భక్తియు వినయము శ్రద్ధా, యుక్తియు నం దాల్మితోడి * యొప్పును గరుణా
సక్తియు నతిథులయెడ నను, రక్తియు నీయంద సుస్థి * రత్వముఁ బొందన్. ౨౯

చ॥ వినుము ప్రభూతదానములు * విశ్రుతయజ్ఞములున్ సధర్మతా
వినుతికి నెక్కఁజాలవు వి * వేకనిధీ పరిశుద్ధిశోభితా
ర్జనముఁ దెచ్చికొన్నది వ * రం బగుఁ బాత్రము నర్హకాలముం
గని లఘువస్తువేని నొసఁ * గం గను టుజ్జ్వలధర్మమారయన్. ౩౦

(19) ఐకమత్యము.

తే॥ బలము గలవానిఁ బలువురు * బలవిహీను, లొక్కటైకూడి నిర్జింతు * రుత్సహించి
మధువుఁ గొన నుత్సహించిన * మనుజుఁ బట్టి, కుట్టి నిర్జించు మధుకర * కులము నట్లు

క॥ రథి కొక్కరుఁడైన సా, రథి తదరిం గావలయును * రథియును దక్షా
రథిఁ గావలయు రథిసా, రథులు పరస్పరశరీర * రక్షకు లగుటన్. ౨

క॥ అలఘుబల ప్రకాండా, త్తుల తైనను బలము లేక * దోర్గర్వము పై
గెలువఁగ వశమె సహాయత, కలిమి ననంతంబు లగుప * గరసైన్యములన్. ౩

క॥ అలమికొని యుండు తలపో, పులఁ బాప్రిపుల నెలమిఁ గలిగి * బొంది బహుజ్ఞా
తులు నెమ్మిఁ గూడి తామర, కొలనికి ప్రియుఁ సిరికిఁ బట్టుగుదు రుజ్జ్వలులై ౪

చ॥ కరితురగాదిఘట్టనయు * గాలియు నోంపఁ జెడయొంటి యున్నయ
త్తరువు అనేక భూరుహావి * తానము గుంపయి యున్న బాధలం
బొరయుని యన్నదమ్ములును * బొందిన వైరి కసాధ్యు లట్లు గా
కర వయి నిల్చినం గెలని * కెల్లిద మై పడిపోదు రంతియున్. ౫

క॥ జ్ఞాతులు దమలోఁ బొందినఁ, జేతోమోదమున జెలఁగి * చెలు వొందుదు ర
న్నాతిం బాసిన విగతవి, భూతిం గడకొందువులట్ల * పొగయుదు రనిశా. ౬

తే॥ అన్నదమ్ములమై యుండి * యకటమనకు, నోరుఁ దలయెత్తి చూడనొం * డొరులతోడ
బెనఁగ నేటికి నీ సేల * పెద్దవారి, బుద్ధి విని పంచి కుడుచుట * పోలదొక్కొ.

(20) శీలము —(Conduct)

తే॥ వృత్తవంతుండు చెండియు * వివిధగతుల, విత్తవంతుండుగా నేర్చు * వృత్తహీనుఁ
డైనవాఁడు విహీనుండ * యండ్రు గాన, విత్తగతకుఁ గడు మేలు * వృత్తరక్ష.

తే॥ సత్కులంబునఁ బుట్టుట * సకలవేద, ములుఁ బురాణంబులును శాస్త్ర * ములు మజదువు
టయును సద్గతిఁ జేయఁ జా * ధములు గావు, శీలసామగ్రి లేనిదు * శ్చేష్టితునకు.

ఆ॥ పలుచదువులు సదివి * పండితమాని యై, తనదు విద్య నొరుల * కునయశంబుఁ
దూలఁద్రచ్చునట్టి * దుష్టాత్మకుని బ్రహ్మ, హత్య నొందు సంది * యంబు లేదు. ౩

క॥ ఓఁపని మనోవాక్కాయ, ములఁ దోషాభావ మఖిల * భూతములందుం
గలిమిఁ గను శీల మదియే, లాలయించుము దాన నుల్ల * ముప్పము పుత్రా. ౪

క॥ పరహితము సిగ్గుపాటును, బొరయక యుండంగ నడచి * బోధించుటయున్
నరపతి మదయులు నొక్కటిదం, దరికీయు శీలమున కంగ * సంపద దక్షా. ౫

క॥ ఏనరుఁడు మానసము ధృతి, నూన నుఃశవృత్తి నుందు * మదిలగ్నశకరా-
క్రినను నెయ్యదిమేనిమా, వానికి దుర్లభము లేదు * వసుధాధిశా: ౬

క॥ బిగు వెడఁక నిలిచి పరుగ్, నగములు వేళసచయంబు * నక్రమంబై వె
ల్లగుమా వేగము గడపి యౌ, వగోమఁ బురాస్థితిన బ్రదుకు * సమతోరంగ్. ౭

(21) అ శ.

క॥ స్నేహార్ణవమగ్నుండయి, దేహి మహాదుఃఖముల న * ధృతిఁ బొందును దుః
ఖాహతుఁడు శోకతాపవి, మోహి యగుఙ్ స్నేహమూల * ములు రాగావల్.

క॥ అది సర్వదోషముల కా, స్పదమది దురిశ్రక్రియాను * బంధంబులకున్
మొదలు నిరంతరదుఃఖ, ప్రద మని మదిఁ దలఁచి తృష్ణ * బాయుదు సుమతుల్.

తే॥ జలములంగు మత్స్యంబులు * చదలఁబక్షు, లామిషం బెట్లు భక్షించు * నట్లుఁ దివిరి
యెల్లవారును జేరి య * నేకవిధుల, ననుదినంబును భక్షింతు * రర్థవంతు. ౩

క॥ అర్థమ యనర్థమూలం, బర్థమ మాయావిమోహ * నావహము నరుం
డర్థార్జనదుఃఖమున న, పార్థికృతజన్ముఁ డగుట * పరమార్థ మిలన్. ౪

క॥ హారివిషయాభిలాషము, గారణముగ నెంతయును * గలవారును దు
ర్వారవికారముఁ బొందెదు, వారు నిజేంద్రియము లవి య * వశ్యము లగుటన్.

చ॥ ధనములు సాలఁ గల్గి సత * తంబును నింద్రియవాంఛ సల్పుచున్
మనమున నెన్నఁడున్ సుకృత * మార్గముఁ బొంతను బోక లోభమో
హనిరతబుద్ధులై తిరుగు * నట్టిజనుల్ పరలోకసౌఖ్యముల్
గనుఁగొన నేర రిప్పటి సు * ఖంబుల మే లయి తోఁచు వారికిన్. ౬

క॥ పరధనహరణము దురితము పరికింపుము వరుసఁ జేతి * పాశంబుల ని
ష్ఠురముగఁ గట్టువడకు ని, ర్భరనరక కృశానుశిఖలఁ * బడకుము మీదన్. ౭

ఆ॥ విడుపు వలయు సకల * విషయవాంఛలయందు, విడుపుఁ బోలఁగు సుము * వెదకిచూడఁ
గాన శౌరి బుధులు * గలదె పరిత్యాగ, శీలనకు నసాధ్య * సిద్ధి యొండు. ౮

క॥ విను విషయజ్ఞానంబున, కనయంబును మనసు మూల * మది కామక్రో
ధనిరూఢ మగుచుఁ బురుషుని, ననిశము నెలయించు నింద్రి * యార్థంబులకున్.

క॥ మది సుఖముఁ గోరి దుఃఖం, బొదవం గలకార్యములకు * నుత్సాహము నే
యుడు గొప్పనితృష్ణం బడి, చదు వేమియు లేనియట్టి * జను లాతురులై. ౧౦

ఆ॥ జన్ను డెప్ప రంపుఁ * జోటైనచటి సున్నఁ, జూచి విఱుగఁబడుటక్ * జూడ కార్త్మఁ
దీపుఁ గోర యూలుకు * లిండి కాఁడును బోలె, నయితి వగచు టెంక * ననుచితంబు.

క॥ ధన మపహరించుటయు తన, కనితముఁ బనిగాఁగ బ్రదుకు * నకిలుబ్ధునకున్
ఒను శత్రుంలచేసాటన్, మును దన ప్రజచేతఁ జేటు * మూడు నరేంద్రా. ౧౨

క॥ స్రోతోవేగము పటుగతి, పీతబలుం దిగుచునట్ల * విషయము లీడ్చున్
జేతోబలిసంధృతయో, గాతిచయుఁడు గానివాని * నంచితచరితా. ౧౩

చ॥ వినుము జరామబంధమున * వెంట్రుకలుండయుఁ బండ్లు వీనులుం
గనుఁగవయున్ జవంబు రారయుఁ * గాని యొకప్పుడుఁ దృష్ణ జీర్ణ గా
దనయముఁ జేర్చి ప్రాణముల * నవ్వక పో దది రోగ మల్పబు
ద్ధి నరులు ద్రోవ లేరది మ * దిం జొరనీరు సుఖార్థులై బుధుల్. ౧౪

క॥ వినుము లోభము నజ్ఞానం, బును సదృశఫలప్రదములు * పుట్టును లోభం
బున నజ్ఞానము గావున, ననహానిక లోభ ముడుగు * సౌఖ్యము లొందన్.

క॥ తెలిసికొనఁ బడయు రొరులా, ర్యులు వోయెడి తెరువు లరసి * యును జదలం బ
క్షులు నీళ్ళలోన మీనం, బులు వోయెడుత్రోవ లెఱుఁగఁ * బోలునె యధిపా.

క॥ ప్రియములు నప్రియములును హృ, దయమునఁ జిక్కుపడఁ ద్రిప్పఁ * దత్తదనేక
క్రియలకుఁ జొచ్చునరుఁడు మెయి, వ్యయమగు వెఱుఁగండు చేసుజ * రాదివ్యథలన్.

---

(22) కామము, మోహము.

ఉ॥ ఇంతులగోష్ఠి నున్న యతఁ * డెంత వివేకము గల్గెనేని న
త్యంతమదాభిభూతుఁ డగు * ధర్మువు దప్పి ప్రియం బెఱుంగఁడే
నెంతవివేకి నయ్యును స * హింపక యింతులమెద్దఁ బల్కుటన్
వింతయె కామశక్తి యుడి * వింపఁగ శక్యమె యెట్టివారికిన్. ౧

క॥ ధనధాన్యపుత్రబాంధవ, జనలాభంబులును దలఁప * సరిగావు సుఖం
బునఁ దారు దనదుశత్రులు, ఘనతరదుఃఖముల నుండఁ * గని యలరుటకున్.

క॥ బలవంతుఁడు పై నెత్తిన, బలహీనుఁడు ధనము గోలు * పడినయతఁడు మ్రి
చ్చిల వేచువాఁడుఁ గాముఁ, కులచిత్తుఁడు నిద్ర లేక * కుందుదు రధిపా. 3

క॥ గురునిఁ గృతప్రజ్ఞుని ధ, ర్మరతు వయోవృద్ధు లోకమాన్యు * దయాళున్
మరలఁటిసీసుకు వంచనఁ, బురుషోత్తమ చంప బుద్ధి * పుట్టదు నాకున్. ౪

ఆ॥ మన్నఁ బొందుకొలది * మున్న వర్తిలి ధాత్రి, మేనిధూళి వలదు * మేను దొరలఁ
దీర్పఁ గాఁగ నెంచి * మాతృదేహుణము వెగ్గించి కన్నవారు * వించు ధరణ్యము. ౬

కం॥ బాలత్వంబున వనిచే, కాలోచిత రుచియు తరుచి * క్రైమవతియు మమం
త్రై లీల బాగుప్పికవిధి, కీలక నొండంగ దుర్వి * చేష్టలఁ దిరుగన్.

కం॥ యావనమున విషయపర, త్వావేశము దుఃఖకారి * యై యలరఁగ నా
నావిధ దుర్వ్యసనములకుఁ, దావల మై మెలఁగు నిండి * రవరిక్రియలన్. ౮

మత్తకోకిలము. వృద్ధుఁ డైనతఱి న్బలంబును * వీఁకయుం దఱుగంగ ము
ర్బుద్ధి వాటిల మిగ్గి యింద్రియ * ము ల్వికృత్తతఁ బొంద దో
షోద్ధతిన్ రుజ లుప్పతిల్లఁగ * నొందురా పగుపాశసం
బద్ధుఁ జేసి జముండు దివ్వఁగఁ * బాయు నబ్బవముం దుదిన్. ౯

ఆ॥ మాంసశోణితాస్థి * మయశరీరంబులఁ, దారఁగాఁగ నాత్మఁ * దలఁచునట్టి
కృపణజనుల వీరి * కీడ్కఁ గానఁగ లేక, చిక్కి చెనుదు రింత * నిక్కువంబు. ౧౦

కం॥ తేరు శరీరము దానికి, సారథి సత్త్వంబు తురగ * చయ మింద్రియముల్
దారుణతరబుద్ధి వ్యాపారంబులు దవరు జనుప * పగ్గము లధిపా. ౧౧

కం॥ వరవర యేర్పడ వినుమ, త్తురగంబులపటురయంబు * తో ననుచరతం
దిరుగుపురుషుండు సంసృతి, పయఁ డై భ్రమియించు నవశ * భావవ్యాప్తిన్. ౧౨

కం॥ యమునికధీనం బిది దుః, ఖములవ నేకములఁ జేయఁ * గా నొప్ప నృపో
త్తమ యీరథ మవియింతువు, విమలవిశోకాపథమున * విను మార్యజనుల్. ౧౩

సీ॥ బంధనంబులలో న్నల్లఁ * బరమబంధ, నంబు గామంబు దద్వర్జ * నమునవాత్మ,
యతిపటలంబు వాసిన * యమృతకిరణ, పూర్ణమండలమునుబోలెఁ * బొలుచు ననఘ. ౧౪

ఆ॥ ఆత్మశాంతగమను * అంతియు చుట్టంబు, లగ్నిఁ గలపి మరలు * నపుడు లైన
జ్ఞాతిజనము దీనిఁ * జప్పింప కందఱు యుండు మమతఁ జెనుదు * నజ్ఞఁ డనఘ. ౧౫

ఆ॥ పుత్రదారబంధు * మిత్రసత్తుఁడు రాంచెఁ, బత్తిన గజమువట్లు * యుసరు నొందు
భోగజాలపరుఁడు * బాగురాజాలసం, పతితమృగరుచుముల * భంగిఁ దలవ. ౧౬

కం॥ శోకత్రిమతృష్ణలకున్, నీకలిమియు మాల ముగుట * నీ కగపడువాఁ
డేక త్రవ్యము గావం, డోకామద విన్నఁ డొలఁగి * యుండెదవ సుఖ మై. ౧౭

కం॥ నీ బాపపుబాపు ధవముల, గావించెదఁ బో విచార * కత మడంపంగా
నీవకడు కామమా చెడ, నే వగపుఁ జేయ బెనుప * నే దైన్యంబున్. ౧౮

చ॥ మలభవము దుర్లభంబో యనీ * మాది నెఱుంగవు గన్న దానికై
వలయుదు కామమూ యిడుమ * లందఁగఁ జేయుదు నిందు లేమిటం
గలుగదు నీకు వీతెఱఁగ * గాధరి పాతకభూమి నీవు న
న్నాలమునఁ జేవకుండి నినుఁ * బుచ్చెద బచ్చెరపాపలోకముల్. ౧౯

తే॥ ధనము చేటుగ విడిచి నా * మనము నిన్ను, నీదవిడిచితి గామమ * యేమి కాంతి
జాంతినత్యతమాభూతి * దయులఁ జెంది, నాఁడ లోభాదులాందవు * గన్నునింక. ౨౦

తే॥ కాము ముఖ దివ్యసుఖములు * కాంక్ష దొలఁగు, మేలుమోదకాంక్షంబునఁ * బోలలేవు
గానఁ గామము విమలక్రతు * కరణిఁ జంపి, బ్రహ్మపురమున నుండెద * రాజలోకే. ౨౧

క॥ పరిహాసము భాషణమును, నిరీక్షణము లోను గాఁగ * నింద్యంబులు నుం
దరులరొదల దీని కేమున, చోరఁ పగ దలచిన మునను * సాత్త్వికమదయుల్. ౨౨

(23) కోపము

క॥ క్రోధము తపముం జెఱుచును, క్రోధము యణిమాదులైన * గుణములఁ బాపుం
గ్రోధము ధర్మక్రియలకు, బాధ యగుం గ్రోధి గాఁద * పర్వికిఁ జన్నే. ౧

తే॥ క్రోధమోహనామకులైన * ఘోరశత్రు, లిరువురెరిమించుచుందుర * రిపులనఱచి
నంతభంగమయ్యర్థ యంబు * దఁపమన్న, కలదియూరక బ్రాహ్మణ * గౌరవంబు.

తే॥ పాపముల కెల్ల నాయకుఁడు * పాతకములు, నువ్వె క్రోధలోభంబులు * నువ్విరాత్మ
వాని సంటిజయించిన * వాఁడు గాని, యొందఁబరమధార్మికుఁడని * యొప్పఁబడఁడు.

క॥ కామంబును క్రోధంబును, నేమంబున జయింప వలయు * నెల్లవిధములన్
ధీమహిత యుదియ సతత, క్షేమంకర మైనపథము * కృతబుద్ధులకున్. ౪

ఆ॥ పగయ కలిగెనేని * బాముండ్న యింటిలో, నున్న యట్లు కాక * యూఱడిల్లి
యుండు నెట్లు చిత్త * మొకమాటుఁ గావున, వలదు దధికదీర్ఘ * వైరవృత్తి. ౫

చ॥ పగ యడఁగిందు చెంతయును * ధం బని చెప్ప యడంగునే పగం
బగ పగఁ గొన్న మాత్రకునక * పల్కక యుండఁగ వచ్చునే కడుం
బగ మొదలంటు త్రెంపకను * దీర్పఁగ వచ్చునె క్రొయ్య మొండునే
మిగతిఁ దలంచినం బగకు * మేలిమి లేదు ధ్రువంబు గేశవా. ౬

క॥ కడవఁగ నొకండు పరుషము, వడిచిన ప్రాకారమునఁ బెట్టు * నడువవలయు నే
డెడు తెరు వాక్శరవృష్టుల, కడ నిలుచుం గాక మనసుఁ * గ్రొర్యం బెలా. ౭

చ॥ పిరికికి మెచ్చఁ డగుం బిలిచి * పెట్టెను మాధవి తెన్నుఁదూచు ద
క్కాయిక నహీనతం దమకు * నాపద లైనను గిట్టు నట్టు నే
మియును వన లేనిచో డెదిరి * మేనకి రైయి చను నీవు మాదిపా
బ్రియఁదవు గావు మాకు ధృతి * పెం పణ నాపద లే దొకింతయున్.

క॥ పగవారియింటఁ గుడిచిన, సగుఁ దను కనుమాన మమృత * మైనను బాధం
బగతురకుఁ గుడువఁ బెట్టఁగఁ, దగ దొదళుల కెప్పు డెవ్వ*నను నాటిలనే.

తే॥ చుట్టములలోన నొప్పమి * పుట్టినప్పు, డక్షపడి వారితోడఁ దో * రాడి యైనఁ
బూని యుడుపంగఁ జొర కున్న* వాఁడు గ్రూర, కర్ముఁ డని చెప్పుదురు కర్మ*
కాండవిదులు. ౧౦

క॥ బలవంతులబలములు న, గ్గల మగుబల మెదురఁ గలుగఁ * గాఁ గీడ్పడు సే
కొలఁదులవారికి గర్వము, నిలుచునె నయమార్గవృత్తి * నిలిచినధరణిన్. ౧౧

తే॥ అన్నదమ్ముల నెత్తంబు * లాడి పసుల, తలలు పట్టి సభాస్థలం * బులకు నీడ్చి
పీర లోలిపింతురే యిట్టి*వారి నెందుఁ, గదవుమా నీవొకఁడవు*దక్షాధిప.౧౨

క॥ కపటుఁ డగువాని వ్రతమును, జపమును దేవార్చనంబు * శాస్త్రక్రియయుం
దపమును దానము యజనము, నపగతములు గాఁగఁ జేయు*నంతకుఁ డలుకన్.౧౩

క॥ పరుల ధనమునకు విద్యా, పరిణతికిం దేజమునకు * బలమునకు మనం
బెరియఁగ నసహ్యపడున, న్నరుఁడు దవులు లేని వేద * నం బడు నధిపా. ౧౪

---

(24) సగతునితోడి చెలిమి.

క॥ వికచముఖుఁ డగుచు శాత్రవు, లకు హితు లగునట్టివార * లం గని భూపా
లకుఁ డెద కత్తెరయును నా, లుక బెల్లము నై కలయఁ బ * లుకఁగా వలయున్.

ఉ॥ జ్ఞాతుల నమ్మి తోడుకొని * శత్రుల నోర్చి యహీనరాజ్యముం
బ్రీతి దొలఁగఁ జేకొనిన * పిమ్మట సౌఖ్యసమృద్ధిఁ బోషిత
జ్ఞాతివినాశయుఁ డైమది న * జస్రము నమ్మక సర్పసంయుతం
బై తనరారు రమ్యనిల * యంబున నున్నటు లుండఁ గాఁ దగున్.

ఆ॥ మేలు సేసి తగిన * మిత్రునిఁ బసపి త, త్సచరితముల వద్ద * సుఖము లనుభ
వింపఁ జూచు టొడిగి * వేళ్పుడి యుండుట, యరయ నీతివిదుల* కేరువు గాదు.

చ॥ అతిరయమున మిత్రభావ మెంత * యప్పుడు కార్యమువ్వాంచెఁ గల్గిన
స్వైరవృత్తిఁ బాముఁ బట్టు నెడ * విశ్వాసము నమ్మక ద్రాఘి నాతికిన్

గరము దూలంగఁ జేయునరు * కర్జము వట్టి చరించు టొప్పదే
పొరుగున నుండి నీకు హిత * ముం దగఁ జేసెద జెప్పు పంచినన్.

క॥ బలవంతుఁ డైనశత్రుని, వలనఁ బ్రయోజనము గలిగి * వలను కలిమిఁ దాఁ
గలసియు నది గడచనఁగాఁ, దొలఁగ వలయు నమ్మ సేవిఁ*దుదిఁ గీడొలయున్.

ఆ॥ నమ్మఁ దగనివారి * నమ్మకయున్నది, తగినవారి నైనఁ * దద్ద నమ్మి
యుండఁ దగదు తమ్ము * నొరులు నమ్మకుండ, యుండి యొరులనమ్మ * కునికి నీతి.

ఆ॥ వినుము పేల దోఁచి * కొనినను దాయాదు, లైన మాటమాట * కైన వాఁడు
వారియెడను గీడు * వారకచేసినఁ, బగ జనించు నిట్టి * భంగు లైదు. ౭

ఆ॥ పగయుఁ గల్గెనేని * పాయునె గూఢమై, క్రూన నగ్ని యున్న * మ్రాకు నుండుఁ
గాన నమ్మ వేల * కాలాంతరంబున, నైనఁ జెడును సంది * యంబు వలదు. ౮

క॥ జననీజనకసహోదర, తనూభవుల సఖుల నమ్మఁ * దగ దనినను నె
మ్మనమునఁ బగఁ గలవారలఁ, జనునే నమ్మంగ విడువు * చతురవచనముల్. ౯

క॥ విను చల్లనిమాటలలో, మునిఁగి యలుక గుబ్బతిలు ప * ముద్రజలములో
నన యుండి యాబ కప్పును, గనగన మనుబాడబాగ్ని * కరణి నరేంద్రా. ౧౦

---

(25) చింత.

క॥ వగ యిలను దఱుఁగు రాపఱు, వగచిన మతిదప్పఁ దెవులు * వచ్చును దూఱన్
వగచి వలంగినఁ బ్రిదు నగుఁ, బగతురకును వగచు టుడుగు * పార్థివముఖ్యా.

క॥ వగపున నెడ యూఁడుమ నె, వ్వగఁ గుందిన మానవుండు * వైరులచేతం
దగుఁ గాని తనదుకార్యముఁ, దగ నొనరింపంగ లేఁడు * తగునే వగవన్. ౨

క॥ వగచినఁ బోయిన కార్యము, మగుడునె వగవంగ లోక * మాన్యం దగునే
వగ పుణ్యగతికి మూలమె, వగ పెల్లవిధముల నుడుగ * వలయు నరేంద్రా. 3

ఇంద్రవజ్రము. చింతాపరత్వంబునఁ * జెందు దుఃఖా, క్రాంతత్వమురీశ్వర * కానకష్టం,
జింతింపఁ దార్యాత్ముఁ డ * చింతనుండై, యంతశ్శరీతాపము * నార్పఁజాలున్.

క॥ ప్రియవస్తు వెడలుటయు న, ప్రియయంబు వాటిల్లుటయుఁ బ * రిజ్ఞానవిని
ర్భయుఁ హీను లైనమల్లా, కయోలకు దుఃఖంబుఁ జేయు * జగతీనాథా.

క॥ ఈలోకము విస్తారం, బాలోకింపంగ నధిప * యట్టుల యని తా
లోలతఁ బొందని పురుషుం, డేలా నెవ్వగలఁ జేర * నిచ్చు మనంబున్.

తే॥ అరయుచచ్చినఁ దన మేను * నరవ లేనకు, నొందురూపుల దక్కక * యునికి యరద
యనుకులంపు బ్రితంబుగ * నలవరించి, బుధజనంబులు శోకింపఁ * బోరయురధిప.

(26) పరాక్రమము లేక ధైర్యము

క॥ బాలుఁ డని తలఁచి రిపుతోఁ, నెలిదమునఁ గలసి యునికి * యిది కార్యమె యౌ
త్కీలానలకణ మించుక, చాలదె కాల్పంగ నగ్రి * శైలాటవులన్. ౧

క॥ మనుజులకు నెవ్విధంబున, ననతిక్రమణీయ మైన * యాపద్విషయం
బున సంతాపింపంగాఁ, జన దని యెఱిఁగియును దగునె * సంతాపింపన్. ౨

క॥ గోమునఁ బెరిఁగినవాఁడు మ, హామానగ్రస్తచిత్తుఁ * డట్లగుటను సం
గ్రామంబున కలుకం డు, ద్దామభుజావీర్య దుర్గ * దస్ఫురితుండున్. ౩

క॥ విను మాదర ముత్సాహం, బనూనధార్ష్ట్యంబు నీతి * యనుసద్గుణముల్
గనిన ఫలం బగునట్లుగ, జననాథ యొనర్చు దైవ * సాహాయ్యంబున్. ౪

క॥ విను సత్యధర్మరతుఁ డగు, మనుజునకుం గార్యసిద్ధి * మసలక యగుచా
ద్పున శౌర్యబాహువిక్రమ, ఘనుఁ డగునా కాజి జయము * గలుగుం జాలుకన్.

క॥ కౌంతేయులబారిం బడ, నింతియు సిరి చాలు రాజ్య * మెల్లను దాశై
పొంత ననుఁ బెట్టుకొని యొక, కొంత యొసఁగిరేని నట్టి * కూ డేమిటికిన్. ౬

మ॥ భయమున్ బాయఁగఁ ద్రోచి వీరగుణమున్ * బాటించి సంగ్రామని
శ్చయబుద్ధిం దలకొల్పి పౌరుషము మైఁ * జూ పుండె గ ల్పొండెఁ గా
క యధీరత్వము నాకు నీడె యని వీఁ * కం బేర్చి పోరాడు మొం
తయుఁ బేరయ్యెడు రమ్మ లె మ్మొదిఁగినన్ * దైన్యమ్మ వచ్చుం జుమీ. ౭

క॥ తగు నని మరణాదులకై, తెగువ డసన్ మానవుండు * దృఢనిశ్చయుతం
దగిలినయది పరమ హితం, బుగ వదలక నడుపు నన్య * బుద్ధులు వినమిన్. ౮

వనమయూర వృత్తము. పోర నొడ లస్త్రపరి * పూతముగ ధీరోఁ, దారతఁ బిఱిందికిఁ
బ * దం బిడక దృప్య । దైర్యరతతి నొంచి తెగు * వా రగుట పే లు, ధీర
మణికోటి కని * వేదములు సెప్పున్. ౯

క॥ దానాద్యుత్తమకర్మవి, ధానంబులఁ బడయుగతు లు * దాత్తరణమునం
జానెఱ్చువాని చనియెదు, మానితగతిఁ బోల వందురి * మహనీయాత్ముల్. ౧౦

క॥ విడుతురె శూరులు రణమునఁ, బడునట్టి యవస్థ తమకుఁ * బాటిల్లినయం
బుడమి సమస్తజనములు, నడిపెదు తెఱఁగలుక తప్ప * నతు రాజన్నా. ౧౧

క॥ పేదమన సుకుట ధర్మువు, గాదు నరేంద్రునకు జగము * గావం బ్రోవం
గా డె నృపు లోకపాలురు, పోదిగఁ గాఁ జేసెఁ బమ్మ * వోలాని చతురతన్.

క॥ ఏవిధమున దుర్దశకును, భూవర ధైర్యంబు వుండు * భూరిధృతి మెయిం
జేవ గలుగు దపృథనిశ్చయ, భావము నెవ్వగలఁ దాఁటు * పథ మెబ్బంగిన్. ౧౩

క॥ ధృతి యారోగ్యము నొసఁగును, ధృతి యుజ్జ్వలలక్ష్మిఁ దెచ్చు * ధృతికీర్తిసము
న్నతిఁ జేయుఁ గాలగత్యవ, గతి గలిగినఁ గలుగు ధృతి వి * కారవిదూరా.

(27) పౌరుషము.

క॥ కడునధికుతోడఁ దొడరిన, బోడిచిన నోడినను బురుషు * పురుషగుణం బె
ర్పడఁగాక హీను నోడుదుట, కడిఁదియౌ పౌరుషము దానఁ* గలుగున చెప్పుమా.

క॥ బలహీను లయినవారలు, బలవంతుల నోడుదునప్పుడు * బహువిధమాయా
బలములఁ జేయుట యెందును, గలయది యాజయము కాద * కర్తవ్య మిలన్. ౨

ఆ॥ పౌరుషంబు సూడి* ఫల ముండ్రి గొంద అ, ట్లనక దైవ మిచ్చు* నండ్రి కార్య
ఫలము గొంద రెల్ల* ఫలము భూతస్వభా, వము యటం డ్రి గొంద * అమిత తేజ.

క॥ విను ఘటము సేయుటకు సా, ధనములు శే కున్నవగునె * ధరణిప పూర్వాం
బునిధికిఁ జనుమార్గ మపరాం, వనరాశికిఁ జనున వేరవు * వలయుం దెలియన్. ౪

క॥ మానుషము దుర్లభము పో, పానం బగు నది విముక్తి * పదము గనుటకున్
దానిఁ గని తొంటిచందము, రానీక సముద్యతుడుఁ * బ్రాఁకఁగవలదే. ౫

క॥ క్షేత్రంబు పురుషకారము, ధాత్రీశ్వర బీజ మరయ * దైవము గాంచున్
సూత్రపడఁ గూడి నేనిం, బాత్రంబగుఁ గర్మకరుఁడు * ఫలమున కెందున్. ౬

క॥ విను పురుషుఁడు గావింపని, పనులకు దైవ మది యెట్లు * ఫల మొనరించున్
జనములు గార్యము నడపఁగ, ననుకూలత నిమ్పఁగాక* యభీష్టఫలముల్. ౭

తే॥ పౌరుషమ్ము దైవంబుతో* డ్పాటు లేక, ఫలముఁ బొందంగ నేరదు * పార్థివేంద్ర
విత్తు సహకారి గానున్న* క్షేత్రసేల, వంధ్య మగుఁ గాక తా ఫల* వంత మగునె.

తే॥ మేలు రెండులోకంబుల * మేల తెచ్చుఁ, గీడు సేయుఁ బదంపడి* కీడ యగును
గాన పురుషవర్తనమున * కానుకూల్య. శీల మగు దైవ మది ఫల * సిద్ధి జేయు.

క॥ అనలం బించుక గ్నానఁ బ, వనుచే వెలుఁ గొందుమాడ్కి * వర్ధనముం బొం
దును సత్కర్మాచరణం, బున దైవము సానుకూల్య * ము గురుపవరా. ౧౦

క॥ నేయి పాలు పతిన దీవియ, మాయుకరణిఁ గర్మశుద్ధి * మడిఁగిన హీన
త్వాత్మత్రాంచైతాపను, మాయును దైవానుకూల్య * మహితమహీశా. ౧౧

క॥ విను పౌరుషమును దైవము, నన రెండును గార్యఫలము * నందింపఁగ నె
ట్లనె కారణములు గావున్, ఆ'నాయత నదప్రకముబు వి * చారింపంగన్. ౧౨

తే॥ సారమతిఁ బరికింపంగఁ * బౌరుషంబు, కంటె దైవంబు ముఖ్యంబు * కార్యసిద్ధి
కవటవేనియుఁ బౌరుష* మొనర మెసఁగె, నేని సరి దైవద త్తంబు*దుంతరి జము.

క॥ ఆరంభరహితుఁ డొందఁడె, యారయ సంపదలు హీనుఁ*డయ్యును బురుషుం
డారంభశీలుఁ డయి యక్కో, తారంభుల నోర్చు నెంత* యధికుల నయినన్. ౧౮

ఆ॥ అల్పుఁ డయ్యుమనుజుఁ * డతిపరాక్రమమున, నేర్మిఁ దరతరంబ* పెరుగుచున్న
వాఁడు మ్రాని మొదలి* వల్మీక మామ్రానిఁ, జెఱుచునట్లు గడఁగి* చెఱుచుఁ బరుల.

ఉ॥ మాయలు గల్గుదుష్టులకు * మాయపుభంగులె మందు గాక ని
ర్మాయత నుల్లసిల్లెడు ప * రాక్రమశీలము చెల్లు గెల్లు దై
తేయులు దొల్లి మాయల న * తిప్రబలాత్మకు లైనఁ దవ్విధో
పాయములన్ జయింపరె నృ * పాలక విష్ణుఁడు నింద్రుఁడుం దగన్ ౧౯

---

(23) వైరాగ్యము.

క॥ నిత్యముఁ గన్మిథ్యఁ గర్మక, లత్యాగియు నగుట లెస్స * లౌల్యవియోగం
బస్యత్రపురోగమూ ద, తి ప్రియత్యములక్ష్యుండు సూవె* ప్రాప్యమ్మణుఁడుమహీశా ౧

క॥ నియతిఁ గలిగి యింద్రియముల, జయించి శుచు లైనవారికి * సంపన్నులకున్
భయ మొనరింపఁగ లేవ, వ్యయపుణ్యాగ్రహము లే య * వస్థలయందున్. ౨

తే॥ సజ్జనసమ్మతుం డగు* గర్వ ముడిగి, కోరిన మనఁచిశోకమునకుఁ* గుదురు గాఁడు
విను వెయర్థాధ్యుఁ డగు లోభ* మొనరవిడిచి, తృష్ణ వర్జించి సౌఖ్యంబు* తెరువుఁ గాంచు.

తే॥ నియతితపమును నింద్రియ * నిగ్రహంబు, భూతిదయయు శాంతికిఁ* గారణములు
వానియన్నిటికంటె మే*లైనశాంతి, కారణము లోభ ముడుగుట* కౌరవేంద్ర. ౪

తే॥ ఇంతపాపంబు సేయంగ * నెత్తికొండు, రయ్య రాజ్యలోభంబున * నఖిలబంధు
జనుల వధియింపఁ దొడఁగితి * నని వధంబు, మీఁదఁ గూర్చుండఁబడిరోఁ కే *
యూఁదికొనుచు. ౫

మ॥ కాలిల మామలన్ సుతులఁ * దండ్రులఁ దమ్ముల నన్నలన్ గురు
వ్రాతము శిష్టకోటి సఖి * వర్గముఁ దుచ్ఛజనానురూపదు
ర్నీతి వధించి నేఁ బడయ * నెత్తుటఁ దోఁగినరాజ్యభోగముల్
ప్రీతి యొనర్చునే యశము * పెల్లుడఁ గూర్చునె పెం పొనర్చునే. ౬

క॥ అక్కడిబంధులఁ జంపుచు, నిక్కడిబాంధవులు వచ్చి * టియ్యకొనుచు నిం
దెక్కడిపెం పొందెదఁ దుదఁ, బ్రక్కనఁ బాపంబు దనము* తెరఁ గోల్లన్ *

ఉ॥ నీకెవరెగ్గు సేయుచుండగని * వారికి హృదయంబు నొందఁగా
వగచెడు బుద్ధిమాటలను * వారికి జాడెదు నీవు పండితుల్
వగతురె యున్న వారికిని * వర్యులిట్టియదేఁ జన్న వారికిం
దెగు విగ దెల్లఁ జిత్త్తము ప్ర * దీప్తవివేకయుక్త మొందినన్. ౮

ఆ॥ ఇట్టు లగుటఁ జేసి * యెవ్వరి దనకు శో,కంబుఁ బొందఁ గార*ణంబు లేదు
శివుఁ డెల్లభంగిఁ * జేసెడువాఁడు గాఁ, దలఁచితేని వగవ*వలదు మున్న. ౯

క॥ జననాథ యిట్లు శోకం, బునఁ గుందినఁ దనువు విశిచి*పోదు యమునులు స
చ్చినవారలు వత్తురె యే, డ్చినఁ జెలిమిం జేసి హితము * చెప్పెద నీకున్. ౧౦

క॥ శ్రుతులు అభ్యసించి తతుల, క్రతువులు సేసితి కులంబు * రక్షించితి నీ
వితరుల క్రియ మృత్యుభయా, న్వితుఁడవు గాఁ దగునె మేది*నీవర యింకన్. ౧౧

తే॥ పొదలఁ దఱుఁగుటకై పాప* వెడుగుఁ బడుట, కై కడుం జేరుఁ బాయుట *
కై జనించుఁ, బోలియుటకై సుఖంబును * బొందు దుఃఖ, మందుటకునై
పదార్థము * లఖిలములును. ౧౨

చ॥ మదమును రాగమున్ భయము * మానము లోనగు కిల్బిషంబులన్
హృదయముఁ జొన్పి భూజనుల * చేలుట మేలని పల్కెదార్త్రి శా
స్పద మని రార్య లామిషము * పైఁదగు లిమ్మహి యెల్ల జేలినం
దుది నరకం బొకండ నృప*కుల్ సుఖులే యుపశాంతి యొప్పదే ౧౩

క॥ దుర్మతు లామిషగతి మగు, నిర్మము వాటించి బంధ * కలితు లగుదు ర
య్యూర్మి గడచి సువిచారులు, నిర్మమతను ముక్తి వదయ * నేర్తురు వర్మా. ౧౪

ఆ॥ జలములందు నిలిచి * జలపక్షి మునుఁగదు, మేదిపందు దుళక * మీఁదఁ బొరయు
దట్ల విషయసమితి*యందుఁ దానది దవ, యందునందు వికృతి*నొందదాత్మ ౧౫

చ॥ తనకునువుంబులన్ ఫలవి * తానము మూర్ఖున దాన మారియు నే
రవిక్రియఁ గావనేరదు ప * రం బహుతత్త్వము నైజభంగి వి
న్నతువున నంతరాత్మఁ గను* నైష్టికతం గను మింతవట్టుఁ బా
మెనసిన తోలు వాయుక్రియ * నీవు దొలంగుదు పాపపుంజమున్. ౧౬

క॥ వనితా చందనముఁ బూ ,నినఁ గత్తిని వ్రేసినను సు* చిత్తత శాక
జ్జములిరువురయందును సరి, కనకము లోష్టమును సమము*గాఁ గనుఁగొందున్. ౧౭

క॥ పాపంబుఁ బుణ్యమును దృ, ష్ణాపరులకు దుఃఖసౌఖ్య * సంపాదము లగున్
భూపాల వితృష్ణులు వి, క్లేపు లగుట వారిఁ బొంద * వే వాశలముల్. ౧౮

తే॥ వర్ణముల కెల్ల నింద్రియ * వ్యాప్తినిగ్రహంబు బలయు సెయ్యని గన్న * యూర
తఁ దుష్టిఁ, బొందిరొయుంబాస కద కన్న * నొందు సాధు, జనుల సెదట్టునవా
మయ * సత్పదంబు. ౧౯

తే॥ కమలదళమున నున్నజ * లమువిధమునఁ, బ్రకృతినుండి తదీయసం * బంధవికృతి
తెనితమఁ గని తెలుఁగు ని * ర్లేపనిక్ప, లాజరామరపదవి జే * వాహ్యయందు. ౨౦

కం॥ కామములు భోగములఁ దగు, నే మెలఁకువ నేత నాఖ * నే చిత్త ధృతిఁ
గామములఁ దొలఁగుసౌఖ్యము, నే మెయి సౌఖ్యములఁబోలు * నేయరయంగన్

కం॥ విచ్చలవిడి నింద్రియముల, పెచ్చటిక్రైనను జనంగ * విచ్చిన నరకం
బచ్చుపడుచుఁ గుదియించినఁ, దచ్చు మగతి నరుఁడ కది స * తీమాళిమణీ. ౨౨

తే॥ సర్వసంకల్పవర్జన * కాలి యగుచుఁ, బరమశాంతి చిత్తంబునఁ * బట్టుకొల్పి
నతఁ డనింధనానలమున * ట్లల్లఁ బొందు, వికృతివర్జిత యైనని * ర్వృతి గృశాఖ్య.

ఆ॥ ఒదలియస్థిరత్వ * మూహించి యాత్మ్యముం, దధికవిష్ఠ గలుగు * నతఁడు సకల
భూతకోటివలనఁ బొందఁడు భయము రా, గాగిదుఃఖములకు * నగపడండు. ౨౪

కం॥ మనమునకు సుఖముఁ గోరెడు, జనులకు నర్థక్రియావి * శారదభంగుల్
పానుపడ విడిచి భరము తే, కువికియు యూహించి చూడ * మర వెబ్బంగిన్. ౨౫

తే॥ పామ్ముఁ గోరినయంతన * సుఖముగలుగ, దది యుపార్జింపఁగా సిద్ధి * యగుటనిజమె
కలిగనేని వనేకచిం * తల నొనర్చుఁ, జెడుట చావుతోఁ దుల్యము * య్యెడుమతేల.

కం॥ విను దుఃఖంబుల దిగఁ ద్రో, చినపురుషుఁడు సౌఖ్యసక్త * చిత్తుఁడు గా కా
దిన వైరాగ్యముఁ జెందిన, ననుపమ మగుపరమపదము * నమ్మోయిఁ జేర్చున్.

కం॥ ఫలకాంక్షి గాక నియతిం, జలిపిన నీయఖిలకర్మ * జాతంబును ని
ర్మలమోక్షపదముఁ జేర్చుట, గలుగు నవశ్యంబుఁ బుణ్య * కరణప్రవణా. ౨౮

కం॥ ఫలములు గోరక కర్మం, బులు నడపుదు వాని విమల * బోధాగ్ని వశిం
బొలియించుచు నిర్ద్వంద్వత, నెలకొను పేకాంతజనులు * నిముఁ గంద్రు వారి.

తే॥ వలదఁ గాష్టముల్ గూడిన * వదువు బంధు, సంగమం బది వానిన * చాద్భుతత్వ
రయోగ మింత నూచిన వాని * కుమ్మలికము, వారయు నేరదు దానవ * వరతనూజ.

కం॥ మేలర్థింపని గీడుకు, జాలింబడి తొలఁగఁ దోవ * సరి తూష్ణింభా
వాలంబమవస్కుఁడ నై, యాలంబుగఁ జేసి నడతు * నయ్యరు దెలుగున్. ౩౧

కం॥ పరసాన్నముఁ దిఙ్యాకము, సరిగా భుజియింతు మృదుల * శయ్యాతలమున్
ధరణియు శయనరుచికి నా, కరయం గా నొక్కరూప * యసుర ప్రవరా. ౩౨

ఆ॥ నారచీరయైనఁ * నాచీనాంబరం, బైనఁ గట్టికొనిన * యపుడు హృదయ
మెప్పు దొప్పువనక * యుండు రూపాదుల, నలమిఁ గొనవు చక్షు * రాదికములు.

ఆ॥ బుద్ధిఁ గొని మనంబు * వాసిక విలిపి మ, నోభియుక్తి నింద్రి*యముల నాఁగి
విషయసమితి నాడల * విడిచినవానికి, ననిమిషులు ప్రసన్న * లగుదు రనఘ. ౩౪

క॥ విను మాంసాస్థిమయం బని, వనితాంగము సద్వివేక * వైభవమునఁ గాం
చిన నందు మది దగుల దా, వనికిని వాఁడీవిశుద్ధి * ప్రాపగుఁ బుత్రా. ౩౫

క॥ అరయఁగ విషయము లెంతయు, దురంతములు వానియందుఁ * దొదరినఁ జేటుం
బొరయుదురు దొడరకున్నం, బరమపదవి యమ్మహాను * భావులకు నగున్. ౩౬

తే॥ వాఙ్మనఃకాయములశౌచ * వంతములుగఁ, జేసికొని యనహంకార*శీలశాంత
బుద్ధులై నిరపేక్షతఁ*బొంది యఖిల, భూతదయఁగల్గి మెలఁగంగ*బోధ మొందు.

క॥ క్షమయును సత్యంబును శౌ, చమును సుధర్మములు బ్రహ్మ * చర్యం బత్యు
త్తమధర్మము వానికిఁ జి, త్తము నలవడుపంగవలయు * ధైర్యము పేర్మిన్. ౩౮

తే॥ అర్థవంతుఁడై భోగంబు*లనుభవించు, చున్నయప్పుడ యిది యిట్టు*లుండ దేర
వస్థిరమ తాను లోనుగా*నని యెఱుంగు, నతఁడు వగఁబొందఁ డెదిరియొ*క్కైనన నిప

క॥ కానియటు లుండి నెఱిఁ బదు, నైన తెఱఁగు దోఁచి మాయ*మగు నిబ్భంగిన్
మానసమున కుబ్బు వగయుఁ, దే నొప్పుం బనులు బుధుఁడు*దేలఁడు రెంటన్. ౪౦

క॥ జననీజనకులును సుహృ, జ్జనులును జెగునపుడు గావఁ * జనమి దెలియదే
ధనములు వారలకంటెన్, మనుజేశ్వర వగపు వాని * మగిడించునొకో. ౪౧

క॥ గతమునకును వగవక యూ, గతమునకును నోరుఁ జెఱచి* కడుఁ గోరక దీ
నతఁ బొందక దైవం బే, గతిఁ బంచిన దానఁ బోదుఁ*గా నవవలయున్. ౪౨

క॥ తనుఁ దాన తొలుత గెలువన్, మనుజపతికి వలయుఁ బిదప * మార్తుల గెలువన్
మనమునఁ దలంచునది మును, దను గెలువనిపతికి గెలువఁ * దరమే పగఱన్.

ఆ॥ వినుము తన్ను గెలుచు*టన వేఱొకండె పం,చేంద్రియముల నా*నీక కొలఁది
నాఁగుటయ జితేంద్రి * యత్వంబు గలరాజు,రిపులఁ జెఱుపఁజాలు*నృపవరేణ్య.

క॥ నియతిమెయి నెవ్వఁ డింద్రియ, జయమును భక్తియును జిత్త* సారము దృఢసం
శ్రయమునఁ గలిగి గొలుచుం గృప, నయసంపన్నుఁడగఁ జేయు*నధిపతి యతనిన్.

(29) వివేకము.

తే॥ జ్ఞాతినాశనమునఁ జూచి * సకలజీవ, తతుల ప్రవర్తన మొందుట * ధనము లబ్ధిఁ
బొడిచి ధర్మాంబు ప్పనివారిచేఁ * బుచ్చుకొనక, యడఁగియుండంగఁ జేరనే * యర్థబుద్ధులు.

క॥ కేవలవిష్ణుభక్తి మెయి, త్రావము మగుసేని గిరులు * నవనీజములుం
భూవర ముక్తిం బడయం, గా వలదే యడవి నునికి * కైవల్యదమే. ౨

క॥ విమలజ్ఞానముఁ దపమును, దమమును త్యాగంబు శాశ్వ * తప్రచురానం
దమునకు మూలము లింద్రుని, జముగాఁ గైకొం ద్రవియు * సన్నువివేకుల్.

క॥ కడు నమ్మి యునికియును నె, క్కుడు నమ్మమియును మశీల * ముళలత గా ద
య్యెడ నైనను బుద్ధి సానిపి, తడవి కనుగొనంగ వలయుఁ * దగవుఁ దగమియున్.

చ॥ వినయము విద్యయుం గలుగు * విప్రునియందును గోవునందు నొ
ప్పు నెఱయుహ స్త్రియందు నొక * పోఁకకుఁ బోవనికుక్కయందు దా
ని నడిచి తెచ్చి వండి తిను * నీచపుమాలనియందుఁ దుల్యధ
ర్మనులు దవంతరాత్ముని ని * రంజనునిం గనునట్టిపండితుల్. ౫

క॥ చుట్టము పగ యను భేదం, బెట్టిజనులవలనఁ దగుఁ * దెల్లప్పుడు నొ
ప్పట్టున నెద్దానను మఱి, బుట్టదు సంతోషహాని * బుద్ధాత్మునకున్. ౬

క॥ కార్యవిచారము చిరముగ, ధైర్యముతో నడప వలయుఁ * దత్తత్క్రియలం
దార్యుఁ డనార్యుఁడు వీఁడని యార్యులు సేయుదురు నిశ్చ * యంబుదిరముగన్.

క॥ మిత్రత్వము శత్రుత్వముఁ, బాత్రతయు నపాత్రతయును * బరికింపు మధా
రిత్రుఁడు చిరతరగణనా, సూత్రితముగ దాన నెల్ల * శుభములు నొందున్. ౮

క॥ విను మచిరవృత్తిఁ జేసిన, పని కర్తకు నావహించుఁ * బశ్చాత్తాపం
బనఘా చిరభావితశు, ద్ధినిరూపణకృతము శుభముఁ * దేజముఁ దెచ్చున్. ౯

క॥ దోష మరసి కామంబును, రోషంబును లేక తగిన * రూపునఁ జేయం
బోషక మగు ధర్మజునకు, వైషమ్యవిహీన మైన * పథము కుమారా. ౧౦

క॥ జ్ఞానంబు శాస్త్రయుతచిన, వానికి నేపనులఁ గీడు * వాటిల్లదు ప్ర
జ్ఞానరహితుండు శాస్త్ర, ధీనత మెయిఁ గర్మసమితి * ద్రిప్పులఁ జిక్కున్. ౧౧

క॥ ప్రాజ్ఞుఁడు రమించు నొక్కఁడ, ప్రాజ్ఞుఁడు పెక్కండ్రఁ గూడి * భరగఁగఁ జేయుం
బ్రాజ్ఞుఁడు బలవంతుండగుఁ, బ్రాజ్ఞుఁడు కలహమునఁ దొట్టు * పడక గెల్చుంగున్

క॥ దమమును దపము నహింసయు, శమమును దీర్ఘముల దాన * శౌచార్జవముం
బమలగుణ కలుగు రిత్తజ, లమలం బోఁగిన శుచిత్వ * లాభముగలదే. ౧౩

క॥ దొరకొననిదానిఁ గోరక, దొరకొనినందున మమత్వ * దుష్టహృదయుఁడుం
బొరయక విగతస్పృహు లగు, పురుషులు శుచు లేల తీర్థ * ములు వొరలుదుర్.

ఆ॥ జ్ఞానపూర్వ మైన * సన్న్యాసకలనంబు, పరమగతి నొనర్చు * భవ్యులార
ద్వంద్వరహితుఁ డగున * తని జరామృత్యుని, స్తరణకరణ మైన*ధర్మ మెందు.

క॥ స్థలపథమునఁ బోతమ్ము, జ్జలమార్గమునందు వాహ * నము వినియోజ్యం
బులు గా విమ్మోయి సాధన, కలనవిభాగజ్ఞుఁ డైనఁ * గడచు దురితముల్. ౧౬

క॥ సౌమ్యుల సౌమ్యులభంగి న, సౌమ్యులు సౌమ్యులవిధమున * జనవర చిత్తా
గమ్యతఁ దోఁతురు వారిని, సమ్యఙ్నిశ్చయతఁ గాంచు * చందము సెపుమా. ౧౭

క॥ పాపిరిమాటలఁ దేలక, భావంబునఁ గీడు మేలుఁ * బరికించి యస
ద్భావుని సద్భావుని నవ, నీవర యేర్పఱుప నెఱుఁగ * నేరఁగవలయున్ ౧౮

చ॥ దురితము సేసి తాపమునఁ * దూలిన నిం కిటు సేయ నన్మతిం
బొరసిన ధర్మసంచరణ * బుద్ధి యతం డని యూఁదినం గ్రియా
పరుఁ డయి మేలు సేసినను * బాదము పాదముగాఁ గ్రమంబునన్
విరియు సమస్తముందదఘ * విష్టకళంకము నిర్భయంబుగన్. ౧౯

క॥ ప్రజ్ఞయ ప్రతిష్ఠలాభము, ప్రజ్ఞయ నాకం బనంగఁ * బ్రజ్ఞయ చువ్వే
ప్రజ్ఞయ కైవల్యదము ప్రజ్ఞాసాధ్యములు గాని * పనులుం గలవే. ౨౦

తే॥ వెలుఁగుచుండెడిదీపంబు * వేఱువస్తు, వులఁ బ్రకాశింపఁజేయు న* ట్లలఘునిత్య
బోధనజ్యోతి యింద్రియం*బుల ననుమాన, సమునుదప్రభవిగతజా* డ్యములఁ జేయు.

క॥ వల యురి రోదము గాలము, గలిగి కదా మృగముఁ బక్షి*గజము ఝషము ద
త్తులు పట్టుదు రట్లై త, జ్జులు విజ్ఞానంబుకలిమిఁ * జూతురు పురుషుల్. ౨౨

క॥ పా మెఱుఁగుఁ బాముకాళులు, ధీమంతుం డెఱుఁగ నేర్చు * ధీసాక్షిత్వ
శ్రీమంతుఁ బరమపురుషుని, ధీమలనిర్మోచనంబు * తెఱుఁగు నెఱిఁగినన్. ౨౩

క॥ కలుగుం దోఁపమి యమవసఁ, గలుగునె యంతటన యమృత * కరువపు నాశం
బలఘుపరవస్తుప్రనరం, గలదె యభావంబు మనసు * గానవిశలించన్. ౨౪

క॥ రవిబింబము రాహువుపయిఁ, గవిసినఁ బాపిమ దోఁచు* కరయఁ దోఁచియు మం
దువిధము యజ్ఞానంబున, యవిరతవిరతులయధీమఁ * దగునాత్మునవున్. ౨౫

క॥ విమల మానసప్రసన్నతఁ, దమఁ గనుపురుషుండు గలుగ * తం గానఁడు దే
హమునీట రూపు చూడఁగ, నవు త్రై కలఁక నది లేని * యట్టులపోలెన్. ౨౬

తే॥ ప్రణవపూర్వక మగునమః*పదముపొంత, షడ్గుణైశ్వర్యవాచక* సర్వవసవ
నిర్వచనశబ్దములు గ్రమ*నిష్ఠ మెఱయఁజ, తుర్థిఁగూర్పంగ మంత్రంబు * దోఁచుఁబేరటి.

క॥ వాకును మనసును గాయము, నేకాయనవృత్తి కొచ * మెడలనికళమెం
శేకొనునది యది లోద. శ్రీకి ఘృతంబునకు వెన్న * క్రియ జనక మగుక. ౨౯

—)*(—

(30) వి వి ధాం శ ము లు.

ఆ॥ దారసంగ్రహంబు * ధరణీశ రతిప్రతి, ఫలము శీలవృత్త * ఫలము శ్రుతము
దత్తభుక్తఫలము* ధనము వేదము లగ్ని, హోత్రఫలము లనియు*నొగి నెఱుంగు ౧

తే॥ ఉత్తమజ్ఞానవృద్ధునా*ఘుండు నేని, బాలుఁడయ్యును బూజ్యుండు* బ్రాహ్మణుండు
క్షత్రియుఁడు పూజ్యుఁడవి తవి* క్రమసమృద్ధి, నుర్విపతులలో నధికుఁడై*యుండె నేని.

క॥ అమరఁగ దాక్షిణ్యము ధ, ర్మమునకుఁ గుదు రంద్రు కీర్తి * మహిమ నెలవు దా
నము సత్యము సురపురిమా, ర్గము శీలము సంశ్రయము సు * ఖంబుల కెల్లన్. 3

ఉ॥ రాజగృహంబు కంటె నధి * రామముగా నిలు గట్టఁ గూడ దే
రోజ నృపాలుఁ డాకృతికి * నొప్పగు వేషము లాచరించు నే
రోజ విహారముల్ సలుప * మల్లమునం గడు వేడ్క సేయు నే
రోజ విదగ్ధుఁడై పలుకు * నొడ్డఘనుం దగ దట్లు సేయఁగన్. ౪

క॥ క్షమయు నహింసయు సత్యము, సమతయు నింద్రియజయంబు * శమముఁ బరిత్యా
గమును దపోలక్షణములు, గ్రమమున నిన్నియును సూర్ధ్వ * గతికారణముల్

క॥ విమ మధురాహారంబులు, గొనుటయుఁ జేక్కంద్రు నిద్ర * గూరినయెడ మే
ల్కని యునికియుఁ గార్యాలో, చనముఁ దెరువునడ మటయును*జనదొక్కనికిన్

క॥ కోపము సుబ్బును గర్వము, పాపోవకయువికియును దు*రభిమానము ని
ర్వ్యాక్షపారత్వము నను నివి, కాపురుషగుణంబు లంద్రు*కౌరవనాథా. ౭

క॥ అరిదివిలు కానియుజ్జ్వల, శర మొక్కని నొంచుఁ దప్పి * చనిశం జను నే
ర్పరినైన వాని నీతి, స్ఫురణము పగరాజు నతని * భూమిం జెఱచున్. ౮

తే॥ వెలఁది జూదంబు పానంబు* వేఁటపలుకు, పల్లదంబును దండంబుఁ*బరుసఁదనము
సొమ్ము నిష్ఫలయోజనముగ*నమ్మ సేఁత, యనెడు సప్తవ్యసనములు* జనదు తగుల.

క॥ చెలిమియు సంభాషణమును, బలిమి వివాదంబుఁ దొల్పుఁ*బాపియు దేమగుం
తలపోరితోపతగునది, కులహీనులతోడ నెనఁ*గొనఁగా దధిపా. ౧౦

తే॥ కొంచెమైనను దగఁబంచి * కుడువ కేలు, ధనములఁ బొందదు * ళిశామార్ధియు * ఖ్యాంబునుఖము
ననుభవించుటహితము కకు * శ్రమనకుశైన, విద్యుఁ బెయలెస్సయుడిగిన * యేదవ్రశాల.

ఆ॥ అట్టి వేదములాని * కర్థధింతునకును, నాతుకునకు మన్న * ధార్తునకును
మిత్ర వచ్చునెల్లు * నీవును దీనిని, నెఱింగి యుండి యేటి * కేఁప నన్ను. ౧౩

తే॥ కల్లుఁద్రావుటగురుపత్నిఁ * గవయుటయును, విప్రుఁజంపుట బ్రహ్మస్వ * విషయమైన
ద్రవ్యమ్ములుటయునునివిగల * క్రూరజనులఁ, బ్రీతిఁబొందుటయునుమహా * పాతకములు.

క॥ అనహంకారము నప్రా, గ్రమను విషయములఁ బెద్ద * దగులమియును మే
లనఘా పరు నిందించుట, దను వర్ణించుకొను టమచి * తము లెయ్యేదలక్.

క॥ దండమఁ గాషాయంబును, ముండితయుఁ గమండలువును * మోక్షమొసఁగ వె
ట్లుం జేని లింగములకు న, ఖండజ్ఞానపరిదత్వ * కలనము గలదే. ౧౪

చ॥ ధన మది యేల భోగమును * దానము లే దగు నేని శత్రుని
ర్దన మొనరింపఁ జేని బల * దర్పము లేల సధర్మవృత్తికిన్
గొనకొనఁ జేని విద్య మని * కుంజర యేల జితేంద్రియుండు గాఁ
డనఁజను నేని వాత్మవిధ * మారయుఁ బాగ్రహ మేల చెప్పుమా. ౧౫

తే॥ కల్లుఁ ద్రావుట గురుతల్ప * గమన మధిక, పాతకము లివిపాపముల్ * వాయఁబెట్టి
చేయఁ బ్రతికారములఁ గాని * చెడవుగోధ, రాద్యధికదానములనైన * నరుగవంద్రు.

క॥ గురుశుశ్రూషకులును స, త్యారతులు శమదమవివర్త * లాత్ములు దుర్భ
త్సరహితులును నిల్తు రను, త్తర మగున వ్వోటు గోప్ర * దానపరులతోన్. ౧౮

క॥ దేవగృహముకడ వీధిని, గోవాటమునందు రచ్చ * కొట్టుమువాంతన్
భూవరసస్యములను వి, ష్టావిసృజన మొప్ప దంద్రు * చారిత్రవిదుల్. ౧౯

తే॥ అంగహీను దరిద్రు వి * ద్యావిహీను, రూపహీనునిఁ దెగడుట * పాపమంద్రు
వేదదేవతానిందలు * వెతనార్థ, కముగ జోస్యంబు నసపుట * కల్మషములు. ౨౦

తే॥ వీక్షణాదుల మను ధాత * నిందితంబు, చీర తడితో విదిర్చుట * చెట్ట రొమ్ములు
గట్టి విడిచినవస్త్రంబుఁ * గట్టఁ రాదు, మడత మార్చు టొప్పదు కడు * మాపు లైన.

క॥ చెట్టఁ గొని యుష్ణ వమలుట, రాతిపయిని నిప్పుఁ గొనుట * రాత్రి దధిమధూ
పేతంబుగఁ గుడుచుట ధ, శ్వేతరములు లేయి వస్త్ర * వెగ్గ నరేంద్రా. ౨౧

క॥ ఒతకుల్లు తూచినయుడి వా, రికిఁ బెట్టక నములుటయును * భీతిం ధనపం
క్తికిఁ దెచ్చినమృష్టాన్నం, బొకళ్లఁ గుడుపఁ గుడుపు * వారలు విషభుక్తిన్.

క॥ కేంబు మధువు సత్తువు బధి, పాయసము బలంబు భుక్తి * పంశిష్టమౌ భూ
భాయుక కొలికి విడుc దగ, దాయువు పెం పారc గోరు * టార్యుc సలిపినక్.

ఆ॥ భగిని గురుని మిత్రుc * బందిశు వంశజా, శేవపడినc దెబ్బ * ప్రియముతోడc
దనగృహమునకల్మి * కనురూపముగcబోషింపు, పెనుపు నేయు నాయువు * పునసిరిని.

క॥ తల్లికిc దండ్రికి సుతులకు, నెల్లవిధంబులను వలయు * హితములు సెప్పc
మల్లకుcడు గాక కర్జము, సల్లభ్యము గాcగc జూచి * సౌజన్యనిధీ ౨౭

తే॥ క్షమయు సత్యంబుc గృపయు శౌ * చమును గురుల, వలనిభక్తియు నాయువు *
పొలుపు నిచ్చు, నలుక భొంకు క్రూరత శుచి * తాపగమము, గురుcకోధమాయు
వుc గడుc * గృశింగc జేయు. ౨౮

తే॥ తపమునను బ్రహ్మచర్యవ్రత * మున హితమి, తాశనమున రసాయనా * భ్యాసము
నను, బెరుcగు నాయు వాక్రియలపై * నరుcడు ప్రీతి, గలుగుటయుc బూర్వభ
వకృత * కర్మఫలము. ౨౯

క॥ తనలావున కధిక మయిన, పని సేయు టయుక్తమును న * పథ్యము నగు భో
జనములు మారించునాయువు, వనిత యవిదుc బూర్వకర్మ * వశతన కలుగున్.

చ॥ అనఘ చరిత్ర విస్మ శర * ణాగతుc జేకొన కన్న శుద్ధమి
త్రునిరొదc జేయుదోహము వ * ధూటి వధించుట యుగ్రనర్థముం
గొనుట యనంగc గల్గునివి * కూడ సమం బగు నాకుc జూడ భ
క్తు ననపరాధుని న్విడుపు * దోషము దా నది యోర్వవచ్చునే. ౩౦

—(*)—

(31) అసత్యవాదిత్వము.

ఆ॥ సభకు వచ్చి ధర్మ * సందేహ మడిగిన, నెఱcగి చెప్పకుండి * రేని సభ్యు
లనృతదోషఫలము * నం దర్ధ మొందుదు, రవిరి ధర్మవేదు * లైనవారలు. ౧

ఆ॥ ధర్మ మెఱcగి దానిc * దా నొందుగా లాభ, లోభపక్షపాత * లోభబుద్ధి
సభల నెవ్వcడేని * సభ్యుcడై పలుకువాc, డనృతదోషఫలము * ననుభవించు. ౨

తే॥ సాక్షియును ధర్మదర్శియు * సభలయందుc, దప్పc జెప్పిరయేని వ * ధర్మవృత్తి
వరుణపాశసహస్రంబు * వానిcగట్టి, పాయ నేcడేcటనొక్కొక్క * పాశముగ.

క॥ తనయెఱిcగిన యర్థంబొరుc, డనఘా యిది యెట్లు చెప్పు * మని యడిగినc దా
ప్పని వాcడును సత్యమచెప్ప, ప్పనివాcడును ఘోరనరక * పంకమునc బడును.

తే॥ పుట్టఁగల్లరిద్దఱు పాప * ములకు నెల్ల, రిట్టులైరి లోకములచేతఁ * బిట్టువడిన
కట్టిఁడికి నిట్టికష్టంబు * గాక యొండు, లెట్లగు విధాతృఁడు వశుఁడై * నెగడఁజేసెడు.

తే॥ అలుకఁ బురి మీఱ వనమున * నెన్నియిడుట, పాపశీలత్రై భావంబు * బ్రాహ్మణునకు
వధికతరమగు శోకంబు * నావహించు, టంచితాచార బ్రహ్మహ * త్యాసమములు.

(32) బ్రాహ్మణులు, వారిప్రభావము.

ఆ॥ వినుము విప్రవరులు * పెదపెద గినిసిరే, నియమము ధరణి యెల్ల * నీఱు సేయఁ
జాలుదురు తపః ప్ర * శస్తులు దుర్వార, తేజులెందు నధిక * ధీరమతులు. ౧

క॥ శ్రుతమువలన శ్రోత్రియుఁడగు, నతులతపోయుక్తిఁ గడుమ * హాత్మ్యమువడయున్
ధృతిచే సహాయయుతుఁడగు, నతిశయముగ బుద్ధిమంతుఁ * డగు బుధసేవన్. ౨

చ॥ జగముల నెల్లెడన్ దురిత * సంతమసంబు జయింపఁ గోరి పా
ల్పొగఁ బరమేష్ఠి నిల్పిన వె * లుంగుమహీసురు లట్టివారికిం
దగవు ఘటింప సత్పురుష * దత్తములై చనుజీవనంబు లెం
తగుమతులైన మర్త్యులకు * దంపడి యాయువు శ్రీయు నొల్లరే. 3

క॥ ఒరులకుఁ దావెఱవక తన, కొరులు వెఱవ కుండునట్లు * లోప్పెడుసమతం
బిర మైననడవడిం గల, పరిణతచిత్తుండు సూవె * బ్రాహ్మణుఁ డనఘా. ౪

(33) గృహస్థాశ్రమము.

క॥ తక్కినయాశ్రమములు, నొక్కెడస గృహస్థధర్మ * మొకదెసఁ దులయం
దెక్కింప వానితోఁ దన, యొక్కటి సరిమాఁగనందు * రుర్వీశ బుధుల్. ౧

ఆ॥ ప్రజలు దల్లిఁ జెందు * పగిది గృహస్థధ, ర్మంబు నెల్లయాశ్ర * మములుఁ జేరి
కాంక్షజీవనంబు * గావించుకొనుగృహ, యుక్తుఁడోషధులకు * నోడయుఁడగుట.

క॥ అతిథిజనులు దమతమవాం, ఛితము లనుభవించునట్లు * సేయం గవినం
గృతకృత్యతఁ బొందరె గృహ, పతియునుగృహిణియునుధర్మ * భారమువలనన్.

(34) సుఖదుఃఖసమత్వము.

క॥ కడిదియుం గాష్ఠముఁ గాష్ఠము, నదిలో మఱి కొంతసేపు * నడుఁ బాయును నె
మ్మది నట్లుగఁ దలఁపఁగ వల, వదె పితృపుత్రాదిబంధు * వర్గము వధిపా. ౧

క॥ తనకుం దానెర వనినను, విను బంధులు సఖులు మఱియు * వేకంబున నే
జనులవయిఁ జేయు సర్మిలి, ననువగ నొండొదది శారి * ణముగ నరేంద్రా. ౨

క॥ నరనాథ సుఖము దుఃఖముఁ, బరువడి మెఱుఁగ ధారయుఁ గాక * మఱ్ఱున నొనిం
చారయకెఱయం దొక్కటి యని, పొరలిన వలదూద మెరద * మనంబునన్.

క॥ ఇది నాయది యనుమానిత, స్మది నెయ్యది పట్టుకొల్పి * నను వాటిత సైం
తుడిఁ జేటు నొంతి వానికి, నది శోకము నావహించు * నత్యంతముగన్. ౪

---

(35) ధ న ము.

క॥ ఎలుకలు విడిచిన గరుడుని, తెలుఁగునఁ దేజంబు చెడిన * దినకరుగతి నం
దఱు బంధులు దెగి విభవం, బఱ వెలవెలఁబాఱుచునికి * యది బ్రిమ కగు శే. ౧

క॥ సరిగా నెన్నరు రార్యులు, దరిద్రునిం బతితునిం గృ * తప్రజ్ఞులకున్
దొరకొను ధర్మముఁ గామముఁ, బరమగతియు నర్థమునన * పారవముఖ్యా. ౨

క॥ కలిమియ చుట్టలఁ జేర్పుం, గలిమియ చెలులను ఘటించుఁ * గలిమియ శౌర్యో
జ్జ్వలుఁ దనిపించుం గలిమియ, పలువురు సద్బుద్ధి యనఁగఁ * బరఁగం జేయున్.

క॥ ఏవానిబంధుమిత్రులు, జీవధనంబులును దప్పిఁ * జెందును గృతునిం
గా వాని నెన్నఁగాఁ దగుఁ, గేవలతనుకార్య్యయుతుఁడు * గృతుఁడె నరేంద్రా.

క॥ తనభూమిఁ బరులభూమిని, ధనము లుపార్జింపవలయు * ధరణీశునకున్
ధనములు మూలము రాజ్యం, బునకును మూల మగు ధర్మ * మునకు నరేంద్రా.

క॥ కను బండారము వెరుఁగని, జనపతికి బలంబు మిత్ర * సంపదయును గ
ల్గును బలమిత్రవిహీనున, కొనరదు రాజ్యంబు విభవ * మున్నత మగునే. ౬

క॥ తనకొలఁది నుపాయంబులు, వొనరిచి ధనవంతుఁ డగుట * భూపగుణము ని
ర్ధనుని నిజప్రజయును గ్రె, కొనదు విరోధులును సరకు * గొనరు కుమారా. ౭

---

(36) ధ న వం తుఁ డు.

క॥ ధనము గలవాఁడు మృత్యువ, దనమున నున్నట్లు భయము * దనచిత్తమునం
దనుకఁగ నుల్లల నడుమను, విను శిఖిచోరాదిముఖ్య * విపదాపదకున్. ౧

క॥ కోపంబును లోభంబును, నేపారి మనంబుఁ గలఁప * నెప్పుడుఁ జింతా
తాపంబు నొందు సధనుం, డాపదగా కవ్విధము ను * భావమ మగునే. ౨

క॥ ఎచ్చోటనైన సధనుఁడు, విచ్చలవిని నుండు లేదు * వెలి పించుకయుం
బొచ్చెంపుఁజంద మొల్లఁడు, మెచ్చరె నూరలైనఁ బలుకు * మృదులైరయుండన్.

క॥ ధనవత్త్వము దుఃఖకరం, బని కని శాస్త్రాంతము విడుచు * నతనికి ధనతా
జనితాశాత్మాధీనత్వం, బనుపమసౌఖ్యంబు సేరు * నక్షీణముగన్ ౪

(37). చతుర్విధ పురుషార్థములు.

తే॥ అర్థధర్మంబులిరతెఱఁ* గాశ్రయములు, గానవానిలో నొకఁడేఁడు * మానవేంద్ర
చతురులకొకటి బుచ్చునను * సంతతప్రతుర్థుఁ, దైవవానికిఁ గామము * ప్రాప్యమరయ

క॥ తమలో సరి ధర్మము న,ర్థము నర్థంబునకుఁ గామ * తంత్రము ఫలరూ
పము గావున నప్పురుషా,ర్థమునం గొనియాడవలయు * ధరణీనాథా. ౨

క॥ ఇను మఱి యుల్లమునఁ దేనియుఁ, గొనుగతి నత్యంతసుఖముఁ * గొన నగుఁ గామం
బున నధికసుఖముఁ బొందని, జనుసిరి దాఁ గొల్చు లేని * సస్యము గాదే. ౩

తే॥ అనఘ ధర్మార్థకామంబు*లందు నొకట, నర్థిఁ దగిలినమానవుం డధముఁ డొకఁడు
మాని వర్తించునాతఁడు * మధ్యముండు, నడపు నన్నింటి నుత్తమ*నాయకుండు.

క॥ భూతములు జరామరణో,పేతంబులు గాన మోక్ష * మెదఁ గోరుట మే
లాతతవర్ణ్యత్రయముసం, జాతమనోదుఃఖభార * సహుఁ డగుకంటెన్. ౫

క॥ మనమున ధర్మము నర్థం, బును గామముఁ గెలుకొనక * పొరపొచ్చెము లై
చన సుఖదుఃఖంబుల నుద, మును దైన్యముఁ బొంద కునికి * మోక్షకర మగున్.

(38) పరస్త్రీ సంగమము.

తే॥ ఆయురైశ్వర్యకీర్తుల * నపహరించు, పరసతీసంగమము ధర్మ * పథమునందుఁ
బరఁగువారలుపరిహరిం*పంగఁగనియు, వినియుఁ దెలియుటయిదిదుర్వి*వేకమగుట.

క॥ పరదారగమన మొప్పదు, పురుషుల కది యెల్లపాప * ములకంటె నరే
శ్వరవర యాయుస్సంతత్యు, కరంబు దద్వర్జనంబు * గదు మే లరయన్. ౨

క॥ పరదారలయందును సఖి, గురువృద్ధనృపాలబాల * కులబాంధవభూ
సురవైద్యభృత్యబుధసా, గరికులసతు లాయువునకుఁ * గదుఁ జే టనఘా. 3

(39) సంసారము.

క॥ అలపారము సంసార మ,ఖిలదుఃఖావహము భయని * కేతన మతిచం
చలము పరాధీనం బిం, దులజీవన మేల నమ్మ * దురుతత్త్వజ్ఞుల్. ౧

క॥ అరయఁగ గదళీగర్భా, సారము సంసార మిట్టి * చంద మెఱిఁగినం
జేరవు జననమరణములు, గారించును దీనిభంగిఁ * గానక యున్నన్. ౨

క॥ ఒరులపనికిఁగా నిజహిత, విరహితుఁ డగునట్లు గాదె * వివిధేంద్రియకా
ర్యరతుండై దయాత్మసుఖము, ద్ధరణంబును జేయ కునికి * ధరణీనాథా. 3

క॥ తనగృహమున నఖ్యాపము, బనఁ దెలఁగించునంధుచంద * మున సంసారం
బునఁ దిరుగుమూఢుఁ డెఱుఁగఁడు, వినుతం బగు మోక్షపదము * వినుమధివేశా.

క॥ వినుము మృగతృష్ణంబున నం, టిన రోఁచి జలంబులంగ * డిగినను దెలియం
బిన క్రియ విమలజ్ఞానం, బున సంసారంబు వాయుఁ * బురుషున కేలా. ౪

---

(40) వాక్చాతుర్యము.

క॥ బెడిదముగఁ గత్తి గొడ్డటఁ, బొడువఁ దెగిన ప్రాఁన జిగురు * నొడమఁ బలుకులం
జెడఁ దునిసిన కార్యంబు ని, గుడ గేరదు పిదప నెట్టుఁ * గురువంశనిధీ. ౧

క॥ తనువున విజిగివయలుఁగు, నసువునఁ బుచ్చంగ వచ్చు * నతినిష్ఠురతన్
మనమున నాటినమాటలు, వినుమెన్ని యుపాయములను * వెడలవె యధిపా ౨

క॥ ఎదిరికి హితమును బ్రియమును, మది కింపును గాఁగఁ బలుకు * మాటలు పెక్కై
యొదవినను లెస్స యటుఁగా, కిది యది యన కూరకుండి * రొంతయు నొవ్వన్. ౩

క॥ చెలిమియుఁ బగయును దెలివియుఁ, గలఁకయు ధర్మంబుఁ బాప * గతియును బెంపుం
దలువతనంబును వచ్చును, బలుకఁ బడినఁ గానఁ బొసఁగఁ * బలుకఁగ వలయున్.

చ॥ పలుకక యుండుకంటెఁ దగఁ * బల్కుట మేలు వినుండు సత్యముం
బలుకుట ధర్మమార్గమునఁ * బల్కుట సర్వజనప్రియంబుగాఁ
బలుకుట రోలి నెక్కుడగు * భంగులు వీని నెఱింగి యొంటుమైఁ
బలుకక నాల్గుచందములఁ * బల్కఁగ మెత్తురు వాని దేవతల్ ౫

---

(41) కీర్తి

ఆ॥ కీర్తిలేనివాని * కిని జీవనంబు ని, రర్థకంబు నూవె * యవనిమీఁద
నిత్యమయినధనము * నిర్మలకీర్తియౌ, యట్టికీర్తి వడయు * టశ్రమంబె. ౧

క॥ ఇలఁ గీర్తి యెంతకాలము, గలిగి ప్రవర్తిల్లునంత * కాలంబును ని
త్యులు గారె కీర్తిఁ గలపు, ణ్యులు గీర్తివిహీనుఁ డెందు * నుం బూజ్యుండే. ౨

క॥ దివి ముట్టి ధరణియంతట, నిబిడి మెఱయు చుండు నెవ్వ * నియశోరమ య
ట్టివిశిష్టచరిత్రుఁడు యు, తవరా పురుషుండు వాఁబ్ర * కాశత నొందున్. ౩

ఆ॥ కీర్తి విడువఁ జాలఁ * గీర్తితో మెలఁగంగఁ, జావు వచ్చెనేని జత్తుఁ గాని
జగములోన నెల్ల * పదికంటెఁ జావు మే, లనఁగఁ బరఁగు మాట * యనఘునికిని.

ఉ॥ కీర్తియ యిచ్చుఁ బుణ్యగతిఁ * గీర్తియ తల్లియుఁ దోడు ప్రోవు స
త్కీర్తియ యాయువున్ సిరియుఁ * గీర్తివిహీనుడ ధారుణీస్థలిం దు

ఓర్వఁ గ్రీడి వెల్లచేటులను * గిట్టిహరించు నవండె తొల్లి భ
ర్తాక్రిసాధుండు నాఁ బరఁగు * నంబుజనాభి జగద్ధితంబుగన్ ౫

క॥ మృత్యువుఁ జైనవరుఁడు వెవ్వఁ, డింకుఁ జై చనఁ గాక కీర్తి * యెల్లెడఁ గను నే
మృతదేహంబునకు నలం, కృతిఁ జేసినయట్లు మృతుని * కీర్తియుఁ బిదపన్.౬

(42) అపజయము.

ఆ॥ కలహ మగుడు లక్ష్మిఁ * గాదించుఁ బ్రాణహా, నియును జేయు నింత * నిక్కువంబు
పలువురకొకని గొడి * పాఱుట బల్లిదు, లనదచేతఁ జెనటు * యును ఘటించు.౧

క॥ జయ మగు నోడుదు మనుని, శ్చయ మొక్కఁడు లేదు వినుము * సమరమునఁ బరా
జయము మరణంబుకంటె హృ, దయపుట భేదనము సేయుఁ * దథ్యం బనఘా.౨

(43) కృతఘ్నత.

చ॥ ఒకరుని చేతి కొఱ్ఱపును ద * దున్నతి పార్పుడు గాంచి యొల్ల వెం
టను గొలంత లేక పొగ * డం దగు సంపద నొంది యట్టిదా
తకుఁ దుదిఁ గీడు సేసిన కృ * తఘ్ను నిఁ బీనుఁగు నైన గోఁత వు
ట్టక కబళింపఁ గుక్కలు నొ * డంబడునే కురువంశవర్ధనా. ౧

ఆ॥ ఆజ్ఞ బిడ్డలేని * యట్టి తిమ్మరి యగు, గొయ్యిగాక తడుటఁ * గాడు వెట్టి
కదుచువాని తిట్టి * కొఱ్ఱివ్వాదంబులు సేయఁ, జొచ్చు టిచ్చగించి * చూతురయ్య.

—*—

(44) కృతజ్ఞత.

క॥ కృత మెఱిఁగి కర్త నుత్తమ, మతులసభల సంస్తుతించి * మఱువక తగ స
త్కృతి సేయుద కృత మెఱిఁగెడు, పతియె జగజ్జనుల నెల్లఁ * బరిపాలించున్.

(45) మరణము.

క॥ ధీరుఁడు శూరుఁడు జడుఁడు వి, చారదుఁ డబలాత్మకుండు * సబలుం డన లే
దేరి నయిన మృత్యువు దు, ర్వారం బై యపహరించు * వైదికవర్యా. ౧

—(*)—

(46) తొందరపాటు.

ఆ॥ కమియఁ బండ కుండఁ * గాయఁ గోసినఁ జవి, చేటె కాదు విత్తు * చేటుఁ గలుగు
బక్వ మగుడుఁ గోయ * ఫల మిచ్చుఁ జెడదు బీ, జంబుఁ గార్యసిద్ధి * చంద మిట్లు.

తే॥ మాలకరి పువ్వులు గోయు * మాడ్కిఁ జేటి
పువ్వుఁ జిదియఁ గోసెడు * పోల్కి నెదుర
గండ కుండెఁ గొనునట్టి * కార్యఫలము
బొక్కలకుఁ బోక మొంద లంటుఁ * బొడము ననఘ. ౨